www.jagritiweekly.com
సంపుటి: 76 సంచిక: 06 పుటలు: 52

జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ మార్గశిర శుద్ధ షష్టి
18-24 డిసెంబర్ 2023
వెల: ₹20/-

ఐరోపాలో జాతీయతా పవనాలు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

యునెస్కో వారసత్వ జాబితాలో 'గార్భా'

గుజరాత్‌కు పల్లె ప్రాంతానికి చెందిన ప్రఖ్యాత సంప్రదాయ నృత్యం 'గార్భా'ను ఐక్యరాజ్యసమితి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (యునెస్కో) వారసత్వ సంపదగా గుర్తించింది. దేశంలో శాస్త్రీయ, జానపద అని రెండు రకాల నృత్య రీతులు ఉండగా, శాస్త్రీయ నృత్యం నాట్యశాస్త్రంతో లోతైన సంబంధం కలిగి ఉంటే, జానపద నృత్యాలు ఆయా ప్రాంతాల ప్రజల, భౌగోళిక, స్థానిక సంప్రదాయాలకు అనుగుణంగా పుట్టుకొచ్చాయి. కూచిపూడి, భరతనాట్యం, యక్షగానం, కథక్, కథకళి, మణిపురి, ఒడిస్సీ, మోహినీ అట్టం, సత్రియ శాస్త్రీయ నృత్యరీతులతో పాటు రాష్ట్రాల వారీగా అనేక రకాల జానపద నృత్య ప్రక్రియలు ఉన్నాయి. వాటిలో గుజరాత్‌కు సంబంధించి గర్భ, దాడియారస్, టిప్పణి, గోంఫ్, భావై అనే జానపద నృత్యరీతులు అలరిస్తున్నాయి. గార్భా నృత్యం ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమం. ఈ నృత్యాన్ని ప్రధానంగా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రదర్శిస్తారు. ఈ తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక ఆహార నియమాలు, ఉపవాసాలు పాటిస్తారు. ఈ నృత్యాన్ని దైవారాధన రీతుల్లో ఒకటి భావిస్తూ, పాదరక్షలు లేకుండానే దీనిని ఆడతారు. 'భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పేందుకు 'గార్భా' గుర్తింపు మరో అరుదైన అంశం మన ఘన వారసత్వాన్ని భావితరాల కోసం సంరక్షించేందుకు ఈ గుర్తింపు స్ఫూర్తినిస్తుంది' అని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అభిప్రాయపడ్డారు.

ఫ్రాన్స్‌లో తిరువళ్లువార్

ముస్లిం ఉగ్రవాదంతో కునారిల్లుతున్న ఫ్రాన్స్ ఇప్పుడు విశాలదృక్పథం, సమభావం కలిగిన హిందుత్వ సంస్కృతికి, తాత్వికతకు, తత్వవేత్తలకు ద్వారాలు తెరిచినట్టు కనిపిస్తున్నది. గత జులైలో బాసిల్లె డే సందర్భంగా ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లి ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకు ప్యారిస్‌కు సమీపంలో గల సెర్జీ పట్టణంలో ఫ్రాన్స్ తమిళ్ కల్చరల్ అసోసియేషన్ బహుకరించిన తిరువళ్లువార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆవిష్కరణ మన ఉమ్మడి సాంస్కృతిక సంబంధాలకు అందమైన తార్కాణంగా నిలుస్తుంది. తిరువళ్లువార్ వివేచన, జ్ఞానానికి నిలువెత్తు చిహ్నం. ఆయన రచనలు ప్రపంచవ్యాప్తంగా మిలియన్లమందికి ప్రేరణను ఇస్తున్నాయి అంటూ ప్రధాని ఈ సందర్భంగా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

కార్యక్రమంలో భారత రాయబారి జావేద్ ఆష్రఫ్ పట్టణ మేయర్ జెపి జీన్‌డన్, పుదుచ్చేరి మంత్రి కె. లక్ష్మీనారాయణ, శ్రీలంక తూర్పు ప్రావిన్స్ గవర్నర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

చందాదారులకు విన్నపం

జాగృతి వారపత్రికలను క్రమంతప్పకుండా అందజేయుటకు తపాలశాఖ వారు ఈ మధ్యనే **'మ్యాగజైన్ పోస్ట్'** అనే పేరుతో **'ట్రాకింగ్ సిస్టం'** ప్రవేశ పెట్టారు. ట్రాకింగ్ ఉంటుంది కాబట్టి పత్రిక తప్పనిసరిగా అందుతుంది. చందాదారునికి పత్రిక పోస్ట్ చేసిన తేదీ, పత్రిక అందజేసిన విషయం ఎస్ఎంఎస్ ద్వారా తపాలా శాఖవారు తెలియజేస్తారు. జాగృతి వారపత్రికను **'మ్యాగజైన్ పోస్ట్'** ద్వారా పొందుటకు అదనంగా సంవత్సరానికి **రూ. 624/-** (వారానికి రూ. 12/-) తపాలాశాఖకు చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి ఈ సదుపాయం పాఠకులు వినియోగించుకోవాలని విన్నపం. అందుకోసం జాగృతి అకౌంట్‌కు అదనంగా రూ. 624/- చెల్లించగలరు. ప్రస్తుత చందాదారులు రాబోయే వారాలకు తగిన మొత్తం (వారానికి రూ. 12/- చొప్పున) పంపిన వివరాలతోపాటు తమ చందా నెంబరు వివరాలు, పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెంబరు తెలుపగలరు. ఈ వివరాలు అందిన 15 రోజుల నుండి **'మ్యాగజైన్ పోస్ట్'** ద్వారా పత్రిక పంపే ప్రక్రియ మొదలవుతుంది.

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust,
920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

మరిన్ని వివరాలకు

040-27561453/9959997013 నెంబర్లలో సంప్రదించవచ్చు.

- సర్క్యులేషన్ మేనేజర్

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 | **సంవత్సర చందా రూ.850**

చందా పంపవలసిన చిరునామా :

✦ 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి	అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్	**9959991304**

డిజైనర్ : సిహెచ్. కుమార్, ఇ. కృష్ణ

ప్రత్యేక కాశ్మీర్ గానానికి భారత సుప్రీం కోర్టు ముగింపు పలికింది. తన చారిత్రక తీర్పుతో ఉదారవాదుల చివరి ఆశలపై నీళ్లు చల్లుతూ ఆర్టికల్ 370 రద్దును సమర్థించింది. నిన్నటి వరకూ అక్కడి రాజకీయ కుటుంబాలకు, వేర్పాటు వాదులకు, పాకిస్తానీ ఐఎస్ఐ మిలిటెంట్లకు పాడి ఆవులా ఉన్న జమ్ముకశ్మీర్ కోసం ప్రత్యేక ప్యాకేజీలు అనే ఎటిఎంను శాశ్వతంగా మూసివేసింది. అన్ని వివాదాలకు తెరదించుతూ, 70 ఏళ్లుగా ఉన్న గందరగోళాన్ని పరిష్కరించేసింది. ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఆగస్టు 5, 2019న భారత పార్లమెంటు ఆర్టికల్ 370ను రద్దు చేయడాన్ని ఏకగ్రీవంగా సమర్థించడమే కాదు, ఆ పనిచేసేందుకు రాష్ట్రపతికి గల అధికారాన్ని సమర్థించింది. సహజంగానే ఈ తీర్పును అధికారం పక్షం ఆహ్వానించగా, ప్రతిపక్షాలు మాత్రం మింగలేక కక్కలేక విలవిలలాడిపోతున్నాయి.

జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను తొలగించడంతోపాటు లద్దాక్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడాన్ని సమర్థిస్తూ ధర్మాసనం 3 తీర్పులను వెలువ రించింది. ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్, జస్టిసెస్ ఎస్ కె కౌల్, సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్, సూర్యకాంత్‌లతో కూడిన ధర్మాసనం జమ్ముకశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్రహోదాను పునరుద్ధరించ వలసిందిగా కేంద్రాన్ని ఆదేశించింది. దీనితో పాటుగా, లద్దాఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతాన్ని చేయడాన్ని అంగీకరిస్తూ, ఇందులో చట్ట వ్యతిరేకత ఏమీ లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 3 (ఎ) కింద పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర అసెంబ్లీని సంప్రదించా ల్సిన అవసరం పార్లమెంటుకు లేదు. ఇందుకు తాజా ఉదాహరణ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణే. నాటి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర అసెంబ్లీ రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపినప్పటికీ, పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదింప చేసి, తెలంగాణ రాష్ట్రాన్ని యూపీయే ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైనమే.

రాజ్యాంగ సభ రద్దు అయింది కనుక ఆర్టికల్ 370 శాశ్వతత్వాన్ని

శాలివాహన 1945 శ్రీ శోభకృత్ మార్గశిర శుద్ధ షష్ఠి

లోపలి పేజీలలో...

ముఖపత్ర కథనం

ఐరోపాలో జాతీయతా పవనాలు

6లో

జాతీయం

అన్యాయానికి చెల్లు... అన్ని వర్గాలకు మేలు

12లో

ప్రత్యేక వ్యాసం

ఉత్తర ద్వార దర్శనం ముక్తి ప్రదాయకం

26లో

జాగృతి

సంపాదకీయం

భారతావని మెచ్చిన తీర్పు

సంతరించు కుందన్న గుప్కార్ నాయకులు, జమాత్ తరఫున వాదనలను కొట్టివేస్తూ, కశ్మీర్ రాజ్యాంగ సభ 1957లోనే రద్దు అయి దానికి కాలం చెల్లిపోయినందున, రాష్ట్రపతి దానిని కొట్టేయవచ్చని న్యాయమూర్తులు స్పష్టం చేయడం ఆ నాయకుల చేత హాహాకారాలు చేయిస్తోంది. ముఖ్యంగా, కశ్మీర్ భారత్‌లో విలీనం అయిన తర్వాత దానికి ప్రత్యేక సార్వభౌమాధికారం లేదని, అది అంతిమంగా భారత ప్రభుత్వం వద్దే ఉందంటూ ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ చేసిన వ్యాఖ్యలు నిన్నటి వరకూ చక్కర్లు కొట్టిన కశ్మీరియత్, కశ్మీర్ ప్రత్యేకతల గురించిన వదంతులు, కథలలో ఎంత వాస్తవికత ఉందో వెల్లడించాయి. ముఖ్యంగా, అక్కడ రాష్ట్రపతి పాలన విధించినప్పుడు అందులో కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ, ఈ కేసులో రాష్ట్రపతి ఎటువంటి దుర్భావనలతోనూ ఉత్తర్వులను జారీ చేసిన ఆధారాలు లేవని ఆయన వ్యాఖ్యానించడం, దానికోసం వాదించిన వారికీ నిరాశ కలిగింది.

డిసెంబర్ 11వ తేదీకి ఒక ప్రాముఖ్యత ఉంది. కశ్మీర్ కోసం 'ఏకతా యాత్ర 11 డిసెంబర్1991న కన్యాకుమారి నుంచి ప్రారంభమై 26 జనవరి 1992 లాల్‌చౌక్‌లో త్రివర్ణ జెండాను ఎగురవేయడంతో ముగిసింది. సుబ్రహ్మణ్య భారతి జయంతి, గురు తేజ్‌బహదూర్ 'బలిదాన్ దివస్' కూడా అయిన డిసెంబర్ 11న ఈ అంశంపై తీర్పు వెలువడడం యాదృచ్ఛికం. మరొక చిత్రమైన విషయం ఏమిటంటే, ఈ యాత్రలో నాడు సామాన్య కార్యకర్తగా ఉన్న నేటి ప్రధాని నరేంద్ర మోదీ ప్రముఖ పాత్ర పోషించడం. అంతిమంగా, 2023లో దేశాన్ని ఏకం చేసి, ఆ యాత్ర లక్ష్యాన్ని ప్రధాని మోదీ నెరవేర్చారు.

ముఖ్యంగా, జస్టిస్ కౌల్ ఇచ్చిన తీర్పులో, 1980ల నుంచి జమ్ముకశ్మీర్‌లో జరిగిన మానవహక్కుల ఉల్లంఘనలపై 'ట్రూత్ అండ్ రీకన్సీలియేషన్ కమిటీ' వేయాలంటూ చేసిన సూచన అక్కడి రాజకీయ నాయకులకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. ఎందుకంటే, జమ్ముకశ్మీర్‌లో ఒక పథకం ప్రకారం, పాకిస్తాన్ సహాయ సహకారాలతో హింసాత్మక చర్యలు ప్రారంభం అయ్యి, అంతిమంగా కశ్మీరీ పండితుల తరిమివేతకు దారి తీశాయి. అయితే, ఈ చర్యలకు ప్రతిచర్యలుగా భద్రతా దళాలు చేసినవిగా చెబుతున్న తప్పిదాలనే భూతద్దంలో పెట్టి చూపారు తప్ప రెండవ వైపు నుంచి జరిగినవి చూపలేదు. ఈ కమిషన్ వేయడం ద్వారా వాటిని వెలుగులోకి తీసుకురావడమే కాదు, కశ్మీరీ పండితులు నిర్భయంగా తమ జన్మస్థానాలకు వెళ్లడానికి ఇది మార్గం సుగమం చేస్తుంది.

కాగా, ఒకవైపు దేశ అత్యున్నత న్యాయస్థానం జమ్ముకశ్మీర్‌కు కీలకమైన అంశంపై తీర్పును వెలువరిస్తుండగా, నిన్నటివరకూ ఉత్తరాది రాష్ట్రాలపై విషయం చిమ్మిన డిఎంకె ఎంపి ఎంఎం అహ్మద్, "ప్రతి జాతికీ స్వయం నిర్ణయాధికారం ఉంటుంది, అది కాశ్మీర్ ప్రజలకు కూడా వర్తిస్తుంద"ంటూ ద్రవిడ సిద్ధాంతవేత్త రామస్వామి వ్యాఖ్యలను పార్లమెంటులో వినిపించడం పట్ల రాజ్యసభ స్పీకర్ దన్‌ఖడ్ తీవ్రంగా స్పందిస్తూ, వాటిని తొలగించారు. ఇక, రాచరికంలా కశ్మీర్‌ను తరతరా లుగా పాలిస్తున్న అబ్దుల్లాలు, ముఫ్తీల బాధ కూడా చెప్పనలివికాదు. మోదీ గద్దె దిగగానే తాము తిరిగి 370 అధికరణాన్ని పునరుద్ధరిస్తామంటూ చేస్తున్న వ్యాఖ్యలు వారి ఉక్రోషాన్ని, నిస్సహాయతను పట్టి చూపుతున్నాయి.

నిజానికి కశ్మీరీ ప్రజలు 370 అధికరణాన్ని ఎత్తివేయడాన్ని స్వీకరించారు. ఇప్పుడు వారు తమ జీవన ప్రమాణాల పెరుగుదల గురించి ఆలోచిస్తున్నారు. మధ్యప్రాచ్యం నుంచి వస్తున్న పెట్టుబడుల కారణంగా అక్కడ ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి, అక్కడక్కడ పాతవాసనలు వచ్చినప్పటికీ, అక్కడి ప్రజలు శాంతియుతమైన జీవనాన్ని కోరుకుంటున్నారనేది వాస్తవం. ★

38లో

కథ

అయమేవ విద్యతే

- చాగంటి ప్రసాద్



బీఆర్ఎస్‌ను 'వదల బొమ్మాళీ!' అంటోన్న... (తెలంగాణ) - 14
మొక్కుబడి పర్యటనలోనూ రాజకీయ మర్మం (ఆంధ్రప్రదేశ్) - 16
సేవానిరతిలో 'నిర్మల'త్వం (మహిళ) - 24
నేను అర్థం చేసుకున్న భగవద్గీత (ప్రత్యేక వ్యాసం) - 28
టర్కీతో స్నేహానికి మాల్దీవ్స్ ఉబలాటం (అంతర్జాతీయం) - 32
కాంగ్రెస్, గాంధీ కుటుంబ వాస్తవికతలు (గ్రంథ పరిచయం) - 34
ఇంతై.. అంతై... అంతింతైన బీసీసీఐ! (క్రీడ) - 43
సెంటిమెంట్‌తో కట్టిపడేసే 'హాయ్ నాన్న' (సినిమా) - 50

‘మా స్వాతంత్ర్యాన్ని గౌరవించని, మా ప్రజాస్వామ్యాన్ని మన్నించని, మా జీవన విలువలను ఖాతరు చేయని, సెక్యులర్ చట్టాల కంటే ఖురాన్ ముఖ్యమని విశ్వసించే నెదర్లాండ్స్ ముస్లింలందరికి నేనొకటి చెబుతున్నాను. అలాంటి వారు దేశం వదిలివెళ్లండి!’ డచ్ లేదా నెదర్లాండ్స్ పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కువ స్థానాలు గెలిచిన ఫ్రీడమ్ పార్టీ (పీవీవీ) నాయకుడు గ్రీట్ వైల్డర్స్ ఇచ్చిన సంచలన ప్రకటన ఇది. ఆయన తన ఎన్నికల ప్రచారంలో ఎలాంటి శషభిషలూ లేకుండా ఇదే చెప్పారు. ఆయననే ప్రజలు స్వాగతించారు. దీనితో ఒక్కసారిగా ప్రపంచం దృష్టి అటు మళ్లిన మాట నిజం. వాస్తవం చెప్పాలంటే ఆ పరిణామం ఇప్పుడు మిగిలిన ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచినంతగా ఐరోపా ఖండాన్ని ఆశ్చర్యపరచడం లేదు. ఎందుకంటే అక్కడ పలు దేశాలలో ఇలాంటి పిలుపులే హోరెత్తుతున్నాయి. ఎటొచ్చి కాస్త తీవ్రత తక్కువ. వలసలతో, వలస పేరుతో, ఆశ్రయం పేరుతో వచ్చి స్థిరపడినవారితో ఐరోపా దేశాలు జీవన్మరణ సమస్యను ఎదుర్కొంటు ఉండడమే ఇందుకు కారణం. ఉదారవాద ప్రజాస్వామిక సిద్ధాంతాన్ని పాటించే రాజకీయ పక్షాలకు చాలా దేశాలు అధికారం నుంచి ఉద్వాసన పలుకుతున్నాయి. ఆస్ట్రియా, బెల్జియం, స్విట్జర్లాండ్, డెన్మార్క్, జర్మనీ, ఫిన్లాండ్, ఫ్రాన్స్, హంగెరి, ఇటలీ, నార్వే, పోర్చుగల్, స్వీడన్, ఇంగ్లండ్ ఇదే బాటలో చాలా ముందుకు వచ్చేశాయి కూడా. నెదర్లాండ్స్‌లో మిగిలిన పక్షాలతో కలసి

ఐరోపాలో జాతీ

ముస్లింలకు వ్యతిరేకమైనదంతా జాతీయత అని భాష్యం చెప్పడం ఇక్కడ ఉద్దేశం కాదు. ముస్లింలలోను జాతీయతావాదులు ఉన్నారు. ఎటొచ్చీ తమదైన సంస్కృతికీ, మతాచారాలకూ, విశ్వాసాలకూ గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లినా సర్దుకు పొమ్మని చెప్పే ప్రజాస్వామ్యాన్ని గుర్తించడానికి ఐరోపా దేశాలు అంగీకరించడం లేదు. ఫలితమే జాతీయవాదాన్ని సమర్థించే రాజకీయ పక్షాలు వరస పెట్టి అక్కడ విజయం సాధిస్తున్నాయి. కొన్నిచోట్ల జాతీయవాదులు అధికారంలోకి రావడానికి వీలుగా కొందరు ప్రభుత్వాలను కూల్చివేస్తున్నారు. ఉదాహరణకి ఇటలీ. అక్కడ లెగా నొర్డో పార్టీకి చెందిన మెటియో సాల్విని ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నాడు. ఇంటీరియర్స్ మంత్రిగా ఉన్న సాల్విని నిర్ణయంతో ప్రభుత్వం కూలిపోయింది. ఆయన ఒక ఇంటర్వ్యూలో చెప్పిన మాట ‘కోటి మంది ఇటాలియన్‌లకు, మరొక కోటి మంది వలసదారులు ఉండడాన్ని నేను జీర్ణించుకోలేను’. 2019లో ఆఫ్రికా నుంచి వెల్లువెత్తిన వలసదారుల గురించి ఆయన ఈ వ్యాఖ్య చేశారు. ఇప్పటి దాకా అధికారంలో ఉన్న ఉదారవాద, ప్రజాస్వామిక పార్టీలు జాతీయవాదాన్ని సమర్థిస్తూ ఎన్నికలలో నెగ్గిన వారితో కలసి సంకీర్ణ ప్రభుత్వాలు నడిపిస్తున్నారు. ఇందుకు ఉదాహరణ బల్గేరియా. స్వీడన్, ఫిన్లాండ్, ఎస్తోనియాలలో కూడా ఇదే జరిగింది.

యూరోపియన్ దేశాలలో ఇది హఠాత్పరిణామమే. పైగా ఒక్కసారిగా ఊపందుకున్న ధోరణి. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత జర్మనీ, ఇటలీలలో మొదలైన సంకుచిత జాతీయవాదాన్నీ, తాజా పరిణామాన్నీ ఒకే గాట కట్టడానికి జరుగుతున్న ప్రయత్నాలను ప్రజలకు ఖాతరు చేయడం లేదు. నిజానికి ఇప్పుడు వస్తున్న జాతీయవాదం ఆయా దేశాల అస్తిత్వ సమర ఫలితం. అందులో దురభిమానాన్ని చూపి వామపక్షాలు మరొకసారి భంగపడడానికి సిద్ధపడుతున్నాయి. అందుకే భారతదేశంలో నరేంద్ర మోదీ ప్రధాని కావడాన్ని కూడా ఇదే దృష్టితో కొన్ని అంతర్జాతీయ వామపక్ష వేదికలు విశ్లేషిస్తున్నాయి. ఇలాంటి వాటిలో ఏ ఒక్క ప్రచారాన్ని ప్రపంచం విశ్వసించడం లేదు. ఇలాంటి వేదికలు, వామపక్ష విశ్లేషణలు ఏనాడూ ప్రజాభిప్రాయాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు కూడా. ఇప్పుడు ఈ పరిణామం పూర్తిగా ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేది మాత్రమే.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

మధ్య ప్రాచ్యం, ఆఫ్రికాల నుంచి వచ్చిన పడుతున్న శరణార్థులతో ఆయా దేశాలలో జనాభా సమీకరణలలో దారుణమైన మార్పులు వస్తున్నాయి. గ్రీక్ ఎదుర్కొన్న శరణార్థుల సమస్య (2017) ఇలాంటిదే. తరువాత కొవిడ్ సమయంలో కూడా వలసలు వెల్లువెత్తాయి. ఈ పరిణామంతో ‘రివర్స్ గ్లోబలైజేషన్’ అన్న లోతైన సూత్రీకరణ రూపుదిద్దుకున్నది. ఐరోపా సంశయవాదం పేరుతో ఇదే ఒక రాజకీయ సిద్ధాంతంగా కూడా అవతరించింది. ఉదారవాదానికి, ప్రజాస్వామిక, స్వేచ్ఛా జీవనానికీ ఆలవాలమైన యూరప్ దేశాలలో ఇలాంటి పరిణామం ఉవ్వెత్తున ఒక్కసారిగా ఎందుకు మొదలైంది అన్నది ప్రశ్నే.

ఆ ప్రశ్నకు సమాధానం వెతికే ముందు ఈ ప్రశ్నలు వేసుకోవాలని కూడా చాలామంది అంటున్నారు. అవి: ఇటీవల హఠాత్తుగా ఉగ్రవాదం, ముఖ్యంగా ఇస్లామిక్ ఉగ్రవాదం ప్రపంచవ్యాప్తంగా ఎందుకు పెరిగింది? ఉదారవాదులమని చెప్పుకునే ప్రబుద్ధులు దానిని నిరోధించడంలో ఎందుకు విఫలమయ్యారు? ఐరోపా దేశాలలో అడ్డూ అదుపూ లేకుండా జరుగుతున్న నేరాలలో శరణార్థులు లేదా వలసదారులే ఎందుకు ఉంటున్నారు? ప్రపంచం మొత్తం మీద చాలా దేశాలలో నాయకులు జాతీయ భద్రత విషయంలో రాజీ పడుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతున్నది? విశ్వవ్యాప్తంగా ఇటీవలి కాలంలో అవినీతి విపరీతంగా పెరిగింది. ఇది ఆయా దేశాలకే ప్రమాదకరంగా పరిణమించింది. ఎందుకు? అసలు ప్రపంచ మానవాళికే బెడదగా

వైల్డర్స్ ప్రభుత్వాన్ని స్థాపించే అవకాశాలు ఉన్నాయి. కానీ ఇది ఒక్క నెదర్లాండ్స్ సమస్య కాదు. జాతీయతను గుర్తించడానికి నిరాకరిస్తున్న ప్రభుత్వాలకు, ప్రజానీకం వీడ్కోలు చెబుతున్నది. ఈ సంక్షోభానికి కేంద్రబిందువుగా ఉన్న ముస్లిం ఉగ్రవాదాన్ని, ముస్లిం సమస్యను వాస్తవిక దృష్టితో చూడడానికి ఇష్టపడని నేతలను ఇళ్లకు పంపిస్తున్నాయి. తమ మతాన్నీ, విశ్వాసాలనీ, సాంఘిక జీవనాన్నీ బయట నుంచి వచ్చినవారు శాసించే పరిణామాన్ని ఆ దేశాల వారు తీవ్రంగానే పరిగణిస్తున్నారు. అలాంటి ఐరోపావాసుల అంతరంగమే వైల్డర్స్ నోటి నుంచి వెలువడింది. ఆయన ఇంకా ఇలా అన్నారు, 'అలాంటివారు (సెక్యులర్ చట్టాలకు ఖురాన్ అతీతమైనదని భావించేవారు) చాలామంది ఉన్నారు. ప్రొఫెసర్ కూంపాన్స్ పరిశోధన ప్రకారం ఏడులక్షల మంది. వారికి నేను చెప్పేది ఒక్కటే-ఇస్లామిక్ దేశానికి వెళ్లిపొండి. అక్కడైతే మీరు ముస్లిం చట్టాలను అనుభవించవచ్చు. ఆ చట్టాలకు వాళ్లకు సంబంధించినవి, మాకు సంబంధించినవి కాదు'.

గ్రీట్ వైల్డర్స్

యతా పవనాలు

పరిణమించిన కొన్ని అంశాల పట్ల చాలామంది దేశాధినేతలు ఎందుకు మౌనం దాల్చుతున్నారు?

వలసదారులుగా, శరణార్థులుగా వచ్చిన వారు తమ సామాజిక వ్యవస్థకూ, మత విశ్వాసాలకూ బెడదగా పరిణమించడం ఇప్పుడు చాలా ఐరోపా దేశాల వారు గమనిస్తున్నారు. కానీ ఈ అంశాన్ని బాహాటంగా వెల్లడించడానికి పరిస్థితులు అనుకూలించడం లేదు. ఆ అసంతృప్తిని వ్యక్తం చేయడానికి వారికి జాతీయవాద రాజకీయ పార్టీలు, వేదికలు ఇప్పుడు అక్కరకు వస్తున్నాయి. జాతీయవాదం ఊపందుకోవడానికి యూరోపియన్ యూనియన్ విధానాలు కూడా కారణమన్న అభిప్రాయం కూడా ఉన్నది. వలసలు, కామన్ కరెన్సీ, దేశాల వ్యవహారాలలో మితిమీరిన జోక్యం కూడా కారణాలుగా చెబుతున్నారు. తమ దేశ సార్వభౌమాధికారానికీ, సంస్కృతికీ విఘాతం కలిగించే విధంగా శరణార్థుల సమస్య పరిణమించిందని చెబుతున్నా యూరోపియన్ యూనియన్ వినిపించుకునే స్థితిలో లేదు. గ్లోబలైజేషన్ మిథ్యలా చూస్తున్నారు చాలామంది. వామపక్ష సిద్ధాంతాలకూ అదే గతి పట్టింది. సరిహద్దులు తెరిచి ఉంచాలన్నది వామపక్ష ప్రభుత్వాల సిద్ధాంతమే. ఇదే ఐరోపా దేశాల మీద అసాధారణమైన వత్తిడిని పెంచింది. దాని వాస్తవికత కనిపిస్తున్నా ఇప్పటికీ వామపక్షాలు అదే సిద్ధాంతాన్ని పట్టుకు వేలాడుతున్నాయి. జనం కాదు, వాటికి సిద్ధాంతమే ముఖ్యమన్న అభిప్రాయానికి ప్రపంచం మరొకసారి రావలసి వచ్చింది. ఉదారవాదంలో, ప్రజాస్వామ్యంలో మెజారిటీ ప్రజల గోడు వినిపించుకునే లక్షణం లేదన్న వాదనకు బలం చేకూరింది. వీటిని మేధావులు పరిశీలించడానికి కూడా అంగీకరించరు. ఆ నిర్లిప్తత నుంచి జాతీయవాదం ఊపందుకుంది. అందుకు ప్రజలు తమకు ఉన్న ఓటు హక్కుతో జాతీయవాదాన్ని అధికారంలోకి తీసుకువస్తున్నారు.

ఇన్ని దేశాలు ఒక్కసారిగా జాతీయవాద ప్రభుత్వాలకు ఓటు వేస్తున్నాయంటే ఇప్పటికీ వాస్తవం దగ్గరకు వెళ్లకపోతే చర్చ అనవసరం. డచ్ నాయకుడు వైల్డర్స్ హెచ్చరిక ('ముస్లింలు అవతలికి పోవాలి') లోని తీవ్రత అర్థం కాదు. ముస్లింలు ఏ దేశంలో ఉన్నా 'ఉమ్మా' (ముస్లిం ప్రపంచం) సిద్ధాంతంతోనే ఉంటారు. దీనిని నిస్సంకోచంగా అమలు చేయ చూస్తున్న వర్గాన్ని కూడా శరణార్థులు, వలసదారుల జాబితాలో చేర్చడానికి చాలా దేశాలు ఇప్పుడు సిద్ధంగా లేవు. వారిలో మతోన్మాదం, ఇతర విశ్వాసాలు కలిగిన వారితో సహజీవనానికి సిద్ధం కాకపోవడం అనే రెండు ప్రధాన సమస్యలు స్థానికులు చూడవలసి వస్తున్నది. ఇవే ఇప్పుడు యూరోపియన్ దేశాలకు సవాళ్లుగా మారాయి. ఉదాహరణకు:

ఫ్రాన్స్‌లోని చాలా శివారు ప్రాంతాలను ఘెట్టోలుగా పేర్కొంటున్నారు. ఇక్కడ ఫ్రెంచ్ చట్టాలను ఖాతరు చేయరు. ఈ విషయాలపై బహిరంగ చర్చను ప్రజాస్వామిక ప్రభుత్వాలు నిరుత్సాహపరచడమే విచిత్రం. చాలా పాశ్చాత్య దేశాలలో స్థానిక మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలకు వలస దారులు, శరణార్థులే కారణమని తెలిసినా చర్యలు ఉండడం లేదు. ఇలాంటి అంశాలను జాతీయవాద పార్టీలు అత్యంత ముఖ్యమైన చర్చనీయాంశాలను చేశాయి. అందుకే ఆ పార్టీల వైపు ప్రజలు మొగ్గు చూపారు. అయినా ఈ ధోరణికి కొంత వ్యతిరేకత ఇప్పటికీ ఉంది.

ఒక జాతిప్రజలు తమ సంస్కృతి-సంప్రదాయాలకు భంగం వాటిల్లుతుందని భయపడినప్పుడు, వారిలో జాతీయవాదం క్రమంగా పెరుగుతుందనేది వర్తమాన చరిత్ర చెబుతున్న సత్యం. ప్రజాస్వామ్య దేశాల్లోని సెక్యులర్ ప్రభుత్వాల మితిమీరిన మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలు జాతీయవాదం బలపడడానికి కారణమవుతున్నాయి. నిరంకుశ పాలకులు దురహంకారంతో జాతి విద్వేషాన్ని రెచ్చగొట్టినప్పుడు పెచ్చరిల్లే జాతీయవాదం ప్రమాదకరం. ఇందుకు హిట్లర్ ఉదాహరణ. కానీ ఒక జాతి తన మనుగడకు ప్రమాదం వాటిల్లుతున్నదని లేదా మరొక సంస్కృతి తన అస్తిత్వానికే భంగకరంగా మారిందని భావించినప్పుడు ఉద్భవించే జాతీయవాదాలు ప్రజాస్వామ్యంలో కొత్త పోకడలను ఆవిష్కరిస్తాయి. ఐరోపా దేశాలు ప్రస్తుతం ఈ పోకడలకు గొప్ప ఉదాహరణ. మనదేశంలో జమ్ము-కశ్మీర్‌కు చెందిన నాలుగు లక్షలమంది కశ్మీరీ పండిట్లు స్వదేశంలోనే కాందిశీకులుగా బతుకులీడవాల్సిన దుస్థితికి ఇస్లామిక్ ఉగ్రవాదంతో పాటు, సెక్యులర్ పార్టీల పక్షపాత, నిర్లక్ష్య ధోరణే ప్రధాన కారణం.

జాతీయవాద పార్టీ బీజేపీ బలపడడానికి కనిపించే కారణాలలో సెక్యులర్ ప్రభుత్వాల మితిమీరిన బుజ్జగింపు కూడా ఒకటి. దాదాపుగా ఇదే పరిస్థితి యూరప్ దేశాల్లో ప్రస్తుతం నెలకొంది. ఇస్లామిక్ ఉగ్రవాదం కారణంగా తమ అస్తిత్వానికి భంగం వాటిల్లుతున్నదని అక్కడి ప్రజలు భయపడుతుండటంతో క్రమంగా అక్కడ జాతీయవాద పార్టీలు అధికారంలోకి రావడమో, పెద్ద పార్టీలుగా అవతరించడమో జరుగుతోంది. 2010కి ముందు ఈ దేశాల్లో మొత్తం పోలైన ఓట్లలో జాతీయవాద పార్టీల వాటా 3% కంటే తక్కువ ఉండేది. తర్వాతి కాలంలో స్వీడన్‌లో 12%కు, ఫిన్లాండ్‌లో 18%, హంగరీలో 19%కు పెరగడం ఆయా దేశాల సామాజిక వర్గాల్లో పెరుగుతున్న సాంస్కృతిక అభద్రతా భావానికి చిహ్నం. 1999లో స్థాపించిన యు.కె. ఇండిపెండెన్స్ పార్టీ 2015 సాధారణ ఎన్నికల్లో ఏకంగా 12.6% ఓట్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరచింది. అయితే తర్వాతి ఎన్నికల్లో 2%కు పడిపోవడం అనంతర పరిణామం. ఎప్పుడైతే ప్రజల్లో సాంస్కృతికపరమైన అభద్రత పెరుగుతుందో, జాతీయవాద పార్టీలకు ఓట్లశాతం పెరుగుతుందనే సత్యాన్ని ఈ పోలింగ్ సరళి వెల్లడిస్తోంది.

డచ్ పార్లమెంటరీ ఎన్నికల్లో పీపుల్స్ పార్టీ ఫర్ ఫ్రీడమ్ కూడా గణనీయమైన పురోగతి సాధించింది. డచ్ పార్లమెంటరీ చరిత్రలో ఒక జాతీయవాద పార్టీ ఇన్ని స్థానాలు గెలవడం ఇదే ప్రథమం. అంతకు ముందు సంకీర్ణ ప్రభుత్వంలో ఉన్న నాలుగు పార్టీలు ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయాయి. ఈ పార్టీ

అధినేత గ్రీట్ వైల్డర్స్ డచ్ సంస్కృతికి ఇస్లాం పెను ప్రమాదమంటూ బహిరంగంగా ప్రకటించారు. ఇటలీలో నార్తరన్ లీగ్ (ప్రస్తుతం దీని పేరును లీగా నార్డ్‌గా మార్చారు. అంటే 'లీగా నార్డ్ ఫర్ ఇండిపెండెంజా డెల్లా పడానియా'), ఫ్రాన్స్‌లో నేషనల్ ఫ్రంట్, స్విట్జర్లాండ్‌లో డెమోక్రటిక్ యూనియన్ ఆఫ్ సెంటర్ ఇటీవలి కాలంలో తమ ఓట్ల శాతాన్ని గణనీయంగా పెంచుకున్నాయి.

ఇక అతివాద జాతీయవాద పార్టీలు డేనిష్

నూపుర్‌కు సంఘీభావం ప్రకటించినవాడు...

డచ్‌లో పార్లమెంట్‌కు నవంబర్ 22న జరిగిన ఎన్నికలలో వైల్డర్స్ రాజకీయ పార్టీ పీవీవీకి 37 స్థానాలు వచ్చాయి. అవి గత ఎన్నికలలో సాధించిన వాటి కంటే రెట్టింపు. వైల్డర్స్‌ను మరొక విధంగా కూడా గుర్తు చేసుకోవాలి. సంవత్సరం క్రితం బీజేపీ అధికార ప్రతినిధి నూపుర్ శర్మ ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపణలు వచ్చినప్పుడు వైల్డర్స్ ఆమెకు తన సంఘీభావం తెలియచేశారు. అసలు యావద్భారత దేశం ఆమె వెనుక నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పుడు కూడా ఆయన చాలా తీవ్రపదజాలంతో, 'ఉగ్రవాదుల ముందు ఎప్పుడూ తలవంచవద్దు' అన్నాడు. వైల్డర్స్ ముస్లిం వ్యతిరేకత, శరణార్థుల పేరిట వచ్చే వారి పట్ల వైమనస్యం కొత్తవేమీ కాదు. ఆయన నినాదమే నెదర్లాండ్స్ ఫస్ట్. ఇందులో చాలామంది హిట్లర్ వాదాన్నో, ముసోలినీ సిద్ధాంతాన్నో చూడవచ్చు. అలాగే డొనాల్డ్ ట్రంప్‌తో పోలిక తెస్తున్నవారు కూడా ఉన్నారు. అయితే అక్కడ ప్రజలు ఆయనను ప్రధానిగా కోరుకుంటూ ఎక్కువ స్థానాలు కట్టబెట్టారు. ఇతర దేశాల వారికి ఆశ్రయం ఇచ్చే విధానం వెంటనే ఆపాలని ఆయన అంటున్నారు. అలాగే మదర్సాలను కూడా మూసివేయాలని మొదటి నుంచి ఉద్యమించారు. ఇలాంటి వైఖరి కారణంగా ఆయనకు ఇంగ్లండ్ ప్రవేశం నిరాకరించింది. ఇందుకు విస్తుగొలిపే కారణం ఉంది. ముస్లింల పవిత్ర గ్రంథం అనుచరులను హింసకు ప్రేరేపిస్తుందన్న ఇతివృత్తంతో నిర్మించిన షార్ట్‌ఫిల్మ్ 'ఫిత్నా' రచయిత వైల్డర్స్. 2008లో ఈ చిత్రం వచ్చింది. దీని ప్రదర్శన లండన్‌లో ఏర్పాటు చేశారు. అయితే వైల్డర్స్ రావడానికి అనుమతి ఇవ్వలేదు. ఇస్లాం మీద వైల్డర్స్ తీవ్ర ఆరోపణలే చేశారు. ఉగ్రవాదాన్ని, మహిళలపై హింసను, అదే క్రమంలో నెదర్లాండ్స్‌లో ఇస్లాం ప్రభావం గురించి ఆ చిన్న చిత్రంలోనే వైల్డర్స్ తెలియచేశారు.

ఫ్రాన్స్ మసీదుల మీద రాతలు

పీపుల్స్ పార్టీ, ఫ్రీడం పార్టీ ఆఫ్ ఆస్ట్రియాలు 2010కి ముందే ఆయా దేశాల్లో గట్టి పునాదిని ఏర్పరచుకున్నాయి. ఈ రెండు పార్టీల ఓట్లశాతం 2 నుంచి 5%కు పెరిగింది. ఇక జర్మనీలో ఏర్పాటైన అతివాద జాతీయవాద పార్టీ ఏఎఫ్‌డీ, స్పెయిన్‌లో ఓక్స్ పార్టీలు కూడా ఆయా దేశాల్లో జరిగిన సాధారణ ఎన్నికల్లో గణనీయ స్థాయిలో ఓట్లశాతాన్ని పొందడం గమనార్హం

జాతీవాదం పెరగడానికి కారణాలు

గత కొద్ది సంవత్సరాలుగా యూరప్ దేశాల్లో జాతీయవాద పార్టీలకు క్రమంగా ప్రజాదరణ పెరగడానికి కారణాలు అనేకం. ముఖ్యంగా సైద్ధాంతిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక కారణాలతో పాటు వలసలు కూడా జాతీయవాదం పెరగడానికి ప్రధాన కారణాలుగా చెప్పాలి. విచిత్రమేమంటే ఐరోపా సమాఖ్య దేశాలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రధాన కారణం 'వలసలే' నని ఈ జాతీయ పార్టీలు ముక్త కంఠంతో చెప్పేమాట! ఈ వలసల కారణంగా ఐరోపావాసులు తమ గుర్తింపును కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారన్నది వీరి ప్రధాన వాదన. ఈ అంశాన్నే మౌలికంగా తీసుకొని ఐరోపాదేశాల ఎన్నికల్లో ఇవి పోటీచేస్తున్నాయి. కేవలం వలసలు మాత్రమే ఈ జాతీయవాద పార్టీలు వెలుగులోకి రావడానికి కారణమా అని ప్రశ్నిస్తే, 'ఆర్థిక' కారకం కూడా ప్రధాన పాత్ర పోషించిందని చెప్పాలి. 2008లో ప్రపంచం ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొన్నప్పటినుంచి ఈ జాతీయవాద పార్టీలు ఐరోపా దేశాల్లో క్రమంగా తమ ప్రాబల్యాన్ని పెంచుకుంటూ వచ్చాయి. ఈ ఆర్థికమాంద్యం వుణ్యమాని దాదాపు 20 ప్రజాస్వామ్య దేశాల్లో ఈ జాతీయవాద పార్టీల ఓట్లశాతం ఏకంగా 30 పెరిగింది.

ఆయా ప్రభుత్వాల ఆర్థిక విధానాల వైఫల్యం కారణంగా ప్రజలు జాతీయవాద పార్టీలకు తమ మద్దతివ్వడం మొదలుపెట్టారు. జాతీయవాద విస్తరణకు మరో కారణం నిరుద్యోగం. ఐరోపా దేశాల్లో మొత్తం నిరుద్యోగుల సంఖ్య 20మిలియన్లు. దీన్ని అవకాశంగా తీసుకొని జాతీయవాద పార్టీలు ఇతర దేశాలనుంచి అక్రమంగా వచ్చిన వలసదారులు దేశీయ యువత ఉపాధి అవకాశాలను దెబ్బకొడుతున్నా రంటూ ప్రచారం సాగించాయి. మరో ప్రధానకారణమేంటంటే, ఫ్రాన్స్, యూకే, బెల్జియం వంటి దేశాల్లో కొనసాగిన ఉగ్రదాడులు. ఇవి కూడా యూరప్ దేశాల్లో, ముస్లింల పట్ల వైముఖ్యం పెంచాయి. 2016లో 'బ్రెక్సిట్' తర్వాత యూరప్ దేశాల్లో క్రమంగా జాతీయవాద పార్టీలకు ప్రజల మద్దతు పెరుగుతూ వచ్చింది. ఫలితంగా ఆస్ట్రియా, స్వీడన్, నార్వే, డెన్మార్క్, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్, ఇటలీ, ఫ్రాన్స్, హంగరీ, బ్రిటన్ వంటి దేశాల్లో జాతీయవాద పార్టీలు పార్లమెంట్, అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేశాయి. లా అండ్ జస్టిస్ పార్టీ (పోలెండ్), డేనిష్ పీపుల్స్ పార్టీ (డెన్మార్క్), ఫిడ్జ్ అండ్ జొబ్బిక్ పార్టీలు (హంగరీ), ఫ్రీడమ్ పార్టీ (ఆస్ట్రియా), సోషల్ డెమోక్రటిక్ పార్టీ (స్వీడన్), ఫార్టీ ఫర్ ఫ్రీడమ్ (నెదర్లాండ్స్), గోల్డెన్ డాన్ పార్టీ (గ్రీస్), ఇండిపెండెన్స్ పార్టీ (యు.కె) ఇందుకు ఉదాహరణలు.

మొత్తం ఐరోపా దేశాల్లో ఈ పార్టీల పురోగతి ఇంకా నిదానంగానే ఉన్న ప్పటికీ, ఫ్రాన్స్, ఆస్ట్రియా వంటి దేశాల అధ్యక్ష ఎన్నికల్లో ఇవి రెండోస్థానానికి ఎదగడం గమనార్హం. ఆస్ట్రియా, స్వీడన్, డెన్మార్క్ వంటి దేశాల్లో ఈ పార్టీల ఓట్లు 20%కు పైగా చేరుకోవడం మరో విశేషం. 2022లో ఫ్రాన్స్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో మారిన్ లీ పెన్ నేతృత్వం లోని నేషనల్ అసెంబ్లీ ఆఫ్ ఫ్రాన్స్ పార్టీ (ఫార్-రైట్ పార్టీ) ఏకంగా 41.45% ఓట్లు సాధించింది! 2017తో ఈ పార్టీకి వచ్చిన ఓట్లు 37% మాత్రమే. ఫ్రాన్స్‌లో పెరుగుతున్న జాతీయవాదానికి ఇది ఉదాహరణ. అంతేకాదు ఈ పార్టీ 2022 పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా 89 స్థానాల్లో గెలుపు సాధించింది. గడచిన మూడు దశాబ్దాల కాలంతో ఇది అత్యధికం.

ఇటలీలో 'బ్రదర్స్ ఆఫ్ ఇటలీ' (రైట్ వింగ్ పార్టీ) పార్టీ నేత, జార్జియా మెలోనీ 2022, సెప్టెంబర్ 25న జరిగిన ఇటలీ పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. 1945 తర్వాత ఇటలీకి తొలి మహిళా ప్రధానిగా అధికార పగ్గాలు చేపట్టారు. మొత్తం 400 పార్లమెంట్ స్థానాల్లో ఆమె పార్టీ 237 సీట్లను గెలుచుకుంది! అదేవిధంగా 2022 ఏప్రిల్‌లో హంగరీలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విక్టర్ ఓర్బాన్ ప్రధానిగా తిరిగి ఎన్నికయ్యారు. ఈయన పార్టీ 'ఫిడ్జ్' ఏకంగా 53% ఓట్లు సాధించి, మొత్తం 199 పార్లమెంట్ స్థానాల్లో 135 కైవసం చేసుకుంది. 2022లోనే స్వీడన్‌లో జరిగిన ఎన్నికల్లో స్వీడన్ డెమోక్రాట్స్ పార్టీ గణనీయ స్థాయిలో 20.95% ఓట్లు సాధించింది. ఫలితంగా 349 పార్లమెంట్ స్థానాల్లో 72 సీట్లు ఆ పార్టీ హస్తగతమయ్యాయి. అదేవిధంగా 2019లో యూరోపియన్ యూనియన్ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో కూడా జాతీయవాద పార్టీల సీట్లు బాగా పెరగడం గమనార్హం. మొత్తం 105 స్థానాల్లో గెలుపొందిన ఈ పార్టీలు మొత్తం

ముస్లిం మత గురువును వైల్డర్స్ జైలుపాలు చేసినట్టు చిత్రించిన వ్యంగ్యచిత్రం

పార్లమెంట్ సీట్లలో 1/3 వంతు ఆక్రమించాయంటే వీటి ప్రాబల్యం ఎంతగా పెరిగిపోతున్నదీ అర్థం చేసుకోవచ్చు. ఈ పోకడలను పరిశీలిస్తే, రాబోయే కాలంలో జాతీయవాద పార్టీలు యూరప్ దేశాల రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకునే అవకాశాలే ఎక్కువ.

అస్థిరతకు దారితీస్తున్న వలసలు

మొత్తం 28 యూరప్ దేశాల్లో విస్తరించి ఉన్న దాదాపు 25 మిలియన్ల ముస్లిం వలసదార్ల సమస్య ప్రస్తుత యూరప్ సమాజంలో అస్థిరతకు దారి తీయడమే కాకుండా, ఇందుకు పరిష్కారం లభించక తలలు పట్టుకొని కూర్చోవాల్సిన పరిస్థితి! గతంలో ఎన్నడూ లేని రీతిలో యూరప్ సమాజంలో క్రమంగా ముస్లింలు, యూరోపియన్ల మధ్య పరస్పర అనుమానాలు పెరుగుతూ రావడం వర్తమాన చరిత్ర. యూరోపియన్ ముస్లింల పట్ల ఆయా సమాజాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా జాతీయ భద్రత, అంతర్గత భద్రత, సామాజిక వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నాయన్న అభిప్రాయాలు అంతర్గతంగా నిర్వహించిన సర్వేల్లో వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదకర పరిస్థితిని గుర్తించిన చాలా యూరప్ దేశాలు దిద్దుబాటు చర్యలు తీసుకున్నాయి. తీవ్రవాద శక్తులను అణచివేసేందుకు తగిన చట్టాలను అమల్లోకి తీసుకు రావడమే కాకుండా, ముస్లింలు యూరప్ సమాజాల్లో కలిసిపోయే విధంగా కొన్ని చర్యలు తీసుకున్నాయి. అయితే ముస్లింలలో పెరుగుతున్న రాడికల్ భావాలకు యూరప్ సమాజాల్లో వారు మమేకం కాలేకపోవడం కారణం కాదని గుర్తించాలి. ప్రపంచ దేశాలతో ముస్లింలకున్న తార్కిక సంబంధాలే అక్కడి సమాజాల్లో కొనసాగుతున్న సంఘర్షణకు మూలం.

చారిత్రక నేపథ్యం

యూరప్ దేశాల్లో ముస్లింలు ఉండటమనేది కేవలం నేడు జరుగుతున్న పరిణామం కాదు. క్రీ.శ.711నుంచే యూరప్‌లో ముస్లింలు కొనసాగుతున్నారు. అప్పట్లోనే ఉత్తర మెడిటరేనియన్ ప్రాంతాలను ముస్లింలు జయించి ఖిలాఫత్తును ఏర్పాటుచేశారు. ఇబిరియన్ తీరప్రాంతాల్లో వీరి సామ్రాజ్యాలు దాదాపు ఏడు శతాబ్దాలుగా కొనసాగాయి. క్రీ.శ. 1492లో ఎమిరేట్స్ ఆఫ్ గ్రెనడా పాలన అంతం కావడంతో స్పెయిన్‌లో ముస్లింల రాజకీయ పరిపాలన ముగిసింది. ఒట్టమాన్ పాలకులు గ్రీకులను ఓడించి వారిని అనటోలియా నుంచి తరిమివేసి, కాన్‌స్టాంటినోపుల్ (1493)ను స్వాధీనం చేసుకున్నారు. ఇది తర్వాత ఇస్తాంబుల్‌గా మారింది. అనంతరం వీరు బాల్కన్ ప్రాంతాలను జయించారు. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత, ఒట్టమన్ సామ్రాజ్యం పతనం కావడం, బాల్కన్ దేశాలు స్వాతంత్ర్యం పొందడం తర్వాత జరిగిన వరుస పరిణామాలు. అయినప్పటికీ బోస్నియా, అల్బేనియా, కోసావోల్లో ముస్లింలను ఎవరూ తరిమి వేయకపోవడంతో ప్రస్తుత యూరప్ సమాజంలో వీరు స్థానిక ముస్లింలుగానే కొనసాగుతున్నారు. అయితే మారిన ప్రపంచ పరిణామాలు వారిలో కొత్త ధోరణులను ప్రేరేపించాయి.

వలసలు ప్రారంభం

రెండో ప్రపంచయుద్ధం తర్వాత యూరప్ దేశాలు పునర్‌నిర్మాణ ప్రక్రియలో మునిగిపోయాయి. ఈ నేపథ్యంలో తమ దేశాల్లో నెలకొన్న శ్రామికుల కొరతను అధిగమించేందుకు ఉత్తర ఆఫ్రికాలోని గ్రామీణ ప్రాంతాలు ముఖ్యంగా రిఫ్ పర్వత ప్రాంతాల నుంచి ప్రజలను ఫ్రాన్స్ వంటి దేశాలు తరలించాయి. ఇండొనేసియన్లు, సురినామీలు హాలండ్‌కు, భారతీయులు, పాకిస్తానీయులు, బంగ్లాదేశీయులు యు.కె.కు వలస వెళ్లారు. తుర్కిష్, ఖుర్దిష్ వలసదార్లపై ప్రధానంగా జర్మనీ దృష్టిపెట్టింది.

పారిస్ వీధులలో ఇస్లాం వ్యతిరేక ప్రదర్శనలు



మెలోడి.. మెలోని (ఇటలీ)తో మోదీ

అందువల్ల 1950 ప్రాంతాల్లో వలస వచ్చినవారిలో ముస్లింలు అధిక సంఖ్యాకులు కాదు. ముఖ్యంగా ఐరోపా దేశాల కాలనీలనుంచి ఈ వలసలు కొనసాగాయి. ఈ తొలితరం వలసదారుల్లో అత్యధికులు యువకులు. వీరికి యూరప్ దేశాల్లో స్థిరపడాలన్న ఉద్దేశం లేదు. కేవలం తమ సంపాదనలో పొదుపు చేసుకున్న మొత్తాన్ని స్వదేశానికి పంపడానికి మాత్రమే వారు ప్రాధాన్యతనిచ్చారు. వీరు దాదాపు 80% సంపాదనను స్వదేశాలకు పంపేవారు. ముఖ్యంగా రైలు, రోడ్ల నిర్మాణం, బొగ్గు గనులు వంటి వాటిల్లో, ముఖ్యంగా యూరోపియన్లు పనిచేయడానికి ఇష్టపడని రంగాల్లో పనిచేశారు. ఆవిధంగా 1970 వరకు వలసల సమస్య లేదా 'ముస్లిం'ల సమస్య తలెత్తలేదు. ముఖ్యంగా వలస వచ్చినవారు యూరప్ దేశాల్లో స్థిరనివాసం ఏర్పరచుకోవాలన్న ఉద్దేశంతో లేకపోవడమే ఇందుకు కారణం.

అయితే 1970 తర్వాత యూరప్ దేశాల్లో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. ముఖ్యంగా 1973లో ఏర్పడిన చమురు సంక్షోభం ఆయా దేశాలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టేసింది. ఫలితంగా యూరప్ దేశాలు వలసలపై ఆంక్షలు అమల్లోకి తీసుకువస్తూనే, అప్పటికే ఆయా దేశాల్లో ఉన్న వలస ప్రజల కుటుంబాలు ఐక్యంగా ఉండేందుకు వెసులుబాటు కల్పించాయి. ఫలితంగా వలస శ్రామికులు తమ స్వదేశాల్లోని కుటుంబాలను తమవద్దకు తీసుకురావడం మొదలుపెట్టడంతో 1970-80 మధ్యకాలంలో వీరి జనాభా బాగా పెరిగింది.

ఆ విధంగా గ్రామీణ ప్రాంతాలనుంచి కుటుంబాలు వలస వచ్చిన తర్వాత వారి సాంస్కృతిక పరమైన వైఖరిలో మార్పు రావడం మొదలైంది. క్రమంగా గత దశాబ్దంలో ఈ వలసలకు చెందిన రెండోతరం యువత వివాహ వయసుకు చేరడం మొదలైంది. 1980 నుంచి యూరప్ దేశాలు ముస్లిం వలస సమస్యను ఎదుర్కొనడానికి ప్రధాన కారణం, చుట్టుపక్కల దేశాలనుంచి కేవలం రెండు మూడు

గంటల ప్రయాణంతో ముస్లింలు ఐరోపా దేశాలను చేరుకునే సదుపాయం ఉండటం! క్రమంగా యూరప్‌లో మసీదుల సంఖ్య పెరగడం, బురఖాలు ధరించిన మహిళలు వీధుల్లో తిరుగుతుండటం వంటి కొత్త మతపరమైన వాతావరణం యూరప్‌లోకి ప్రవేశించింది. ఈ కొత్త మతాచారాలు సార్వభౌమాధికారాన్ని ఖాతరు చేయని విధంగా రూపొందుతూ ఉండడంతో స్థానికులలో ఆలోచన మొదలయింది. అందుకు సమాధానంగా జాతీయవాద పార్టీలు బలోపేతమయ్యాయి. ముఖ్యంగా దక్షిణ యూరప్ దేశాలపై ఈ వలసల ప్రభావం తీవ్రంగా ఉంది. మొదట్లో స్పెయిన్, ఇటలీ, గ్రీస్, మాల్టా వంటి దేశాలు మిగిలిన యూరప్ దేశాల్లోకి వలస ప్రవాహాలకు ముఖద్వారాలుగా కొనసాగాయి. కానీ 1990 నాటికి ఇవి అక్రమ వలసదారుల ప్రధాన లక్ష్యాలుగా మారాయి. అయితే స్పెయిన్, ఇటలీలు వీరిని 'రెగ్యులరైజ్' చేశాయి. తర్వాత ఆయా దేశాలు వలసల నిరోధానికి ఎన్ని చర్యలు తీసుకున్నా అవి అప్రతిహతంగా కొనసాగాయి. ఫలితంగా ఇప్పుడు స్పెయిన్‌లో ఒక మిలియన్, ఇటలీలో అంతే సంఖ్యలో ముస్లింలు ఉన్నారంటే కారణం ఇదే. ఇటీవలి కాలంలో తీవ్ర విధ్వంసానికి గురైన దేశాల నుంచి పెద్ద ఎత్తున శరణార్థులు వస్తుండటం యూరప్ దేశాలకు తలనొప్పిగా మారింది.

ఆరు కేటగిరీల ముస్లింలు

యూరప్‌లో ప్రస్తుతం ఆరు కేటగిరీల ముస్లింలు కనిపిస్తారు. కొన్ని శతాబ్దాలుగా యూరప్‌లో నివసిస్తున్న స్థానిక ముస్లింలు మొదటిరకం. ముస్లిం దేశాలనుంచి వచ్చిన విద్యార్థులు, వ్యాపారులు రెండో రకం. మొదట్లో ఏవి ధమైన ఆంక్షలు లేనప్పుడు వలస వచ్చిన ముస్లింలు మూడోరకం. వలస వచ్చిన తల్లిదండ్రులకు జన్మించిన రెండో తరం ముస్లింలు నాలుగోరకం. 1950-60 మధ్య ప్రాంతంలో పశ్చిమ యూరప్‌నుంచి వలసవచ్చిన శ్రామిక ముస్లింలు ఐదోరకం. గడచిన ఐదేళ్ల కాలంలో శరణార్థులుగా వచ్చి ఆశ్రయం కోరుతున్న వారు ఆరోరకం. ఈవిధంగా యూరప్ సమాజంలో పెరుగుతున్న ముస్లిం జనాభా స్థానిక సంస్కృతీ సంప్రదాయాలతో మమేకం కాలేకపోవడం, తమ మతాచారాలు, ఇతర ప్రత్యేకతలను యథాతథంగా కొనసాగించాలన్న బలీయమైన ఉద్దేశాన్ని కలిగి ఉన్న నేపథ్యంలో యూరప్ సమాజం తమ సంస్కృతి విషయంలో అభద్రతా భావానికి గురికావడం కూడా ఈ జాతీయవాద పార్టీల ఆవిర్భావానికి కారణం.

హింసకు దారితీసిన ఆర్థిక మాంద్యం

1970 ప్రాంతంలో ఆర్థిక మాంద్యం కారణంగా బ్రిటన్‌లో పెద్దసంఖ్యలో ఫ్యాక్టరీలు, గనులు మూతపడినప్పుడు, వీధినపడ్డ కార్మికులు హింసకు పాల్ప డ్డారు. వీరిలో అధిక సంఖ్యాకులు ముస్లింలే. ఎందుకంటే ఎక్కువమంది వలస కార్మికులు వీరే. కాగా యూరప్ సమాజం తీవ్ర అలజడులకు లోనుకావడానికి 2004లో మాడ్రిడ్‌లో, 2005లో లండన్‌లో జరిగిన ఉగ్రవాద దాడులు ఒక కారణం. 1997లో ఫ్రాన్స్ సరిగ్గా ఇటువంటి ఉగ్రదాడులనే ఎదుర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో యు.కె, హాలండ్ వంటి దేశాల్లో బహుళ సంస్కృతుల విధానాన్ని ప్రశ్నించడం మొదలైంది. ఫలితంగా చాలా దేశాలు బహుళ సంస్కృతి విధానానికి స్వస్తి పలికాయి. అయితే జర్మనీ టుర్కిష్, ఖుర్దులకు తమ జాతీయ పౌరులుగా అంగీకరించగా, ఫ్రాన్స్ సెక్యులర్ దేశంగా కొనసాగింది. వాస్తవానికి ముస్లింలు యూరప్ సమాజంలో విలీనం కావడానికి



ప్రజాస్వామ్యం పద్దంటున్న ఐరోపా ముస్లింలు

విముఖులు. ఇస్లాంను, యూరోపియన్ సంస్కృతితో మమేకం కాని ఒక ప్రత్యేక సంస్కృతిగా వారు పరిగణిస్తున్నారు. అందువల్ల యూరప్ దేశాలు ముస్లింలను తమ సమాజంలో విలీనం చేయడం కోసం అమలు పరచిన కార్యక్రమాలన్నీ విఫల మయ్యాయి.

యూరోపియన్ యూనియన్ దేశాల సామాజిక-ఆర్థిక సంస్కృతులతో వారు మమేకం కాకపోవడం సమాజంగానే సామాజిక సంఘర్షణలకు దారితీస్తోంది. అయితే యూరోపియన్ సమాజంతో మమేకమై విజయాలు సాధించిన ముస్లింలు లేకపోలేదు. కాకపోతే వారి సంఖ్య తక్కువ. ప్రస్తుతం యూరప్‌లో హింసకు, విధ్వంసానికి పాల్పడుతున్న వారు గుప్పెడు మంది మాత్రమే! మెజారిటీ ముస్లిం సమాజం ఇటువంటి విధ్వంస చర్యలకు చాలా దూరంగా ఉంటోంది. మరి ముస్లిం యువతను ఉగ్రవాదులుగా మారుస్తున్నదెవరు? రాడికల్ మసీదులు, జైళ్లు. 2004లో మాడ్రిడ్‌లో జరిగిన బాంబు పేలుడులో 192 మంది మరణిం చారు. ఈ దారుణానికి పాల్పడింది ఉత్తర ఆఫ్రికా దేశాలకు చెందిన మొరాకో వర్గాలు. ఈ గ్రూపుకు అల్-ఖైదాతో సంబంధాలున్నాయని చెబుతారు. 2005లో లండన్‌లో జరిగిన బాంబు దాడులకు పాల్పడింది రెండోతరం బ్రిటిష్-ముస్లింలు. అంటే పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన ముస్లింల సంతానం. అల్జీరియా నుంచి వలస వచ్చిన ముస్లింల రెండోతరం ఫ్రెంచ్ ముస్లింలు, కార్టూనిస్ట్ ఛార్లెస్ హెబ్డో, యూదు వ్యాపారుల హత్యకు ప్రధాన కారణం. సిరియా, ఇరాక్‌లకు చెందిన ముస్లిం యువకులు ఎంతోమంది ఐ.ఎస్.ఐ.ఎస్.లో చేరారు. వీరంతా యూరప్ దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించినవారే. వీరిలో ముస్లింలుగా మతం మార్చుకున్న యూరోపియన్లు కూడా ఉన్నారు!

ముస్లిం సైద్ధాంతిక కర్తల్లో కొందరు జిహాదిజం, ఉగ్రవాదాలను ప్రోత్సహించడం వల్ల తీవ్రవాదం జడలు విప్పుతోంది. అల్‌ఖైదా, ఐఎస్ఐఎస్, బోకోహరాం, సోమాలి అల్ షబాబ్ వంటి గ్రూపులు ఇట్లా ఏర్పడినవే! కొందరు యువకులు అకస్మాత్తుగా మతఛాందస వాదులుగా, టెర్రరిస్టులుగా తమకు తామే మారడం కనిపిస్తుంది. వీరికి తమ స్నేహితులు, కుటుంబాలతో ఏవిధమైన సంబంధాలుండవు. ఈ పరిణామాన్నే ఒలివర్ రాయ్ "జనరేషన్ రప్చర్" (ఛిద్రమైన తరం) అని వ్యవహరించారు. కాల్పనిక జగత్తులో ఉండే యువకులు తాము "జీరో స్థాయి నుంచి హీరో స్థాయికి" ఎదిగి గుర్తింపు పొందాలన్న లక్ష్యంతో దగ్గరి దారిగా ఈ ఉగ్రవాదాన్ని ఎంచు కుంటారు.

2015 జనవరిలో కార్టూనిస్ట్ చార్లెస్ హెబ్డోను హతమార్చిన తర్వాత 'ప్రతీకారం తీర్చుకున్నాం' అంటూ ఉగ్రవాదులు చేసిన నినాదాలే ఇందుకు ఉదాహరణ. ప్రముఖ సినీ నిర్మాత థియో వాన్ గోహ్‌ను హత్య చేసిన మహమ్మద్ బయోనీ కూడా ఈకోవకు చెందినవాడే. ఇతను హంగరీ దేశస్తుడు. జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాద చర్యకు పాల్పడి తిరిగి పాక్‌కు వెళ్లిన వారిని అక్కడ హీరోలుగా పరిగణించడం కూడా ఈ కోవకే వస్తుంది.

ఎన్ని సంఘటనలను ఉదహరించినా, ఎన్ని సామాజిక కారణాలను చూపినా, ప్రపంచం నేడు మత ఛాందస ఉగ్రవాదంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నదనేది తిరుగులేని సత్యం. ఇందుకు రుజువే ప్రస్తుత యూరప్ పరిణామాలు. ★

ఆర్టికల్ 370 రద్దు తర్వాత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం జమ్ము కశ్మీర్ రాజకీయాన్ని సమూలంగా మార్చబోతోంది. ఇంతకాలం అన్యాయానికి గురైన ఎస్సీలు, ఎస్టీలు, మహిళలతో పాటు శరణార్థులుగా మారిన హిందువులకు, యుద్ధాల కారణంగా చెదిరిపోయిన కుటుంబాలకు ఆ అసెంబ్లీలో ప్రాతినిధ్యం లభించబోతోంది. రాష్ట్ర రాజకీయాలను చిరకాలంగా గుప్పిట్లో పెట్టుకున్న అబ్దుల్లా-ముఫ్తీ కుటుంబాలకు, గుప్పెడు మంది సున్నీ వేర్పాటువాదులకు ఇది ఎదురుదెబ్బ. ఏడు దశాబ్దాల అన్యాయాన్ని సరిదిద్దే రెండు కీలక బిల్లులను పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

జమ్ము కశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) బిల్లు-2023, జమ్ము కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు-2023.. భూతల స్వర్గంలో మరో విప్లవాత్మక నిర్ణయాలు. ఉగ్రవాదంతో దశాబ్దాలుగా రగిలిపోయిన జమ్ము కశ్మీర్‌లో ఇప్పుడు శాంతి కుసుమాలు విరబూస్తున్నాయి. ఇందుకు కారణం 2019 ఆగస్టు 5న ఆర్టికల్-370ని రద్దు చేయడమే.

దీనికి తోడుగా రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా చేర్చిన ఆర్టికల్- 35ఎ ప్రకారం 1954 మే 14వ తేదీకన్నా ముందు తేదీ నాటికి రాష్ట్రంలో జన్మించిన వ్యక్తి, పదేళ్ల పాటు కశ్మీర్‌లో నివసించిన వ్యక్తి కశ్మీర్ శాశ్వత నివాసి అవుతాడు. దీని ప్రకారం వారు స్థిరాస్తులు కలిగి ఉండవచ్చు. ఆర్టికల్-370ని రద్దు చేయడంతో జమ్ము కశ్మీర్ ప్రజలు కూడా దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలతో పాటు సమాన హోదా పొందుతున్నారు

దశాబ్దాల అన్యాయం నుంచి విముక్తి

ఆర్టికల్ 370 ఉనికిలో ఉన్న కాలంలో జమ్ము కశ్మీర్‌లోని రాజకీయ పార్టీలు విచ్చల విడిగా చెలరేగిపోయాయి. అక్కడి రాజకీయాలపై కొద్దిమంది సున్నీ ముస్లింల పెత్తనం ఉండేది. ఉగ్రవాదులు, పాకిస్తాన్ ప్రేరిత వేర్పాటువాద నాయకుల కనుసన్నల్లో పాలనా యంత్రాంగం నడుస్తుండేది. 1947లో జమ్ము కశ్మీర్ భారత్‌లో సంపూర్ణంగా విలీనం జరుగుతున్న సమయంలో పాకిస్తాన్ దాడి చేసింది. ఆ సమయంలో దాదాపు 31,789 కుటుంబాలు నిర్వాసితులయ్యాయి. ఆ తర్వాత 1965, 1971 యుద్ధాల సమయంలో 10,065 కుటుంబాలు వలసబాట పట్టాయి. ఈ మూడు యుద్ధాల్లో మొత్తం 41,844 కుటుంబాలు శరణార్థులుగా తరలివచ్చాయి. వీరెవరినీ కనీసం పౌరులుగా కూడా గుర్తించలేదు. దీంతో వీరు అక్కడి ఓటు హక్కుకు కూడా నోచుకోకుండా పోయారు. వారికి జమ్ము కశ్మీర్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేకపోవడంతో వారి గోడును వినే నాథుడే లేకుండా పోయాడు

భారతదేశమంతటా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు, మహిళలకు రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ వర్గాల వారు విద్య, ఉపాధి అంశాల్లో రిజర్వేషన్ల కారణంగా సామాజిక న్యాయం పొందుతున్నారు. చట్టసభలో వారికి రాజకీయంగా ప్రాతినిధ్యం కూడా ఉంది. దురదృష్టవశాత్తు జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్-370ని అడ్డం పెట్టుకొని ఈ వర్గాలకు ఎలాంటి రిజర్వేషన్లు ఇవ్వకుండా అన్యాయం చేశారు. కొండ ప్రాంతాల్లో నివసించే షీనా, బకర్వాల్, బాల్టీ, పహడీ, గుజ్జర్ ముస్లింలు షెడ్యూల్డ్ తెగల కిందకు వస్తారు. రాష్ట్ర జనాభాలో వీరు 17 శాతం ఉండేవారు. వీరికి ఇంత కాలం ఎలాంటి రిజర్వేషన్ లేదు. తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జమ్ము కశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) బిల్లు-2023 ఈ అన్యాయాన్ని సరిదిద్దుతోంది.



ప్రాతినిధ్యంలో అసమానతలు

జమ్ము కశ్మీర్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం విషయానికి వస్తే ప్రాంతీయ అసమానతలు స్పష్టంగా కనిపిస్తాయి. లోయ ప్రాంతంతో పోలిస్తే భౌగోళికంగా జమ్ము ప్రాంతం పెద్దది. కానీ అసెంబ్లీలో కశ్మీర్‌కు ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించారు. అసెంబ్లీలో సీట్లు జనాభా, ఓటర్ల సంఖ్యకు తగ్గట్లుగా కేటాయించలేదు. 2023 జనాభా లెక్కల ప్రకారం చూస్తే జమ్ము ప్రాంత జనాభా 53,50,811 కాగా, కశ్మీర్ ప్రాంత జనాభా 69,07,622. అలాగే 2022 నాటి ఓటర్ల జాబితా ప్రకారం జమ్ములో 33,88,947 ఓటర్లు, కశ్మీర్‌లో 37,61,810 మంది ఓటర్లు ఉన్నారు.

జమ్ము ప్రాంతంలో 37 అసెంబ్లీ నియోజక వర్గాలు, కశ్మీర్ ప్రాంతంలో మాత్రం 46 సీట్లు ఉన్నాయి. జనాభా దామాషా ప్రకారం చూస్తే జమ్ముకు మరిన్ని సీట్లు ఉండాలి. జమ్ములో సగటున ప్రతి 91,593 మందికి ఒక ఎమ్మెల్యే ఉంటే, కశ్మీర్‌లో సగటున 81,778 మందికి ఒక ఎమ్మెల్యే ఉన్నారు. రాష్ట్ర రాజకీయాలలో కశ్మీర్ లోయకు చెందిన పార్టీల పెత్తనం ఉండేలా మొదటి నుంచి జాగ్రత్త పడుతూ వచ్చారు.

దేశ వ్యాప్తంగా 2002లో నియోజకవర్గాల పునర్విభజన కమిటీని వేశారు. 2019లో నియోజక వర్గాల పునర్విభజన మేరకే ఎన్నికలు నిర్వహించారు. కానీ జమ్ము కశ్మీర్‌లో మాత్రం పునర్విభజన చేపట్టలేదు. ఆర్టికల్-370 కల్పించిన ప్రత్యేక ప్రతిపత్తి ప్రకారం ఈ రాష్ట్రానికి వర్తించకుండా చేశారు. రాష్ట్రానికి ఎక్కువ ఆదాయం జమ్ము నుంచే వస్తుంది. కానీ నిధుల కేటాయింపులో సింహభాగం కశ్మీర్‌కే పోతుంది. జమ్ముకు నిధుల కేటాయింపు అంతంత మాత్రమే. కేంద్రం తీసుకొచ్చిన జమ్ము కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు-2023తో ఈ అన్యాయానికి ముగింపు పలకక తప్పదు.

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా డిసెంబర్ 6న జమ్ము కశ్మీర్‌కు సంబంధించిన రెండు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం తెచ్చింది. జమ్ము కశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) బిల్లు-2023, జమ్ము కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు-2023 బిల్లులను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. ఆరు గంటలకు పైగా చర్చ అనంతరం సభ వాటిని ఆమోదించింది. ఏడు దశాబ్దాలుగా

జమ్మూ కశ్మీర్ అసెంబ్లీలో ప్రాతినిధ్యానికి దూరమైన వర్గాలకు శుభవార్త ఇది.

ఈ బిల్లులు చట్ట రూపం పొందితే జమ్మూ కశ్మీర్ రాజకీయ స్వరూపం పూర్తిగా మారుతుంది. ప్రాంతీయ అసమానతలు తొలగి, అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం దొరుకుతుంది. కశ్మీర్ లోయకే పరిమితమైన రాజకీయ పార్టీల పెత్తనం తొలగిపోతుంది. దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ వర్గాల ప్రజలకు, మహిళలకు రాజకీయంగా గుర్తింపుతో పాటు ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు కూడా ఆ సౌకర్యం అందుతుంది. ప్రస్తుత రిజర్వేషన్ చట్టంలోని 'బలహీన, గుర్తింపునకు నోచని వర్గాలు (సామాజిక కులాలు)' అనే పదబంధాన్ని 'ఇతర వెనకబడిన'విగా మారుస్తారు. జమ్మూ కశ్మీర్ పునర్‌వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రాష్ట్రాన్ని జమ్మూ కశ్మీర్, లద్దాక్ అని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజిస్తారు.

ఆ 24 సీట్లు పీవోకేకు

ఈ బిల్లుల ఆమోదం సందర్భంగా పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పై కేంద్ర హోంమంత్రి

అన్ని వర్గాలకు మేలు

రిజర్వేషన్లు అందుబాటులోకి వస్తాయి. విద్య, ఉపాధి రంగాల్లో తోటి భారతీయులతో సమానంగా అవకాశాలను పొందుతారు.

ఇందులోని ముఖ్య అంశాలు....

జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలో ఇప్పటి వరకూ 114 అసెంబ్లీ సీట్లు (లద్దాక్-4 కలిపి) ఉంటే ఇప్పుడు 117కి పెరిగాయి. షెడ్యూల్డ్ కులాలకు 7, షెడ్యూల్డ్ తెగలకు 2 సీట్లు రిజర్వ్ చేశారు. కశ్మీర్ హిందూ పండితలకు 2 స్థానాలు కేటాయించి అందులో ఒకటి మహిళలకు ప్రత్యేకించారు. యుద్ధాల సమయంలో రాష్ట్రంలోనే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చెల్లా చెదురైన వారికి 1 స్థానం రిజర్వ్ చేశారు. కశ్మీర్ లోయలో ఒక నియోజవర్గం అదనంగా పెరిగి వాటి సంఖ్య 47కి చేరింది. జమ్మూ డివిజన్‌లో ఆరు సీట్లు పెరిగి వాటి సంఖ్య 37 నుంచి 43కు చేరింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) ప్రాంతానికి 24 సీట్లు రిజర్వు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలు, వృత్తి విద్యా సంస్థల్లో పలు కేటగిరీల వారికి ఈ బిల్లు ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగానే అమిత్ షా వ్యాఖ్యానిస్తూ, ఇది పూర్తిగా భారత్‌లో అంతర్భగమేనని, ఏనాటికైనా తిరిగి మనకు దక్కుతుందని స్పష్టం చేశారు. పీఓకే కూడా మన భూభాగమే కాబట్టి అక్కడి వారికి 24 సీట్లు కేటాయించామని, ఈ ప్రాంతం భారత్‌లో విలీనమైన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

జమ్మూ కశ్మీర్‌లో 1980 దశకంలోని ఉగ్రవాద కార్యకలాపాలను హోంమంత్రి గుర్తుకు తెస్తూ, దేశంలో ఓ భాగాన్ని ఆక్రమించుకుని అక్కడి ప్రజలను నిరాశ్రయుల్ని చేశారని మండిపడ్డారు. కశ్మీరీ పండిట్‌లు తమ సొంత దేశంలో శరణార్థులుగా బతకవలసి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం 46,631 కుటుంబాలు, 1,57,968 మంది తమ సొంత స్థలాలను వదిలి వచ్చారని వివరించారు. కశ్మీర్లో ఉగ్రవాదానికి ఇప్పటిదాకా 45 వేల మంది బలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు.

కశ్మీరీలకు పూర్తి న్యాయమే లక్ష్యం

ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యమివ్వ కుండా మొదట్లోనే ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపి ఉంటే పండిట్‌లు లోయను వీడాల్సిన అవసరమే వచ్చేది కాదని అమిత్ షా అన్నారు. 'ఉగ్రవాదం వల్ల మరెన్నో వేల మంది స్వదేశంలోనే శరణార్థులయ్యారు. 'ఎంతోమంది కశ్మీరీలు శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. హక్కులన్నింటినీ కోల్పోయి అన్నివిధాలా అన్యాయానికి గురైన కశ్మీరీలకు పూర్తిగా న్యాయం చేయడమే ఈ బిల్లుల ఉద్దేశమని, ఈ బిల్లుల ద్వారా వారందరికి హక్కులు సంక్రమిస్తాయని చెప్పారు. విద్య, ఉద్యోగావకాశాలు వస్తాయి. ఎన్నికల్లో నిలబడి గెలిచే ఆస్కారముంటుంది' అని అమిత్ షా వివరించారు. 2024లోనూ నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ప్రభుత్వం ఏర్పడుతుందని, అనంతరం రెండేళ్లలో జమ్మూ కశ్మీర్‌ను పూర్తిగా ఉగ్రవాద విముక్తం చేసి తీరతామని అమిత్‌షా చెప్పారు.

నెహ్రూ చేసిన చారిత్రిక తప్పిదం

ఏడు దశాబ్దాలుగా జమ్మూ కశ్మీర్ అనుభవిస్తున్న కష్టనష్టాలన్నింటికీ తొలి ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ చేసిన తప్పిదాలే కారణమని అమిత్ షా ఆరోపించారు. 'ఆయన విధానాలు, కశ్మీర్‌లో ఉగ్రవాదానికి, వేర్పాటువాద కుంపట్లకు, పాక్ ఆక్రమిత కశ్మీర్ పుట్టుకకు కారణమయ్యాయి. 1947 యుద్ధంలో మన సైన్యం పాకిస్తాన్ దళాలను తరిమికొడుతున్న వేళ, పూర్తిగా తిరిగి స్వాధీనం చేసుకోక ముందే ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించారు. అప్పటికి మన సైన్యం పంజాబ్ దాటి కశ్మీర్‌కేసి దూసుకుపోతోంది. నెహ్రూ కాల్పుల విరమణను కనీసం మూడు రోజులు ఆలస్యం చేసినా పీఓకే ఇప్పుడు భారత్‌లో అంతర్భాగంగా ఉండేది. అంతటితో ఆగక జమ్మూ కశ్మీర్ అంశాన్ని హడావిడిగా ఐక్యరాజ్యసమితి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చేసిన ఈ రెండు ఘోర తప్పిదాలే కశ్మీర్‌లో చిచ్చుకు కారణమయ్యాయి. ఇది నెహ్రూ చేసిన చారిత్రిక తప్పిదం' అని అమిత్‌షా వ్యాఖ్యానించారు.

1962లో చైనాతో భారత యుద్ధానికి దారి తీసిన నెహ్రూ 'భారీ తప్పిదం' గురించి కూడా మాట్లాడాలని బిజూ జనతాదళ్ సభ్యుడు భర్తృహరి మహతబ్ కోరగా అమిత్ షా స్పందిస్తూ, 'నెహ్రూ తప్పిదాల్లో రెండింటిని ప్రస్తావిస్తేనే విపక్షాలు అలిగి వాకౌట్ చేశాయి. ఇక భారీ తప్పిదం గురించి మాట్లాడితే ఏకంగా రాజీనామా చేసేవేమో!' అని ఎద్దేవా చేశారు. ఇక 370 ఆర్టికల్‌ను రద్దు చేసే దమ్ము గత కాంగ్రెస్ సర్కారుకు లేకపోయిందని అమిత్ షా అన్నారు. హోం మంత్రి వ్యాఖ్యలు ఎవరినీ అవమానించడానికి కాదని, జరిగిన వాస్తవాలను దేశం ముందుంచే ప్రయత్నం మాత్రమేనని స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్టు,
జమ్మూ కశ్మీర్ స్టడీ సెంటర్ ప్రతినిధి

బీఆర్ఎస్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు ఉచ్చు బిగుసుకుంటోంది. ఎన్నికల ముందు ఊహించినట్లుగానే, కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్‌కు అధికారాన్ని దూరం చేయడంలో ఓ ప్రధాన అంశంగా నిలిచింది. ఇప్పుడు అదే ప్రాజెక్టు 'వదల బొమ్మాళీ' అనేలా ఆ పార్టీని వెంటాడుతోంది. ఈ ప్రాజెక్టు నిర్మాణంపై తొలి నుంచీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రాజెక్టు డిజైనింగ్ మొదలుకొని, ప్రాజెక్టు ఖర్చుపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతోంది. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ఎన్ని విమర్శలు వచ్చినా, ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో వెనక్కి తగ్గలేదు. నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేసింది. ఖజానాపై ఎంత భారం పడినప్పటికీ, ఆలోచించకుండా ఖర్చు చేసింది. విమర్శలను కూడా అంతే స్థాయిలో తిప్పికొట్టింది. ముఖ్యంగా అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో పాటు కీలక మంత్రులు హరీష్‌రావు, కె.తారకరామారావు విపక్షాల విమర్శలపై ఎప్పటికప్పుడు ప్రతి విమర్శలు చేశారు. కేవలం ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికే విపక్షాలు విమర్శలకు దిగుతున్నాయని గుప్పించారు.

బీఆర్ఎస్‌ను అంటోన్న కా

అయితే, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు, నాసిరకం పనులు అప్పటి ప్రభుత్వం బండారాన్ని బట్టబయలు చేశాయి. మొదటగా గతేడాది కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన రెండు పంప్ హౌస్‌లు నీట మునిగాయి. గోదావరికి వచ్చిన వరదల్లో అన్నారం, కన్నెపల్లి పంప్ హౌస్‌లు మునిగిపోయాయి. ఆ పంప్‌హౌజ్‌లలో అమర్చిన బాహుబలి మోటార్లు గోదావరి వరదల్లో మునిగిపోయి బురద మేట వేసింది. ప్రొటెక్షన్ వాల్, క్రేన్లు, లిఫ్ట్ కూలడంతో మోటార్లు ధ్వంసమయ్యాయి. ప్రాజెక్టు నిర్మించి మూడేళ్లు కూడా గడవక ముందే ఇలా జరగడంతో నిర్మాణ సంస్థలు ఆ ఖర్చును భరించేలా ఉత్తర్వులు ఇచ్చారు. అయితే, ఈ యేడాది ఎన్నికలకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మరో రెండు అప శ్రుతులు చోటు చేసుకున్నాయి. తొలుత మేడిగడ్డ బ్యారేజ్ వంతెన ఒక్కసారిగా కొంతమేర కుంగింది. బ్యారేజీ 7వ బ్లాక్‌లోని 20వ నంబర్ పిల్లర్ రెండు ఫీట్ల మేర కుంగిపోయింది. దీంతో దానికి ఇరువైపులా ఉన్న 19, 21వ పిల్లర్లపైనా దాని ప్రభావం పడింది. 18, 19, 20, 21 పిల్లర్ల మధ్య ఉన్న వంతెన కుంగిపోయింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కిందికు కుంగిపోయిన ఘటన మరవక ముందే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో మరో నాణ్యతా లోపం బయటపడింది. ప్రాజెక్టులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం వద్ద నిర్మించిన సరస్వతి బ్యారేజీలోని రెండు గేట్ల వద్ద జరిగిన లీకేజీతో నీరు ఉబికి వచ్చింది. బ్యారేజీలో 38 నుంచి 40 పిల్లర్ల మధ్య ప్రాజెక్టుకు బుంగ ఏర్పడింది. వరద నీరు విడుదలయ్యే ప్రదేశంలో అడుగు నుండి నీరు పైకి ఉబికి వచ్చింది. ఇది గమనించిన ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తమై ఇసుక సంచులు వేసి ఊటలను నిలువరించే ప్రయత్నం చేశారు. బుదగలు వచ్చే ప్రదేశంలో ఇసుక, మెటల్ నింపిన సంచులను వేయించారు. ఈ ఊటలతో పాటు నీటిలోని ఇసుక ఉబికి పైకివస్తే ప్రమాదమని అధికారులు భావించి.. అప్పటికే సరస్వతీ బ్యారేజీలో 8 టీఎంసీల నీళ్లుండగా గేట్లు తెరిచి దాన్ని కూడా ఖాళీ చేశారు. ఈ క్రమంలోనే కుంగిన మేడిగడ్డ సహా కాళేశ్వరం బ్యారేజీలన్నీ ప్రమాదంలో ఉన్నాయని, ఎట్టి పరిస్థితుల్లో నీళ్లు నిల్వ చేయవద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కమిటీ ఇచ్చిన నివేదికను మొదట్లో పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, నీటిపారుదల శాఖ అధికారులు చివరకు వాస్తవాన్ని గ్రహించారు. పొరపాటును అంగీకరించి దిగివచ్చారు.

బ్యారేజీలు ప్రమాదంలో ఉన్నట్లు తమ పరిశీలనలోనూ తేలడంతో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని బ్యారేజీలను గుట్టుగా ఖాళీ చేసేశారు. తొలుత మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీ, ఆ తర్వాత అన్నారం సరస్వతి బ్యారేజీల గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలేసిన ఇంజినీర్లు, ఆ తర్వాత సుందిళ్ల పార్వతి బ్యారేజీ గేట్లను కూడా ఎత్తివేశారు. ఫలితంగా సుమారు 2 లక్షల ఎకరాలకు సాగునీరందించే 23 టీఎంసీల నీళ్లన్నీ వృథాగా సముద్రంపాలయ్యాయి. ఈ పరిణామాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించాయి. ఎన్నికల వేళ కలకలం రేపాయి.

దేశంలోనే అత్యంత వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టు పరిస్థితి ఇలా కావడంపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. చివరకు శాజనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలయ్యింది. ఎన్నికల వేళ.. కాళేశ్వరం లోపాలు బయటపడటం అప్పటి ప్రభుత్వానికి పంటికింద రాయిలా మారింది. ఓ రకంగా విపక్షాలన్నీ కేసీఆర్‌కు ఉచ్చు బిగించేలా చేశాయి. ఎన్నికల సభల్లో ఇటు బీజేపీ, అటు కాంగ్రెస్ అగ్ర నేతలు, జాతీయ నాయకులు కాళేశ్వరాన్ని టార్గెట్‌గా చేసుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రచారంలో హోరెత్తించారు. 'కాళేశ్వరం ఏటీఎం' అంటూ భారీ బాక్సులను తయారు చేయించి ఎన్నికల ప్రచార సభల్లో ప్రదర్శించారు. ఇక, బీజేపీ నేతలు మరింత దూకుడుగా వ్యవహరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం అవినీతి మయమంటూ రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి నేతలు, కేంద్ర మంత్రులు ఆరోపణలు గుప్పించారు. అంతేకాదు.. కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్రంగా విచారణ జరిపించి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని ఓవైపు బీజేపీ నేతలు, మరోవైపు కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. మొత్తానికి ఎన్నికల పర్వం ముగిసింది.

సుజాత గోపగోని, 6302164068

వదల బొమ్మాళీ!’ కాళేశ్వరం ప్రాజెక్టు

ఉత్తమ్ కుమార్‌రెడ్డి

ప్రభుత్వం బదలాయింపు జరిగింది. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది.

ఎన్నికల సమయంలో, ప్రచార పర్వంలో సవాలక్ష చెబుతారని, చెప్పినవన్నీ ఆచరణలోకి రావన్న చర్చ జరిగింది. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ బ్యారేజీ వ్యవహారంపై తీవ్రకలకలం చెలరేగుతున్న నేపథ్యంలో ముందుగా దానిపై కాంగ్రెస్ సర్కారు దృష్టిపెట్టింది. దీనిపై మంత్రి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ఎత్తిపోతలలోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ల కుంగుబాటు సంఘటన తీవ్రమైన అంశమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ ప్రధాన కార్యాలయం జలసౌధలో ప్రాజెక్టులపై మంత్రి సమీక్షిస్తూ, పిల్లర్ల కుంగు బాటుకు కారకులైన బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ‘అన్నదాతలకు అత్యావశ్యకమైన నీటిపారుదలే ప్రభుత్వ ప్రాధాన్య అంశం. మంత్రిమండలి ఆమోదం తీసుకుని, సీఎం సూచనల మేరకు కాళేశ్వరం ఎత్తిపోతలలోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ల కుంగుబాటు సంఘటనపై విచారణకు ఆదేశిస్తాం.

‘బ్యారేజీ పిల్లర్లు కుంగటం అనేది చాలా తీవ్రమైన అంశం. త్వరలో మేడిగడ్డను సందర్శిస్తా. బ్యారేజీ డిజైన్, పనులు చేపట్టిన కాంట్రాక్ట్ సంస్థ, ఇంజినీర్లు కూడా రావాల్సి ఉంటుంది.త్వరలో మేడిగడ్డ బ్యారేజ్‌ని పరిశీలించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలి’ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

ప్రాజెక్టు నిర్మాణానికి చేసిన ఖర్చు, విద్యుత్, పనులు, ప్రయోజనంపై సమగ్ర నివేదిక అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో గోప్యత, రహస్య ఉత్తర్వులు, అవినీతి చోటుచేసుకున్నాయని జోరుగా ప్రచారం జరిగిందంటూ మంత్రి ఉత్తమ్, ప్రజాధనంతో జరిగే పనుల్లో గోప్యత అవసరం లేదన్నారు. వారిని మార్టిగేజ్ చేసి రుణాలు తెస్తున్నామనేది గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల నిర్మాణాల్లో ఒక్క రూపాయి కూడా వృథా కావొద్దని, ఇంజనీర్లు అవినీతికి తావు లేకుండా, సమర్థంగా పనిచేయాలని సూచించారు. ‘మా ప్రభుత్వ ప్రాధాన్య అంశం నీటిపారుదల రంగమే. ప్రాజెక్టులకు పెడుతున్న ఖర్చు, చేకూరుతున్న లబ్ధి నిష్పత్తిని బేరీజు వేస్తూ.. సమగ్ర నివేదిక రూపొందించాలి. కొత్త ప్రాజెక్టుల కింద నూతన ఆయకట్టు వివరాలను లిఖితపూర్వకంగా ఇవ్వాలి’అని మంత్రి ఆదేశించారు కాళేశ్వరం ఎత్తిపోతలకు రూ. లక్ష కోట్లు ఖర్చు చేసి కేవలం 1.20 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లివ్వడం దారుణమన్నారు. ప్రాజెక్టు కింద 19.6 లక్షల ఆయకట్టు ఉంటే ఇంత తక్కువ విస్తీర్ణానికి నీళ్లు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. స్థిరీకరణ ఆయకట్టును ప్రాజెక్టు కింద ఎలా చూపుతారని అధికారులను నిలదీశారు. రూ.4వేల 600 కోట్ల తో నిర్మించిన మేడిగడ్డ మూడేళ్లకే కుంగిపోవడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమన్నారు. ఈ బ్యారేజీ లేకపోతే కాళేశ్వరం మొత్తం నిరుపయోగమే అని అభిప్రాయపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను కేంద్ర జల సంఘం అనుమతులు లేకుండా ఎలా చేపట్టారు?అని సందేహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులకు థర్డ్ పార్టీ తనిఖీలు లేవా? అని ప్రశ్నించారు. అంచనాలు, టెండర్లు, నిర్మాణా లకు సంబంధించి శాఖ అంతర్గత ఆడిట్ ఉండాల్సిందేనని ఉత్తమ్ స్పష్టం చేశారు.

గత ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ ప్రాణతహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని, పేరును మార్చి, ఖర్చు పెంచి కాళేశ్వరం చేపట్టిందని ఉత్తమ్ మండిపడ్డారు. తమ ఎన్నికల ఎజెండాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం ఒక అంశమని, దీన్ని నిర్మించి ఎగువ ఆదిలాబాద్ జిల్లాతోపాటు పరిసర జిల్లాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. శ్రీశైలం ఎడమ బ్రాంచ్ కాలువ పనులు తొమ్మిదేళ్లుగా సాగడం లేదని, గుత్తేదారు సంస్థకు కొన్నేళ్లుగా నిధులు విడుదల కావడం లేదని సీఈ చెప్పారన్న మంత్రి... సీఎం ఆమోదంతో.. క్యాబినెట్ అనుమతి తీసుకుని అవసరమైన నిధులు విడుదల చేస్తామని, పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణంపై సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలోని 40 వేల చెరువుల సంరక్షణ కూడా చేపడతామని మంత్రి ఉత్తమ్ అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులుపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం, మేడిగడ్డపై వివరాలను మంత్రి ప్రత్యేకంగా వివరాలు అడిగారు.

‘మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణానికి మొత్తం ఎంత ఖర్చు చేశారో లెక్కలు తేలాలి. ఎంత ఆయకట్టుకు నీరు ఇచ్చేలా బ్యారేజీ నిర్మాణం జరిగిందో, ఒక్కో ఎకరాకు సాగు నీరు ఇచ్చేందుకు ఎంత ఖర్చు అవుతోందో చెప్పాలి’అని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో అక్రమాలు జరిగినట్లు తేలితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల డబ్బులతో కట్టే ప్రాజెక్ట్‌ల పనుల్లో అత్యంత పారదర్శకత అవసరమని సూచించారు. అయితే, మంత్రి నిర్వహించిన తొలి సమీక్ష సమావేశానికి నీటిపారుదల శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ గైర్హాజరయ్యారు. సమీక్షకు సంబంధించిన సమాచారం లేకపోవడంతోనే ఆమె హాజరు కాలేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ‘మేడిగడ్డ బ్యారేజీ ఒక పిల్లరు 1.2 మీటర్లు కుంగింది. దాని ప్రభావం మరో మూడు పిల్లర్లపై పడింది. వెంటనే ప్రాజెక్టులోని నీటిని విడుదల చేయడంతో కుంగుబాటు తగ్గింది’ అని సమీక్షలో పాల్గొన్న ఈఎన్సీలు సి.మురళీధర్, నాగేంద్రరావు, నల్ల వెంకటేశ్వర్లు, సీఈలు వివరించారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

మొక్కుబడి పర్యటనలో

తుపాను బాధితులైన తమకు భరోసా ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కనీసం తమ గోడు వినే ప్రయత్నం కూడా చేయడం లేదని రైతులోకం మండిపడుతోంది. తుపానుతో పంటలు దెబ్బతిన్న ప్రాంతాలు బాపట్ల, తిరుపతిల్లో ముఖ్యమంత్రి పర్యటనలు ఆద్యంతం ఆర్భాటానికి, ఆంక్షలకే పరిమితమవడం, రైతుల ఇబ్బందులు పట్టించుకోలేదని విమర్శలు వ్యక్త మవుతున్నాయి. హెలిప్యాడ్‌లో సీఎంకు కార్పెట్‌తో స్వాగతం ఇవ్వడం కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి వచ్చినట్లుంది. ఆయన వరద నీరు చేరిన పొలంలోకి దిగలేదు. రైతుల సమస్యలను ఆలకించలేదు. పొలాలకు పక్కన ఏర్పాటు చేసిన వేదిక పైనుంచి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.

సభ ప్రాంతంలో అడుగడుగునా బ్యారికేడ్లు, ఎటు చూసినా పోలీసులే. ఈ సభకు వెళ్లేవారిపై అలవిమాలిన ఆంక్షలు విధించారు. ఎంపిక చేసిన రైతులకే ప్రవేశం కల్పించారు. వారిలోని కొందరు మహిళలు సీఎంను నవ్వుతూ పలకరించారు. ఆయనా వారితో ముచ్చటించారు. 'మీ ప్రాంతంలో వరద వచ్చిందా' అనే సీఎం ప్రశ్నకు, 'వచ్చింద'ని, 'వంట నష్టం నవోదైందా? అధికారులు ఆదుకున్నారా' అని అడగ్గానే 'అంతా బావుంది. నెల రోజులకు సరిపడా వస్తువులు ముట్టాయి' అని ఆ మహిళలు ప్రశంసించారు. వారిలో పంటలు కోల్పోయిన బాధ కనిపించలేదు. సీఎం వారి తలలు పట్టుకుని ఆశీర్వదించారు. ఇదంతా చూస్తుంటే ముందే తర్ఫీదు ఇచ్చి వారితో మాట్లాడించినట్లు ఎవరికైనా అర్థమవుతుంది. ఇప్పుడే కాదు నాలుగేళ్ల నుంచి ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన ప్రతిసారి అధికారిక యంత్రాంగం చేస్తున్న తంతే ఇది. గోడు వెళ్లబోసుకుందామని వచ్చిన తుపాను బాధిత రైతులకు నిరాశే మిగిలింది. రైతుల పరామర్శలో ముఖ్యమంత్రి ప్రతిపక్షాలను విమర్శిస్తూ రాజకీయ ప్రసంగాలు చేశారు.

ఒకపక్క నీరందక పంటలు ఎండిపోతే, మరోవైపు తుపాను వచ్చి మిగిలిన పంటను ఊడ్చుకుపోవడంతో రైతాంగం తీవ్ర ఆర్థిక భారంతో కుంగిపోయింది. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ వ్యవసాయాన్ని చిన్నచూపు చూస్తోంది. డ్రైన్లలో పూడికలు తీయరు. కొత్త ప్రాజెక్టులు నిర్మించరు. నీటి వనరులకు ప్రోత్సాహం లేదు. పండిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు. రైతుల నుంచి కొన్న ధాన్యానికి సకాలంలో డబ్బులివ్వరు. ధాన్యం నిల్వచేసే గోతాల పంపిణీలో అవినీతి ఆరోపణలు. విత్తనాలు, ఎరువులు బ్లాక్ మార్కెట్‌లో లభిస్తున్నాయి. నకిలీ విత్తనాలపై అదుపు లేదు.

అపార పంటనష్టం

మిచౌంగ్ తుపాను అపారమైన పంట నష్టాన్ని మిగిల్చింది. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి జిల్లా వరకు ఎక్కడ చూసినా లక్షల ఎకరాల్లో కోతకొచ్చిన పంటలు నీటమునిగాయి. ఉద్యాన పంటలు నేల కొరిగాయి. అత్యధికశాతం రైతులకు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. తుపాను తీరం దాటి రోజులు గడుస్తోన్నా వరద తగ్గలేదు. వరి, మిరప, శనగ, కంది, మినుము, పొగాకు తదితర పైర్లు నీటిలో నానుతున్నాయి. ధాన్యంలో మొలకలు వస్తున్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో పొగాకు పంటకూ తీరని నష్టం వాటిల్లింది. కొన్నిచోట్ల నేల కరిచాయి. కృష్ణా, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో శనగ, కంది, మినుము పంటలు నీటిలో తేలుతున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల ఎకరాల్లో పంట నష్టం ఉంటుందని నిపుణుల అంచనా. ఇందులో వరి సుమారు 12 లక్షల ఎకరాలు, మిరప 2.5 లక్షల ఎకరాలు, శనగ, కంది, మినుము 5.50 లక్షల ఎకరాల వరకు ఉంటాయి. ఎకరాకు సగటున రూ. 20 వేల లెక్కన చూసినా.. పంటనష్టం రూ. 4 వేల కోట్ల పైనే ఉంటుంది. పండ్లు, పూలతోటలు సుమారు 2.50 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్నాయంటున్నారు. అరటి, బొప్పాయి తోటలకు తీరని నష్టం వాటిల్లింది. ఎకరాకు రూ. 50 వేల చొప్పున నష్టం రూ. 1,250 కోట్ల వరకు ఉంటుంది. తడిసిన ధాన్యంతో నష్టపోయిన మొత్తాన్ని కూడా కలిపితే.. ఇది రూ. 10 వేల కోట్లకు పైగా చేరుతుందని అంచనా. పంటలు దెబ్బతిన్న వారిలో 80% మంది రైతులకు పెట్టుబడిలో పైసా కూడా చేతికొచ్చే పరిస్థితి లేదు. కోత కోయించడం కంటే ట్రాక్టర్లతో దమ్ము తొక్కించేయడమే మేలని వరి రైతులు ఆలోచిస్తున్నారంటే.. రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది. ప్రభుత్వం పంట నష్ట తీవ్రతను అంచనా వేయడంలో విఫలమైంది. కేవలం 1.40 లక్షల హెక్టార్లలో మాత్రమే పంట నష్టం జరిగినట్లు ప్రకటించడాన్ని విపక్షాలు తప్పుపడుతున్నాయి. అతి భారీ వర్షాలు, తీవ్ర గాలులతో అన్ని జిల్లాల్లోనూ నష్టం జరుగుతుందని వాతావరణశాఖ హెచ్చరించినా పట్టించుకోలేదు. తుపాను హెచ్చరికలు మొదలైన నాటి నుంచి.. 8 జిల్లాల్లోనే ప్రభావ మంటూ.. వాటిపైనే దృష్టి పెట్టింది. మిగిలిన జిల్లాల్లోనూ పంట నష్టం తీవ్రంగా ఉందని.. అక్కడి రైతులు కుదేలయ్యారని గుర్తించడం లేదు. తుపాను తీరం దాటే ముందురోజు కూడా ముఖ్యమంత్రి 8 జిల్లాల కలెక్టర్లు, అధికారులతోనే సమీక్షించారు. ప్రత్యేకాధికారులను కూడా ఈ జిల్లాలకే నియమించారు.

పంట పోయింది.. అప్పులు మిగిలాయి

మిరప, పొగాకు, పసుపు రైతులు ఎకరాకు రూ. లక్షకు పైగా పెట్టుబడి పెట్టారు. వరి రైతులు ఎకరాకు రూ. 40 వేలకు పైనే ఖర్చు చేశారు. శనగ, మినుము, కంది రైతులకూ ఎకరాకు రూ. 25 వేలకు పైగానే ఖర్చయింది. సగటున రెండున్నర ఎకరాల రైతుకు రూ. లక్ష వరకు నష్టం. ఖరీఫ్ ఆరంభం నుంచి అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులు.. వారం, పది రోజుల్లో పంటలు చేతి కొస్తాయనే ఆశల్లో ఉన్నారు. తుపాను ధాటికి అవన్నీ నీటిపాలయ్యాయి. తెచ్చిన అప్పులు తీర్చే పరిస్థితి లేదు. మళ్లీ పంట వేయాలన్నా.. తీసుకున్న అప్పు సంగతేంటని అడుగుతారనే ఆవేదన రైతాంగంలో వ్యక్తమవుతోంది.

గాడి తప్పన సాగు

వైసీపీ పాలనలో సాగు గాడి తప్పింది. రైతులు కాలాన్ని బట్టి సాగుచేసే విధానాన్ని వదిలేశారు. నీరు ఇచ్చినప్పుడే సాగు చేయాలి. సార్వాలో సమయం

టీఎన్.భూషణ్

నూ రాజకీయ మర్మం



వేదికపై నుంచి పంటనష్టా పరిశీలిస్తున్న సీఎం

కంటే నెల, రెండు నెలలు ఆలస్యంగా ప్రారంభిస్తున్నారు. ఆ పంట మాసూళ్లు ఆలస్యమై దాళ్వాపై దాని ప్రభావం పడుతోంది. ఇది దిగుబడి తగ్గడానికి దోహదపడుతోంది. ఈ క్రమంలో వచ్చే తుపాన్లు, వరదలకు రైతు మునిగిపోతున్నాడు. ఇదీ గడిచిన మూడేళ్లుగా సాగుతున్న తీరు. వాస్తవానికి సార్వా నారుమడులు జూన్ 15 నుంచి, నాట్లు జూలై 15 నుంచి వేయాలి. మాసూళ్లు నవంబరు నెలాఖరుకు పూర్తికావాలి. డిసెంబరు మొదటి వారంలో దాళ్వా నారుమడులు వేసి, నెలాఖరున నాట్లు పడాలి. మార్చి నెలాఖరుకు పంట మాసూళ్లు జరగాలి. కాని, గడిచిన మూడేళ్లుగా జూలై రెండో వారం నుంచి నెలాఖరు వరకు సార్వా నారుమడులు, ఆగస్టు నుంచి సెప్టెంబరు మొదటి వారం వరకు నాట్లు ప్రక్రియ జరుగుతోంది. సార్వా మాసూళ్లు డిసెంబరులోనే సాగుతోంది. దాళ్వా నారుమడులు డిసెంబర్ చివరి వారం, జనవరి మొదటి వారం పడతాయి. నాట్లు జనవరి చివరి వారం ఫిబ్రవరి మొదటి వారంలో వేస్తే పంట మాసుళ్లు ఏప్రిల్ చివరి వారం, లేదా మే నెలలో జరుగుతాయి. ఈ సాగు వేళలు గాడి తప్ప డంతో రైతులు నిలువునా నష్టపోతున్నారు.

రైతుకు ఆశించిన స్థాయిలో ప్రభుత్వం నుంచి సహకారం లభించడం లేదు. యాంత్రిక పనిముట్లపై సబ్సిడీ నిలిపివేశారు. కాలువల ఆధునికీకరణ ఊసే లేదు. పంట నీరు సక్రమంగా రాదు. మురుగునీరు బయటకు వెళ్ళదు. ప్రజా ప్రతినిధుల మాట అధికారుల వద్ద చెల్లడం లేదు. పనులు చేసేందుకు నిధులు రావు. ముందస్తుగా చేద్దామన్నా.. తర్వాత వస్తాయో రావోననే భయం అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల్లో సైతం నెలకొంది. దీంతో ఎవరికి వారు మనకెందుకులే అన్నట్లు వదిలేస్తున్నారు.

అడ్డంకిగా తేమశాతం నిబంధనలు

ఇక సార్వా కోతలు ప్రారంభమైనా ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడం, తేమ శాతం నిబంధనలు కొంత అడ్డంకిగా మారడంతో కోసిన ధాన్యాన్ని అమ్మడానికి ఆలస్యమైందని, ఈ లోగా తుపాన్ వచ్చి పంటలను దెబ్బతీసిందని రైతులు చెబుతున్నారు. తేమశాతం నిబంధనలు తుఫాన్ వచ్చిన తర్వాత కాకుండా ముందుగా సడలిస్తే ధాన్యం తడిసిపోయే పరిస్థితులు ఉండేవి కావని రైతులు చెబుతున్నారు. ఆర్బీకే కేంద్రానికి ధాన్యం శాంపిల్‌ను తీసుకెళ్తే తేమ 17 శాతం ఉందని, ఇది రైస్‌మిల్లుకు వెళ్లేసరికి కొంత పెరుగుతుందని, కనుక ధాన్యాన్ని ఆరబెట్టి మరో రెండు శాతం తక్కువగా, అంటే 15 శాతం వచ్చాక తీసుకురమ్మని చెప్పడంతో రైతులు ధాన్యాన్ని అమ్మలేకపోయారు. ఈ లోగా వచ్చిన తుఫాన్‌కు మొత్తం ధాన్యం తడిసి పోవడంతో పూర్తిగా పంట నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

అయితే, ఇప్పుడు తేమ శాతంతో నిమిత్తం లేకుండా ఆఫ్‌లైన్ ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. ఇది తుఫాన్ హెచ్చరికలు విడుదలయినప్పుడే చేసి ఉంటే తమ ధాన్యం అమ్మకం జరిగి ఉండేదని రైతులు వాపోయారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రైతులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ముందస్తు చర్యలు చేపట్టలేదు. ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితులను తట్టుకుని పండించిన పంట కోసిన తర్వాత కొనుగోలు ఆలస్యం చేయడం వల్ల రైతులు నష్టపోయారు. టార్పాలిన్స్‌ను సైతం ప్రభుత్వం అందించలేక పోయింది. తేమ శాతం పేరుతో ఇబ్బందులు పెడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. పంట నష్టాలను నమోదు చేసి పరిహారం అందించి అన్నదాతలను ఆదుకోవాలి.

పంటల బీమా

ఉచిత పంటల బీమా అమలు చేస్తున్నామంటూ ఊదరగొడుతున్న సర్కార్.. ప్రీమియం భారమవుతుందనే కారణంగా లక్షలాది రైతులకు అన్యాయం చేస్తోంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలోని పంట కోత అనంతర నష్టానికి పరిహారం పొందే అవకాశాన్ని పక్కన పెట్టేసింది. కేవలం దిగుబడి అంచనా ప్రకారమే బీమా అమలు చేస్తోంది. దీనివల్ల విపత్తు సమయాల్లో కోసిన పంట దెబ్బతిని, తీవ్రంగా నష్టపోయే రైతులకు ఎలాంటి సాయమూ అందడంలేదు. పీఎంఎఫ్‌బీవై మార్గదర్శకాల ప్రకారం విత్తనం మొలకెత్తిన తర్వాత పంట పండకపోతే(సోయింగ్ ఫెయిల్) పరిహారం రైతుకు అందాలి. పైరు వేశాక మధ్యలో విపత్తులకు పంట దెబ్బతింటే వెంటనే పరిహారాన్ని బీమా కంపెనీలు విడుదల చేయాలి. దీంతోపాటు పంట కోశాక ఏదైనా విపత్తుకు దెబ్బతింటే.. రైతుకు పరిహారం ఇచ్చే వెసులుబాటు కూడా ఉందని బీమా కంపెనీలు చెప్తున్నాయి. ఈ అవకాశాలను ఇతర రాష్ట్రాలు పొందుతున్నాయి. ఏపీ ప్రభుత్వం మాత్రం పంట కోత అనంతర నష్టానికి బీమానూ పూర్తిగా పక్కన పెట్టేసింది.

2018 నుంచి అమలులో ఉన్న పంట కోత అనంతర నష్టాలను పరిగణలోకి తీసుకుంటే.. పంట కోసి, కల్లాల్లో ఉండగా, వర్షం పడి ఉత్పత్తి కొట్టుకు పోయినా, పాడైపోయినా ప్రతి రైతు దగ్గరకు వెళ్లి, నష్టాన్ని అంచనా వేసి, పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. 2021, 22లో మిర్చి, మొక్కజొన్న పంటలు పంట దశలో కొత్త రకం తెగుళ్లతోనూ, పంట కోశాక అకాలవర్షాలకు దెబ్బతిని, రైతులు రూ.వందల కోట్లు నష్టపోయారు. పంట కోసిన తరువాతి నష్టాలకు బీమా వర్తింపజేసి ఉంటే లక్షలాది రైతులు నష్టపోకుండా ఉండేవారని నిపుణులు చెప్తున్నారు. తుఫాన్ కారణంగా ధాన్యం, పత్తి, ఇతర పంటలతో పాటు ఉద్యాన పంటలు భారీగా దెబ్బతిన్నాయి. వాటిరి బీమా అందించ కుండా, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేస్తుందని చెప్పి, ప్రభుత్వ పెద్దలు మభ్యపెడుతున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



5

సత్ సమాజ స్థాపనకు రామాయణం స్ఫూర్తి

యవనదాస్యంలో మగ్గుతూ హిందూసమాజం నైతికమైన అధఃపతనాన్ని చెందినప్పుడు సంత్ శిరోమణి శ్రీ ఏకనాథ్ వాల్మీకి రామాయణం ఆధారంగానే భావార్థ రామాయణాన్ని ప్రజల భాషలో రచించారు. పతనం చెందుతూన్న సమాజం దశను మార్చడానికీ, ఆత్మ గౌరవయుతమైన జీవనాన్ని నిర్మించడానికి ఆయనకు రామాయణం తప్ప మరో ఉన్నతాదర్శం దొరకలేదు. పథభ్రష్టమైన సమాజ ఉద్ధరణ చేయగలిగిన సాత్విక మార్గాన్ని చూపడానికి గోస్వామి తులసీదాసు ఉత్తర భారతంలో సరిగా ఇట్టి ప్రయత్నమే చేశారు. తులసీదాసు రచించిన రామచరితమానసం వేదస్థాయికి చేరింది. రామచరితమానసమనే పునీతధార సకల కల్మషాలను కడిగివేసింది. దాని పుణ్య ప్రభావం వల్ల జాతీయ భావన నేటి వరకు జీవించగలిగి ఉంది. మహారాష్ట్రంలో సమర్థ రామదాస స్వామి కూడ వాల్మీకి రచన ఆధారంగా ధర్మప్రేమ, జాతీయత, స్వరాజ్య సంస్థాపనలతో కూడిన ఉదాత్తమైన ధ్యేయవాదాన్ని నిర్మించారు. ఏకపత్నీవ్రతుడు, కోదండధారి, కర్తవ్యపాలనలో అత్యుత్తమమైన ఆదర్శానికి ప్రతీకము, అమరవినాశకుడు, ధర్మసంస్థాపకుడు అయిన మర్యాదా పురుషోత్తముడు భగవాన్ రామచంద్రుడు తప్ప అట్టి పతన స్థితిలో ఉన్న జాతీయ జీవనానికి మరో ఆలంబనం ఏది ఉండగలదు?

రాజారామ్, శివాజీలలో శ్రీరాముని ఆదర్శం

కేవలం స్వరాజ్యాన్ని స్థాపించినంత మాత్రాన సమాజం ఆదర్శోన్ముఖం కాజాలదు. తపస్వత్వాన్ని గుర్తించే మహత్తరమైన జీవన దృష్టివల్ల ప్రభావితమైన, సూత్రబద్ధమైన రాష్ట్ర నిర్మాణం ద్వారానే అది సాధ్యమవుతుంది. రామరాజ్య ఆదర్శం రూపంలో అట్టి రాష్ట్రజీవనం ప్రాచీన భారతవర్షంలో నిర్మితమైంది. రామాయణం ఆ జీవనాన్ని చిత్రిస్తోంది. నేటికీ దానిలో ఆ శక్తి ఉన్నది.

రాజ్యంపై హక్కు అన్నగారిది కనుక రాజ్యాన్ని స్వీకరించకుండా అన్నగారి పాదుకలను భక్తితో పూజించిన రాజర్షి భరతుని ఉదాహరణ మహారాష్ట్ర చరిత్రలో తిరిగి ప్రతిబింబించింది. బాల ఛత్రపతిని ఔరంగజేబు ఖైదు చేయగా సింహాసనంపై అతని హక్కును గౌరవించి, అతని తరపున రాజ్యం చేసిన ఛత్రపతి రాజారామ్ ఉదయించారు. స్త్రీలను అందరినీ మాతలుగా భావించిన ప్రభు రామచంద్రుని ఆదర్శం తిరిగి ఛత్రపతి శివాజీలో ప్రకటితమయింది. శత్రుపక్షం మహిళను మంగళ అలంకారాలతో సగౌరవంగా పంపించాడు శివాజీ.

ఇలా రామయణం చేత ప్రభావితమై భారతీయ జీవనం ఉన్నతిని పొందింది. మానవులందరికీ ఒక దీప స్తంభంవలె మార్గదర్శకమయింది. ఈ సామర్థ్యం నిస్సంశయంగా రామాయణంలో నిహితమై ఉంది.

భారత్ నేడు కూడ ప్రపంచానికి మార్గదర్శనం చేయగలదని నేటి మన నాయకులు చెబుతున్నారు. తమ శాస్త్రీయ పరిశోధనల ద్వారా సామర్థ్యాన్ని సంపాదించిన ప్రపంచ దేశాలకు తమ స్త్రీల శీల సంరక్షణలను సైతం చేయలేనిదీ, తన బలహీనతల వల్ల పౌర జీవనం విధ్వంసమై సముద్రమేఖల అయిన తమ మాతృభూమిని పదవీ వ్యామోహానికి అహుతి చేసి భారతజాతి ఏమి ఇవ్వగలుగుతుంది? ఏ విషయంలో దారి చూపించగలుగుతుంది? తమ ఇష్టానిష్టాలపై ప్రపంచ భవిష్యత్తు ఆధారమయ్యేటట్లు చేసిన రష్యా, అమెరికా కొరకు ఇవ్వడానికి భారత్ ప్రాచీనమైన కోశంలో ఎట్టి నిధి నేటికీ సురక్షితంగా ఉంది? భారతీయ జీవనం ఉదాత్తమైన ఆదర్శాలను ప్రకటించే ఈ రామాయణమే ఆ నిధి.

– బాలశాస్త్రి హరదాస్

'జాగృతి' 04.05.1964 సంచిక నుంచి



లోపాలెన్నబోయి భంగపాటు....

గుడిపాటి వెంకటచలం (చలం) ఆశ్రమానికి చేరిన మొదట రోజులలో 'గోరా' (గోపరాజు నారాయణరావు) కూడా అరుణాచలం వచ్చాడు. ఈయన ప్రముఖ నాస్తిక వాది. చలమూ, గోరా ఇద్దరూ ఒకరి ముఖం చూసుకున్నారు. ఇద్దరి ముఖాలూ వెలవెలబోయాయి. గోరా శ్రీ రమణ మహర్షిని పరీక్షించే ఉద్దేశంతో అరుణాచలం చేరుకొన్నాడట. కానీ ఆయనకు రమణ భగవానుడి ఆశ్రమంలో ఏ లోపమూ కన్పించకపోవడంతో శ్రీ రమణాశ్రమం నుంచి వెంటనే నిష్క్రమించాడు.

మలయాళ ప్రాంతం నుంచి ఒకసారి వేద విద్వాంసులొకరు భగవాన్ శ్రీ రమణుల సన్నిధికి వచ్చారు. ఆ పండితుడు భగవన్ సన్నిధిలో శుక్ల యజుర్వేదం పఠించారు. ఆ ప్రాంతంలో అంతా కృష్ణ యజుర్వేదం మాత్రమే చలామణి అవుతుంది. శ్రీ భగవాన్ రమణులు ఆ వేద విద్వాంసుడితో 'ద్రావిడవేదం మీరెప్పుడైనా పఠించారా? అని ప్రశ్నించారు. 'నేను ఆ పేరే వినలేదు కదా?' అని

'స్మృతి' ఉన్నంత వరకూ 'మృతి' లేదు.

5

గంగ మానవ రూపంలో శాంతనుని భార్యగా ఉండినా ఆమెకు దేవతా స్మృతి పోలేదు. ఆమెది పరాధీనజన్మకాదు. 'స్మృతి' ఉన్నంత వరకూ 'మృతి' లేదు. 'స్మృతి' పోవడమే మృతి.

భీష్ముడు 36 ఏళ్లవాడై తిరిగి వచ్చేవరకూ, మళ్లీ నాలుగేళ్లు జరిగే వరకూ శాంతనుడు మళ్లీ పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచర్య దీక్ష వహిస్తాడు. ఆ తర్వాత ఒక రోజు శాంతనుడు దాశరాజు కూతురు సత్యవతి (మత్స్యకారిణి)ని చూస్తాడు. ఆమెను వివాహం చేసుకోవాలని భావిస్తాడు. దాశరాజు మత్స్యకారుడు. ఒక చేప కడుపులో ఉన్న పాపను పెంచుకుంటాడు. ఆమె సత్యవతి. ఈయన కుమార్తెకు జన్మించిన పుత్రుడిని శాంతనుడు తన తర్వాత రాజుగా ప్రకటించినట్లయితేనే ఆమెను శాంతనునికిచ్చి పెళ్లి చేయగలవని దాశరాజు స్పష్టం చేస్తాడు. గంగ పుత్రుడు తన తర్వాత రాజు అవుతాడని, అందువల్ల సత్యవతి కుమారునికి రాజ్యం కట్టబెట్టి అధర్మానికి ఒడిగట్టబోనని శాంతనుడు స్పష్టం చేస్తాడు. కామం కంటే ధర్మం ముఖ్యమని ఆయన స్పష్టం చేస్తాడు.

ఈ సంగతి తెలుసుకున్న దేవవ్రతుడు తండ్రికి పెళ్లి చేయడానికి పెళ్లి సన్నద్ధమవుతాడు. తనకు రాజ్యాధికారం అక్కడ లేదని సత్యవతికి జన్మించే పుత్రుడే రాజు కాగలడని దాశరాజుకు హామీ ఇస్తాడు. తన అనంతరం తన వారసులు రాజ్యం కోరే భయం లేకుండా తాను ఆజీవన బ్రహ్మచర్య దీక్ష వహిస్తానని, పుత్రుడు లేకపోయినా తనకు అక్షయమైన దివ్యలోకాలు ప్రాప్తం కాగలవని దేవవ్రతుడు ప్రతిజ్ఞ చేస్తాడు. దాశరాజుకు హామీ ఇస్తాడు.

"అద్య ప్రభృతిమే దాశ బ్రహ్మ చర్యం భవిష్యతి,
అపుత్రస్యాపిమే లోకా: భవిష్యంతి అక్షయా దివి"

ఇది కుటుంబం కోసం వ్యక్తి చేసిన తీవ్రమైన (భీష్మమైన) త్యాగం, ప్రతిజ్ఞ అందువల్ల దేవవ్రతుడు భీష్ముడుగా గణనకెక్కాడు.

దాశరాజు ఇంటి నుండి సత్యవతిని తోడుకొని వచ్చి తండ్రికిచ్చి వివాహం చేస్తాడు భీష్ముడు. సత్యవతికి చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడు అన్న ఇద్దరు కుమారులు. వీళ్ళిద్దరకి యుక్త వయసు రాక పూర్వమే శాంతనుడు మరణిస్తాడు. అందువల్ల శాంతనవుడే తమ్ముళ్లకు సంరక్షకుడౌతాడు. చిత్రాంగదుడు ఒక గంధర్వునితో యుద్ధం చేసి అకాల మరణం పాలవుతాడు.

భీష్ముడు విచిత్ర వీర్యుని రాజును చేసి, అతనికి కాశీరాజు కూతుళ్లు అంబిక, అంబాలికలను తెచ్చి పెళ్లి చేస్తాడు. కేవలం "నేను, నా సుఖం" అని కాక "మేము మా హితం" అన్న భావన భారతీయ జీవనవిధానంలో భాగం. మహాభారతకథలు ఈ సత్యాన్ని పదే పదే ప్రతిష్ఠించాయి. పరమ మంత్రమైన గాయత్రీ మంత్రంలో ఈ సమష్టి హిత చింతనే ఉంది.

"మా బుద్ధులను ప్రవర్తింప చేసే దేవుడైన సవిత తేజస్సును ధ్యానం చేస్తున్నాము" అన్న గాయత్రీ మంత్రాన్ని ఏ వ్యక్తి జపించినా "మా" అన్న సమష్టి హితం కోసమే. నః(మా) ధీమహి (ధ్యానం చేస్తున్నాము) అన్న సమష్టి తత్వం భారతీయ ధర్మమార్గం. కొన్ని విదేశీయ మతాలలో వలె "ఎవడిది వాడికీ" అన్న సంకుచిత అతార్కిక పద్ధతికి భారతీయ మతాలలో చోటు లేదు. వైదిక రుషులు ప్రతిపాదించిన ప్రార్థనలు, పూజలు, యజ్ఞ యాగాలు సమాజ సమష్టికి మేలు చేసేవే కానీ కేవలం ఒక వ్యక్తికి కాదు..

మహాభారత కాలంలో అంతకు పూర్వమూ కూడా భారతీయులకు ప్రపంచంలోని అన్ని ప్రాంతాల గురించి తెలుసు. పాండురాజు భార్య మాద్రి మద్రదేశపు రాజు శల్యుని చెల్లెలు. మద్రదేశం నేటి ఈజిప్ట్. పిరమిడ్ పరమీధ శబ్దం నుంచి వచ్చినది. పిరమిడ్ మేరు శ్రీచక్రానికి ప్రతీక.

ప్రపంచంలోని అన్ని సంస్కృతులూ వైదిక సంస్కృతి రూపాంతరాలే. జంబూద్వీపం అంటే మొత్తం భూగోళం., మిగిలిన ఆరు ద్వీపాలు అంతరిక్షంలో ఉన్న ఇతర గ్రహాలు. వేదం అంతరిక్షాన్ని మహాసముద్రంగా అభి వర్ణించింది. అంతరిక్ష సముద్రంలోనే భూగోళం (జంబూద్వీపం) ఇతర ద్వీపాలు ఉన్నాయి. 'అస్మిన్ మహతీ అర్ణవే అంతరిక్షే బవా అదిః'

స్థావర (చెట్లు) జంగమ(జంతువులు) ప్రాంతాలన్నింటికీ సూర్యుడు ఆత్మ అన్న వైజ్ఞానిక సత్యాన్ని తొలిసారిగా భారతీయులే అవిష్కరించారు."సూర్య అమ్మ జగతః తస్థువు చ" అని వేదం ఉద్ఘోషించింది.

– తెలకపల్లె విశ్వనాథశర్మ
'జాగృతి' 07.01.2002' సంచిక నుంచి

అక్కిరాజు రమాపతిరావు

అ వేద విద్వాంసుడు విస్మితుడైనాడు. 'మా సుందరేశయ్యర్ చదువుతాడు వినండి' అని భగవాన్ ముసిముసిగా నవ్వుతూ అన్నారు. శ్రీ సుందరేశయ్యర్ వేదస్వరాలు సమకూర్చి గాన ఫణితలో దానిని విన్పించారు. మలయాళ ప్రాంతం నుంచి వచ్చినా ఆ వేద విద్వాంసుడు చాలా ఆహ్లాదించాడు. మువ్వురు వనితలు శ్రీ రమణ భగవాన్‌ను వారి అరుణాశ్రమంలో దర్శించే నిమిత్తం ఆశ్రమానికి వచ్చారు. 'నేను గిరి ప్రదక్షిణం చేయగలనా' అని ఎంతో ఆర్తితో ఆమె సందేహం వెలిబుచ్చగా రమణ భగవాన్ ఆమెవైపు కొన్ని క్షణాల పాటు పరీక్షగా పరిశీలనగా చూసి, నెమ్మదిగా అరుణగిరి ప్రదక్షిణం అభినయంతో ముఖాభినయంతో చూపించారు. ఎందుకైనా మంచిదని వారు తమతో ఒక చిన్నకారు కూడా తీసుకొనిపోయారు.

ఆ మువ్వురూ స్త్రీలు భగవాన్ అనుగ్రహంతో గిరి ప్రదక్షణం పూర్తి చేసుకొని రమణ భగవాన్ సన్నిధికి చేరుకున్నారు. ఆ స్థూల కాయురాలు కృతజ్ఞతను వెల్లడిస్తూ 'నేను గిరిప్రదక్షిణం సఫలంగా నిర్వహించుకోగలిగాను. తక్కిన నా నేస్తురాండ్రిద్దరూ అరుణగిరి ప్రదక్షిణం చేయలేకపోయినారు. మధ్యలో మేము వెంట తీసుకొనిపోయిన కారు ఎక్కారు' అని భగవాన్‌తో తన మురిపాన్ని ఆహ్లాదకరంగా నివేదించుకొన్నది. కొంతకాలానికి ఆ స్థూల కాయురాలు చాలా అందంగా రోజులా తయారైంది. ★

వివేకానంద సూక్తిశతి

They alone live who live for others,
the rest are more dead than alive.

తనదు పొట్టకొరకు తానుబతుకు వాడు
బతికియున్నగూడ ఫలము సున్న
పరులకొరకు బతుక పరమార్థమున్నది
వినుడి స్వామి సద్వివేక వాణి !!

బండిరాజుల శంకర్

గంగాభట్ వారసునితో అయోధ్య ఆలయ ప్రతిష్ట

విశ్వేశ్వర భట్ లేదా గంగా భట్–శివాజీ మహరాజ్ చరిత్రలో కొద్ది పరిచయం ఉన్నా ఈ పేరు గుర్తుకు వస్తుంది. ఆయనకు పట్టాభిషేకం (1674) చేయించిన వేద పండితుడు గంగా (గాగా) భట్. శివాజీ మొగల్ పాలనాయుగంలో నిర్మించిన హిందూ సామ్రాజ్యానికి పట్టాభిషిక్తుడయ్యాడు. అందుకే దానిని హిందూ సామ్రాజ్యదినోత్సవంగా గుర్తుంచుకుంటాం. జనవరి 22, 2024న అయోధ్యలో జరగనున్న రామాలయ ప్రతిష్ట కార్యక్రమంలో (పౌష్య శుక్ల ద్వాదశి, విక్రమ సంవత్సరం 2080) గంగా భట్ పేరును మరొకసారి దేశ ప్రజానీకం గుర్తు చేసుకోబోతున్నది. కారణం–ఆ రోజు అక్కడ జరిగే వైదిక క్రతువులో కీలకపాత్ర పోషిస్తున్న పండిత లక్ష్మీకాంత్ మధురానాథ్ దీక్షిత్. ఈయన గంగా భట్ వంశీకుడు. పండిత దీక్షిత్ నాయకత్వంలో 121 మంది వేద పండితులు జనవరి 16 నుంచి అయోధ్యలో జరిగే ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహిస్తారు. అందులో 40 మంది కాశీ పండితులు. మిగిలిన వారు దేశం నలుమూలలా వివిధ వేద పాఠశాలల నుంచి వస్తారు. ఆ కార్యక్రమాలు ఏడురోజులు నిర్వహిస్తారు. అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో విధులు నిర్వహించే మహదవకాశం నాకు వచ్చిందంటే కాశీకి చెందిన ఎందరో మహనీయులు, రుషులు, పండితుల ఆశీర్వాద ఫలమేనని దీక్షిత్ అన్నారు. శ్రీరాముని దయతో నా విధులను నిర్వహిస్తానని అన్నారు. పండిత దీక్షిత్ పూర్వికులది మహారాష్ట్రలోని జిపూర్ గ్రామం. శివాజీ కాలానికి ఎంతో ముందే వీరి కుటుంబం సనాతన ధర్మాన్ని అధ్యయనం చేయడం కోసం కాశీకి తరలి వచ్చింది. అప్పటి నుంచి ఆ కుటుంబం అదే పనిలో ఉంది. కొత్త విగ్రహాలను జనవరి 21న సంప్రోక్షించడంతో పండిత దీక్షిత్ బాధ్యతలు పూర్తి అవుతాయి. ఆ సంప్రోక్షణకు ఉపయోగించేందుకు భారతదేశంలోని 114 పుణ్యక్షేత్రాలు, పుణ్యనదుల నుంచి నీటిని తీసుకువస్తారు. జనవరి 22వ తేద మధ్యాహ్నం ప్రతిష్ట జరుగుతుంది.

మేము సైతం అంటున్న తృణమూల్ నేతలు

జాగరణ్.కామ్ ఇటీవల ఒక వార్తను వెలువరించింది. అయోధ్య రామాలయం ప్రతిష్ట కార్యక్రమం గురించి చర్చించడానికి ఇటీవలనే పశ్చిమ బెంగాల్‌లోని పూర్బా మేదినీపూర్‌లో ఆర్ఎస్ఎస్ ఒక సమావేశం ఏర్పాటు చేసింది. దానికి బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు. ఇందులో వింతేమీ లేదు. కానీ ఈ సమావేశానికి తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కూడా కొందరు వచ్చారు. టీఎంసీ పంచాయతీ కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ జనా, మరొక నాయకుడు వికాస్ సాహు ఆర్ఎస్ఎస్ సమావేశంలో పాల్గొన్నారు. అయితే కొద్దిసేపే ఉన్నారు. మా పార్టీ నాయకులు ఆర్ఎస్ఎస్ సమావేశానికి హాజరైన సంగతి తమ దృష్టికి రాలేదని రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. కానీ తాము రామభక్తులు ఎవరైనా ఈ సమావేశానికి హాజరై, అయోధ్యలో ఏర్పాట్లు, బెంగాల్ నుంచి అయోధ్యకు ప్రయాణం వంటి విషయాలను మాట్లాడవచ్చునని చెప్పామని ఆర్ఎస్ఎస్ నాయకులు చెబుతున్నారు.

ఇంటింటికి అయోధ్య

అక్షింతలు హిందువులకు పరమ పవిత్రమైనవి. పూజలో ఉపయోగించిన అక్షింతలను భక్తులంతా నెత్తిన చల్లుకుని ఎంతో పవిత్రత, భద్రత, దైవానుగ్రహం పొందినట్లు భావిస్తారు. అవే అక్షింతలు అయోధ్య నుంచి వస్తే వాటికి ఉండే ప్రాధాన్యం చెప్పేదేముంది? ఐదు శతాబ్దాలుగా యావత్ హిందూ సమాజం తమ ఆరాధ్య దైవం, మర్యాదా పురుషోత్తముడు శ్రీరామునికి ఆయన జన్మభూమిలో భవ్య మందిర పునర్నిర్మాణం కోసం ఉద్యమించింది. హిందువులు ఎన్నో కష్టనష్టాల కోర్చారు. ప్రాణాలర్పించారు. భారత అత్యున్నత న్యాయస్థానం

రాముడికి సింధీ సమాజం 'అజ్రక్' సమర్పణ

పాకిస్తాన్‌లో ఉంటున్న సింధీలు అయోధ్య రాముడికి 'అజ్రక్' (శాలువ)ను సమర్పించుకున్నారు. ఇటీవల అయోధ్యలో ఈ సమర్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాకిస్తాన్‌లోని షక్కర్ నగర సమీపంలోని తెహసిల్ పనో అకీల్‌లో తయారైన ఈ అజ్రక్‌ను శివాలే కుటుంబానికి చెందిన మహంత్ గణేశ్‌దాస్‌కు ఇటీవలనే అయోధ్యకు వచ్చిన సాయిహర్ష్ లాల్ అందచేశారు. ఆ సందర్భంగా డాక్టర్ స్వామి గంగాదాస్ ఉదాసిన్, సాధ్వి సుశీల్‌దేవి కూడా హరిద్వార్ నుంచి అయోధ్య వచ్చారు. జై శ్రీరామ్, జై సాఖిబాబా, జైఝూలేలాల్ వంటి నినాదాల మధ్య అజ్రక్ సమర్పణ కార్యక్రమం జరిగింది. సింధు నుంచి అజ్రక్ రావడం అంటే సనాతన ధర్మం విస్తృతి ఎంతటిదో అర్థమవుతుందని డాక్టర్ గంగాదాస్ అన్నారు.

రామాయణ అంశాలపై పోటీలు

అయోధ్య ఆలయ ప్రతిష్ట సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు రకరకాల పోటీలు నిర్వహిస్తున్నది. చిత్రలేఖనం, శిల్పం, దుస్తుల తయారీ, వ్యాస రచన, పాటల పోటీలు వంటివి ఇందులో ఉన్నాయి. ఇవన్నీ కూడా రామాయణ గాథకు చెందినవే అయి ఉంటాయి. కొత్త తరాల వారికి భారతీయ ఆధ్యాత్మిక వైవిధ్యం గురించి తెలియచేయడమే ఈ పోటీల ఉద్దేశం. ఈ పోటీలలో ఉత్తమమైనవిగా ఎంపికైన వాటిని అయోధ్యలో ప్రదర్శనకు పెడతారు. ఈ పోటీలు, ప్రదర్శనలలో జాతీయ అంతర్జాతీయ కళాకారుల భాగస్వామ్యం కూడా ఉంటుంది. లక్నో కేంద్రంగా పనిచేసే రాష్ట్ర లలిత కళా అకాడమి సారథ్యంలో వీరంతా పాల్గొంటారు. ప్రతిష్ట వేళ జరిగే ఈ కార్యక్రమం కోసం సాంస్కృతిక శాఖ రూ. 100 కోట్లు కేటాయించింది. ఇందులో ఆరున్నర కోట్లు శిల్పం, చిత్రలేఖనం, ఇతర పోటీలకు వినియోగిస్తారు.

అక్షింతలు

తీర్పుతో ఎట్టకేలకు మందిర నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆ భవ్య రామమందిరంలో వచ్చే జనవరి 22న రామ్‌లల్లా (బాలరాముడు) విగ్రహ ప్రతిష్టాపన మహా ఉత్సవం భవ్యంగా జరగనుంది. ఆ సందర్భంగా ఆ ఉత్సవానికి స్వాగతం పలుకుతూ అయోధ్యలో ఉపయోగించిన అక్షింతలను దేశవ్యాప్తంగా హిందువులందరికీ అందించాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నిర్ణయించింది. నవంబర్ 5న దేశవ్యాప్తంగా రామభక్తులకు అందచేయడానికి ఏర్పాట్లు జరిగాయి. దేశంలోని మొత్తం 44 ప్రాంతాల నుండి ప్రాంత ప్రతినిధులు అక్షింతలు తీసుకోవడానికి అయోధ్యకు హాజరయ్యారు. తెలంగాణ ప్రాంతం నుండి రావినూతల శశిధర్, శ్రీనివాసరావు హాజరయ్యారు. అయోధ్యలో పూజ్య స్వామీజీలు, రుత్విక్కులు పూజించిన అక్షింతలను ప్రత్యేక పాత్రలలో పెట్టి ప్రతినిధులకు అందించారు.

నవంబర్ 6న అక్షింతలు పూజ్య స్వామిజీ శ్రీశ్రీశ్రీ సంగ్రామహారాజు, ఇతర స్వామీజీల ఆధ్వర్యంలో శంషాబాద్ విమానాశ్రయం నుండి భాగ్యనగరానికి చేరాయి. అనంతరం కర్మన్‌ఘాట్ హనుమాన్ మందిర్, తుక్కుగుడా, బాలాపూర్, మీర్‌పేట్, జిల్లెళ్లగూడా మార్గాల గుండా శోభాయాత్ర జరిగింది. ఈ యాత్రలో 500కు పైగా కార్లు, 2000 పైగా హిందువులు పాల్గొని భక్తిప్రపత్తులు చాటుకున్నారు. దారి పొడుగునా రామభక్తులు, మాతృశక్తి, దుర్గావాహిని కార్యకర్తలు మంగళహారతులతో, బోనాలతో, కోలాటాలతో, పూలతో, పూర్ణ కుంభంతో, సన్నాయి మేళాలతో, కాషాయ జెండాలతో స్వాగతం పలికారు.

జనవరి 1 నుంచి 15 వరకు ఈ అక్షింతలతో పాటు భవ్యమందిర చిత్రపటం, కరపత్రం ఇంటింటికీ అందించే ఏర్పాట్లు జరిగాయి. అయోధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం, అనంతరం మందిర దర్శనానికి ఆహ్వానించడానికి దేశవ్యాప్తంగా ప్రతి హృదయాన్ని తట్టి లేపాలని, ప్రతి గ్రామాన్ని రామమయం చేయాలనేదే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం అని తీర్థక్షేత్ర ట్రస్టు తెలియచేసింది. ★

రాజ్యాంగ పదవుల్లో ఉన్న నేతలు హుందాగా వ్యవహరించాలి. నోరు అదుపులో పెట్టుకోవాలి. అలా ఉండలేనప్పుడు అది వారికే కాదు. వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ ప్రతిష్ఠకు కూడా భంగకరంగా మారుతుంది. అంతేకాదు, ఆ సభ్యుడు ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యవస్థకు కూడా ఆ వ్యక్తి మాయని మచ్చగా మిగిలిపోతాడు. డీఎంకే ఎంపీ సెంథిల్ కుమార్ పార్లమెంటులో ఇటీవల చేసిన వ్యాఖ్యలు, తరువాతి పరిణామాలు ఇందుకు రుజువు. కానీ హిందూ వ్యతిరేక వ్యాఖ్యలు ఇక ఆపడం మంచిదన్న సంకేతాలు ఈసారి విపక్షాల నుంచి కూడా రావడం పెద్ద పరిణామం. ఎన్నికల ఫలితాలు చూసి కూడా డీఎంకే వదరుబోతు ఇలా వ్యాఖ్యానించడం చాలామందికి నచ్చలేదు. మూడు రాష్ట్రాలలో గెలిచిన పార్టీని ఈ విధంగా వ్యాఖ్యానించేవాళ్లు ప్రజాస్వామ్య వ్యవస్థలోనే కాదు, నాగరిక ప్రపంచంలో ఉండ డానికి అనర్హులు. ద్రవిడ రాజకీయాలలో కుసంస్కారంతో పాటు, హిందూ వ్యతిరేక పైత్యం కూడా ఎక్కువే.

హద్దులు దాటుతున్న హిందూ వ్యతిరేక పైత్యం

ఇండియా కూటమి భాగస్వామి డీఎంకే వివాదాలను రాజేస్తూ వార్తలకెక్కటం ఇంకా ఆపడం లేదు. సనాతన ధర్మం గురించి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం ఇంకా సద్దుమణగలేదు. మరో ఎంపీ డీఎన్ వి సెంథిల్ కుమార్ తన అనుచిత వ్యాఖ్యలతో మరొకసారి నిప్పు రాజేశారు. దీనిపై బీజేపీ భగ్గుమంటోంది. ఆల్ ఇండియా హిందూ మహాసభ బీజేపీకి మద్దతుగా నిలిచించి. ఎంపీ వ్యాఖ్యలకు నిరసనగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమంతా హెలికాప్టర్ల ద్వారా గోమూత్రం చల్లి శుద్ధి చేయాలని ఆల్ ఇండియా హిందూ మహాసభ ప్రకటించింది.

ఇంతకీ ఎంపీ ఏమన్నారు? లోక్‌సభలో జమ్మూ కశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) బిల్లు, 2023పైన చర్చ సాగుతోంది. అప్పుడే మూడు రాష్ట్రాలలో బీజేపీ గెలుపు సంబరాలు కూడా ఆరంభమైనాయి. దీనిని భరించలేని సెంథిల్‌కుమార్, 'బీజేపీకి ఎన్నికలలో గెలిచే శక్తి హిందీ భాషా ప్రాంతాలలో మాత్రమే ఉంది. మనం సాధారణంగా గోమూత్ర రాష్ట్రాలుగా వాటిని పిలుస్తాం. దక్షిణ భారతదేశంలో ఆ పార్టీ అడుగుపెట్టలేదు. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో ఏం జరిగిందో మీరు చూసే ఉంటారు. మేం అక్కడ బలంగా ఉన్నాం. అక్కడ కాలు మోపుతామని కల కూడా కనలేరు' అని అసందర్భం ప్రలాపం చేశారు.

దీనితో కేంద్ర మంత్రులు, బీజేపీ సభ్యులు ఆందోళనకు దిగారు. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కె.అన్నామలై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించారు. 'డీఎంకే దుష్పరిపాలన వల్ల చెన్నై కుంగిపోతోంది. పార్లమెంటు ప్రతిష్ఠ కూడా దెబ్బ తింటోంది. నార్త్ ఇండియా మిత్రులను పానీపూరీ అమ్మకందారులని, టాయిలెట్ క్లీనర్లను నిందిస్తూ వచ్చారు. ఇప్పుడు డీఎంకె ఎంపీ గోమూత్ర వ్యాఖ్యలకు దిగారు. ఈ వ్యాఖ్యలను తమిళనాడు బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది" అని పేర్కొన్నారు. ఈ వివాదానికి కాంగ్రెస్ దూరంగా ఉండటానికి ప్రయత్నించింది. ఎంపీ కార్తీ చిదంబరం 'ఎక్స్'లోనే స్పందించారు. 'ఈ పదాలను ఉపయోగించటం చాలా దురదృష్టకరం. ఇవన్నీ అనుచితమైనవి. మర్యాదకు భంగం కలిగించేవి (అన్ పార్లమెంటరీ). సెంథిల్ బహిరంగంగా క్షమాపణ చెప్పి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి" అని సూచించారు. 'ఏ ఒక్కరి మనోభావాలను దెబ్బతీయకుండా ఉండేలా చూసుకోవటం ముఖ్యం' అన్నారు కాంగ్రెస్ అధికార ప్రతినిధి పి.ఎల్. పునియా, పేరు చెప్పటానికి ఇష్టపడని దక్షిణాది కాంగ్రెస్ నేత కూడా సెంథిల్ నోటి దురుసును తప్పుపట్టారు. "దేశంలో ఉండే భిన్నత్వాన్ని అంగీకరించటం ముఖ్యం. తరచూ వివాదాస్పదం కావటం అనేది మంచిది కాదు" అని సలహా ఇచ్చారు.

ఆర్జేడీ రాజ్యసభ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ, 'మన సంస్కృతికి, నాగరికతకు భంగకరంగా ఉండే వ్యాఖ్యలు చేయకుండా మనల్ని మనం నియంత్రించుకోవాలి. దీనివల్ల బీజేపీలో మనోభావాలను దెబ్బతినటాన్ని అర్థం చేసుకోగలను. అదే సమయంలో ప్రతిపక్షాలు మొత్తం తీవ్రవాదాన్ని ప్రోత్సహించేవిగా ఉన్నాయని ప్రధాని స్థాయి వ్యక్తులు వ్యాఖ్యానించటాన్ని సహించలేకపోతున్నాను. ఎవరికీ హాని కలిగించని విధానాన్ని అనుసరించటానికి అందరం సమష్టిగా ప్రయత్నిద్దాం' అని వ్యాఖ్యానించారు. సమాజ్ వాదీ పార్టీ ఎంపీ జావేద్ ఆలీఖాన్ మాట్లాడుతూ, 'ఒక ప్రాంతాన్ని వేరు చేసి ఈ రకంగా చూపించటం తగదు' అని వ్యాఖ్యానించారు. 'వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఏ రాజకీయ పార్టీకి చెందిన వారయినా వాటిని అంగీకరించేది లేదు' అన్నారు సీనియర్ జనతాదళ్(యు) నేత కేసీత్యాగి.

సెంథిల్ వ్యాఖ్యలపైన తన సొంత పార్టీ డీఎంకే దిద్దుబాటు చర్యలకు దిగింది. డీఎంకే ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఆర్.ఎస్. భారతి ఒక ప్రకటన చేస్తూ, 'సెంథిల్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు తప్పుగా అర్థం చేసుకునేలా ఉన్నాయని, ఈ విషయం తెలియగానే పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ అలాంటి పదాలు ఉపయోగించినందుకు ఎంపీని మందలించా'రని ప్రకటించారు. పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు, ప్రతి ఒక్కరూ బహిరంగంగా మాట్లాడేటప్పుడు మర్యాదను, గౌరవాన్ని కాపాడుకునేలా వ్యవహరించాలని కోరుతున్నాం అని హెచ్చరికలు చేశారు.

పార్టీ ఆదేశాల మేరకు తన తప్పును అంగీకరించటానికి సెంథిల్ సిద్ధపడ్డారు. 'నేను చేసిన వ్యాఖ్యలు ఎవరి మనోభావాలనయినా గాయపరిచి ఉంటే క్షమించండి. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా. పార్లమెంటు రికార్డుల నుంచి వాటిని తొలగించాలని కోరుతున్నా' అని పేర్కొన్నారు. అంతకు ముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' లోనూ పార్లమెంటులో తన వ్యాఖ్యల పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఒక పోస్ట్ చేశారు. 'నేను కొన్ని మాటలను అసంబద్ధంగా వాడాను. ఇందుకు నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. క్షమించవలసిందిగా కోరుతున్నాను' అని ప్రకటించారు.

మెజారిటీ వర్గం మీద అత్యంత నీచమైన వ్యాఖ్యలు చేసి, తరువాత లాంఛనంగా చెంపలు వాయించుకోవడం ఇక్కడ చాలా పార్టీలకు ఒక అలవాటుగా మారింది. సెంథిల్ క్షమాపణలు చెప్పినా, ఉదయనిధి ఆ పని చేయలేదు. అందుకే బీజేపీ తన విమర్శలను దాడిని తగ్గించలేదు. కాంగ్రెస్‌తో పాటు ఇండియా సంకీర్ణ కూటమిలోని

డాక్టర్ పార్థసారథి చిరువోలు
సీనియర్ జర్నలిస్ట్

సెంథిల్‌కుమార్

పార్టీలన్నీ సనాతన ధర్మాన్ని చెడ్డగా చూపించటానికి ప్రయత్నిస్తున్నాయని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యానించారు. వాళ్ల ఆలోచన అంతా హిందూత్వను, సనాతన ధర్మాన్ని అవమానించటమే. 'ఎన్నికల్లో ఓటమి తర్వాత వాళ్లు (కాంగ్రెస్) నిస్పృహతో నిందలకు దిగుతున్నారు. వాళ్ల ఆలోచన స్పష్టంగా ఉంది. వాళ్లు ఈవీఎంలను తప్పుపడుతున్నారు. ఈ దేశ సంస్కృతికి, గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారు. కొంతమంది 'తుకడే,, తుకడే' గ్యాంగుతో కలిసి దేశాన్ని విచ్ఛిన్నం చేయటానికి ప్రయత్నిస్తున్నారు. దీనిని మేం ఏం మాత్రం సహించం' అన్నారు. సనాతన ధర్మం, హిందువులు, హిందీ మాట్లాడే ప్రజలకు వ్యతిరేకంగా డీఎంకే నేతలు చేస్తున్న వ్యాఖ్యలు కుట్రలో ఒక భాగం' అని వ్యాఖ్యానించారు.

ఆల్ ఇండియా హిందూ మహాసభ బీజేపీకి మద్దతుగా నిలిచింది. స్టాలిన్ వ్యాఖ్యలతో మూడు రాష్ట్రాల్లో విజయం సాధించాం. ఇప్పుడు మరిన్ని రాష్ట్రాలలో గెలుపునకు ఇది బీజాలు వేస్తుందని ఆ సంస్థ నేతలు అభిప్రాయపడ్డారు. ఆల్ ఇండియా హిందూ మహాసభ అధ్యక్షుడు స్వామి చక్రపాణి మహారాజ్ మాట్లాడుతూ 'ప్రపంచానికి ఆవు తల్లిలాంటిది. గోవు, గోమూత్రం అనేవి పూజనీయమైనవి. ఇలాంటి వాటిపైన అనుచితమైన వ్యాఖ్యలు చేసినందుకు సెంథిల్ సిగ్గుపడాలి' అని వ్యాఖ్యానించారు. 'ఈ వ్యాఖ్యలను బట్టి సెంథిల్ డీఎన్ఏ మొగల్స్ నుంచి వచ్చినట్టుగా అర్థం అవుతోంది. ఈ వ్యాఖ్యల వల్ల దేశమంతా హిందూత్వను మేల్కొలుపుతుంది. దేశమంతా కాషాయజెండా రెపరెపలాడుతుంది. గోమూత్రాన్ని వెదచల్లి దేశం మొత్తాన్ని శుద్ధీకరిస్తే అసుర ఆలోచనలన్నీ తొలగి పోతాయి. దేశమంతా విశ్వగురువుగా మారుతుంది' అని తీవ్రంగానే వ్యాఖ్యానించారు.

తెలంగాణ గవర్నర్ తమిళిసై, సెంథిల్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. 'ఈ రోజుల్లో కూడా ఉత్తరాది.. దక్షిణాది విభజన తేవటం దురదృష్టకరం. అందులోనూ తమిళనాడుకు చెందిన ఎంపీ గోమూత్ర రాష్ట్రాలు అంటూ ఉత్తరాదిని విడదీసి చూపటం విచారకరం' అన్నారు. అవి గోమూత్రం రాష్ట్రాలు ఎంత మాత్రం కావు. గోముద్ర ఉన్న రాష్ట్రాలు అని అభిప్రాయపడ్డారు.

సెంథిల్‌కుమార్ వృత్తిరీత్యా రేడియాలజిస్టు. 2019 ఎన్నికల్లో ధర్మపురి లోక్‌సభస్థానం నుంచి తొలిసారి ఎన్నికయ్యారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటారు. ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో ఉండటానికి ప్రయత్నిస్తారు. జులై 2022లో, ధర్మపురి జిల్లాలో ఒక రోడ్డు ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో ఒక ప్రభుత్వ అధికారిపైన ఆయన విరుచుకుపడటం వివాదాస్పదమైంది. 'ప్రభుత్వ కార్యక్రమాలను ఈ రీతిగా నిర్వహించడానికి అనుమతి లేదన్న విషయం మీకు తెలియదా? మిగతా మతవిశ్వాసాల మాటేమిటి? క్రిస్టియన్లు, ముస్లింలు, ద్రవిడ కజగం, ఇతర మతాల వారి సంగతేమిటి? క్రిస్టియన్ ఫాదర్‌ని, మసీదు ఇమామ్‌ను కూడా పిలవండి' అంటూ హడావిడి చేసిన ఘనుడు ఇతడే. ఆ ఏర్పాట్లన్నింటినీ వెంటనే తొలగించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి కార్యక్రమాలకు తనను ఆహ్వానించ వద్దని కూడా ఆయన వీరంగం వేశారు. ఎందుకంటే 'ఇది ద్రవిడ పాలన'. ఇదంతా రాజకీయంగా ఫోకస్ కావటానికి సెంథిల్ చేసిన మోళీగా రాజకీయ పరిశీలకులు ఆనాడే భావించారు. డీఎంకే నేతలు కూడా భిన్నంగా స్పందించారు. 'సిద్ధాంతపరంగా చూస్తే ఏ ప్రభుత్వ కార్యక్రమం కూడా మతపరమైన కార్యక్రమంలా సాగకూడదనే విషయంతో నేను ఏకీభవిస్తాను. గానీ, సోషల్ మీడియాలో రాజకీయం చేయాలనుకున్న ఎంపీ ఎత్తుగడను మాత్రం నేను సమర్థించను' అని ఒక నేత వ్యాఖ్యానించారు.

నిజానికి డీఎంకే నాయకులది అక్కడ ద్విపాత్రాభినయం. బయట నాస్తికులు. హిందూ వ్యతిరేకులు. కానీ హిందుత్వ రాజకీయాలను వ్యతిరేకించేవారు కూడా బీజేపీ వారితో పాటే దేవాలయాలను సందర్శించటం, పూజలు చేయటం మామూలే. ఇది అందరికీ తెలుసు. మంచిరోజులు, ముహూర్తాలు చూసుకోకుండా ఒక పెళ్లి గానీ, ఒక గృహప్రవేశం గానీ, ప్రమాణస్వీకారం కార్యక్రమం గానీ డీఎంకేలో ఎక్కడయినా జరగుతోందో చూపించమని ఇతర పార్టీలు నిలదీశాయి. 2012లో మద్రాసు హైకోర్టు దీనిపై స్పష్టత ఇచ్చింది కూడా. ప్రభుత్వ కార్యాలయాల్లో 'ఆయుధ పూజ' లాంటివి నిర్వహించటం లౌకిక భావనలను దెబ్బ తీయదన్న హైకోర్టు వ్యాఖ్యానాలను ఇప్పుడు పలువురు గుర్తు చేశారు. డీఎంకే నాయకుల ఉత్తరాది వ్యతిరేకత అంతా ఎరిగినదే. 2021లో రాష్ట్ర మంత్రి కె.ఎన్. నెహ్రూ మాట్లాడుతూ, బిహారీలు 'బుర్ర తక్కువ వాళ్లయినా' తమిళుల ఉద్యోగాలను తన్నుకు పోతున్నారని వ్యాఖ్యానించారు. 2022లో డీఎంకే రాజ్యసభ ఎంపీ టికెఎస్ ఎలంగోవన్ మాట్లాడుతూ, హిందీ భాష తమిళనాడును శూద్రుల స్థాయికి దిగజారుస్తుందని అనటం వివాదాస్పదమైంది. డీఎంకే ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఆర్.ఎస్.భారతి మాట్లాడుతూ ఔత్తరాహులు తమిళనాడులో పానీ పూరీలు అమ్ముతారు. మాతో అన్నింటిలో విభేదిస్తున్న గవర్నర్ ఆర్.ఎన్. రవి కూడా అలాంటి వారే అని ధ్వజమెత్తారు. ఈ ఏడాది సెప్టెంబరులో ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని సమూలంగా నాశనం చేయాలని అన్న తరువాత ఈ పైత్యం ఇంకాస్త పెరిగింది.

ఇప్పుడు సెంథిల్ చేసిన గోమూత్ర వ్యాఖ్యలు ఈ వరసలో తాజావి. ఎంపీ వ్యాఖ్యలను పార్లమెంటు రికార్డుల నుంచి తొలగించినా దానిని విస్మరించటానికి కేంద్రంలోని బీజేపీ నాయకత్వం సిద్ధంగా లేదు. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిపై ప్రయోగించటానికి ఇది పదునయిన అస్త్రమని భావిస్తోంది. దీనితో డీఎంకే తనకు అంటిన బురద కడుక్కోవాలని ఎంతగా ప్రయత్నించినా, దాని మరక ఇప్పట్లో తొలిగి పోయేటట్టుగా కనిపించటం లేదు. ★

'అంతరంగముల కాహ్లాదంబు చేకూర్చి
మెదడుకు మేత మేపెదను నేను
పదునొనర్చి కుదిర్చి పాడిపంటల నిచ్చి
కుక్షి నింపెడి రక్షకుండ వీవు
వైతాళికుండనై వైతన్యదాతనై
విశ్వసౌహృదము నేర్పింతు నేను
ఉత్తమాహార సంపత్తికి కృషిచేసి
సకల మానవసేవ సలిపెదీవు
కరుణమూర్తి నేను, కష్టజీవివి నీవు
మాటనేను, పసిడి మూట వీవు'

అంటుంది 'కవి-కష్టజీవి' బంధం. అది ఎంత ప్రగాఢమో దేశ్‌పాండే కుటుంబానికి ఆసాంతమూ తెలుసు. అక్షరాన్ని నమ్ముకుని ఒకరు, పంట పొలంతో మమేకత్వాన్ని పెంచుకుని మరొకరు. కలంతో రాస్తూ ఒకరైతే, హలంతో దున్నుతూ వేరొకరు. ఇద్దరిదీ శ్రమ స్వభావమే! పుస్తకం, భూమి - ఈ రెండింటి విలువ అనుపమానమని నిరూపించినవారే ఉభయులూ. అటువంటి బుద్ధి, శ్రమజీవుల తత్వాన్ని అణువణువునా నింపుకొన్న కుటుంబం నుంచి వచ్చినవారే నిర్మలా దేశ్‌పాండే. శాంతితత్వానికి జీవితాంతమూ కట్టువడిన ఆమెను తలచుకోవడమంటే - ఒక నిబద్ధతా రూపాన్ని మన కళ్లముందుకు తెచ్చుకోవడమే. సామాజిక శాంతి, క్రాంతి లక్ష్యాలుగా జీవితమంతటినీ గడిపిన ఆ వనితా శిరోమణి పద్మవిభూషణురాలు.

నిర్మలా దేశ్‌పాండె

సేవానిరతిలో

'ధర్మచక్ర జయపతాక ధరించి పురోగమించు / వీర సైన్య విక్రమాంక విస్ఫారకులై రండీ / అఖండమీ భరతజాతి అజేయమని చాట రండి / రండీ యువజనులారా! రారండీ ప్రజలారా!' అనే నేతల పిలుపుతో భారత స్వాతంత్ర్య సమరం కొనసాగుతున్న రోజులవి.

**'నీ యసమాన విశ్రుత వినిర్మల ధర్మగుణంబు ఆత్మ జా
తీయత మూర్తి దాల్చిన సుధీమణి జేయగ, సార్వభౌము డా
ప్యాయత గౌరవమ్మిడ, ప్రపంచ చరిత్ర అపూర్వమౌ అభి
ప్రాయము వెల్లడించినది - భారత సాత్విక శక్తివా!'**

అంటూ గాంధీయతను ప్రస్తుతించిన సందర్భమూ అదే. గాంధీజీతో పాటు జాతీయోద్యమంలో ముందు నిలిచిన మేటి, సమాజ సంస్కర్త వినోబాభావే. పల్లెజీవుల కష్టనష్టాలకు తల్లడిల్లిన మనస్వి. వారి కడుపు నిండేలా భూమిని సేకరించి, సమీకరించి, పంచిపెట్టిన తపస్వి. ఆ భూదానోద్యమ స్ఫూర్తి సమస్తం నిర్మలా దేశ్‌పాండేలో ప్రస్ఫుటమైంది. ఆమెది మహారాష్ట్రలోని నాగపుర్ ప్రాంతం. అక్కడేకాక ఎక్కడికి వెళ్లినా, ఏ బాధ్యత చేపట్టినా, ఎటువంటి కార్యక్రమంలో పాల్గొన్నా భూదాన ప్రాధాన్యతనే విపులీకరించేవారు.

తన తండ్రి మరాఠీ సాహితీవేత్త కావడంతో, ఆ కళాత్మక ప్రతిభ ఆమెలోనూ అభివ్యక్తమైంది. ఎనిమిది పదులలోపు జీవితకాలంలో పరిపూర్తిగా ఆశయాలకే అంకితమైన మూర్తిమత్వం.

నిర్మల మాతృమూర్తి విమల. ధార్మిక భావనలు పుష్కలంగా ఉన్న వ్యక్తి. తండ్రి - ఆధునికతనీ మూర్తీభవించినవారు. వారిద్దరి నుంచీ ఆ విలక్షణతలను పుణికిపుచ్చుకున్న నిర్మలా దేశ్‌పాండే కార్యాచరణను తనదైన తీరును అనుసరించారు. ఆమె చదువంతా స్వస్థలం నాగపూర్‌లోనే ప్రాథమికంగా కొన సాగింది.

విశ్వవిద్యాలయ చదువులూ అక్కడే. గ్రామీణ వికాసం గురించి ప్రత్యేకంగా పోస్టు గ్రాడ్యుయేషన్ చేశారు. ఆ సమయంలోనే సార్వత్రిక ప్రగతి గురించిన విస్పష్ట అభిప్రాయాలు ఏర్పరచుకున్నారు. పర్యవసానంగా సామాజిక క్షేత్రంలో విస్తృత పర్యటనలు సాగించారు నిర్మల. ఆదర్శనీయులు వినోబాజీ వెంట వందల మైళ్ల ప్రయాణం చేశారు. అది అసాధారణ పాదయాత్ర. మరెవ్వరికీ సాధ్యం కానంత విస్తృత క్రియ.

'శాంత రసావతారము, ప్రసన్న /గుణాకర మద్భుతాత్మ, మా/శాంత యశో విశాలము - మహా / మహిమాలయ మత్యపూర్వ భా/స్వంతము- లోకపావనము, సత్య / దయాలీనమైన మూర్తి వృ / త్తాంతము గోచరించెను...' అనేంత అనుభూతి. వినోబాలో అంతటి యశో విశాలతను దర్శించారామె. ఊరూరా యాత్రల ద్వారా వందలాది ఎకరాల సమీకరణకు తానూ ఉద్యమించారు. ఆయా భూములను నిరుపేదల పరం చేయడంలో ఎంతో సేవానిరతి కనబరిచారు.

దానగుణమే అన్నింటికన్నా మిన్న. ఎవరికివారు తమకు ఉన్నదానిలో ఎంతో కొంత ఇతరులకు ఇవ్వాలని అనుకోవడమే ఒక గుణ సంపన్నత. సంపదను పోగు చేసుకోవడంలో ఆనందం ఉండదు. పంచి ఇవ్వడంలోనే ఆత్మసంతృప్తి లభిస్తుందన్న వాస్తవాన్ని ఊరూరా

'నిర్మల'త్వం

ప్రచారం చేయడం ఆ మహిళా దీపిక ప్రధాన బాధ్యతగా దీపించింది. వినోబాజీని అనుసరిస్తూ తాను సాగించిన నడక, చేసిన ప్రసంగాలు, అందించిన సందేశాలు, చేపట్టిన ఆచరణలు ఎందరెం దరినో ఆకట్టుకున్నాయి. ఆ రోజుల్లో నిర్మలా దేశ్‌పాండేను కావ్యనాయికగా వర్ణించేలా చేశాయి అవన్నీ.

ఏ జాతికైనా నైతిక బలమే మూలాధారం. అదే ఉన్నతిని అందిస్తుంది. అవరోధాలను అధిగమించేలా చేస్తుంది. సమాజం మొత్తాన్నీ నమ్మారామె. దేశభక్తి భావం, వితరణ స్వభావం, ఆధ్యాత్మికత, భిన్నత్వంలో ఏకత్వం వంటి అంశాలనూ క్రోడీకరించి తన భూదానోద్యమ పథంలో ప్రత్యేకించి యువతకు ఉద్బోధించేవారు. ఇదంతా అనేక సత్ఫలితాలనిచ్చింది.

మానవతా లతాసుమము మంచితనమ్ము, విచక్షణాత్మ వి
జ్ఞానము తత్పరీమళము – శాంతి సుధామధురైన సూక్తితత్
సూన మరందమంచు మనసుల్ పులకించు వినూత్న భావసం
ధానము చేసినావు నవతాప్రియ! నూత్నయుగ ప్రవక్తవై!

అనేలా వినోబాభావేతో పయనం ఎంతో ఉత్తమ పరిణామాలకు మూల కారణమై నిలిచింది. దీనితోపాటు సామాజిక సామరస్యం అనే కోణంలోనూ నిర్మలా దేశ్‌పాండే తనవంతు కృషిని కొనసాగించారు. అవసర సందర్భాల్లో శాంతియాత్రలు నిర్వహించి, ప్రజానీకంలో నవీన దృక్పథాలు కలిగించి, పెంచి పోషించారు. ఇందుకు పర్యటనలతో పాటు రచనల మార్గాన్నీ తనకు తానుగా ఎంచుకున్నారు.

గురుదేవ వినోబా వారి జీవన చరితను సవివరంగా పొందు పరుస్తూ కావ్యాన్ని రచించారు. ఇదంతా కూడా మరాఠీకి మాత్రమే పరిమితం కాకుండా; అనంతర కాలాన గుజరాతీ హిందీ తదితర భాషలకూ విస్తరించింది. వినోబా తత్వం పరివ్యాప్తమవడంలో ఆమె కృషి ఎంతగానో వినియోగపడింది. ఆంగ్ల భాషలోనూ అనువాదితమైంది.

కేవలం సిద్ధాంతాలతో ఏదీ ఒరిగిపడదు. ఆచరణ తప్పనిసరిగా వెల్లి విరియాలి. క్రియాశీలతకు పర్యాయంగా నిలిచిన నిర్మల సామాజిక సేవారంగంలో ముమ్ముందుకు దూసుకువెళ్లారు.

ఆలోచనలకు కార్యరూపమిచ్చి మరింత ప్రాచుర్యం కల్పించడానికి శతవిధాలా పరిశ్రమించారు. రచయిత్రిగా, కార్యదీక్షపరురాలిగా తనవంతు సేవలను ముమ్మరంగా అందించినపుడు ఎటువంటి అడ్డంకులనూ ఖాతరు చేయలేదు. సంఘంలో సామరస్యం పెంపొందడానికి కలం, గళం... ఈ రెండే మూల సాధనాలని బలంగా విశ్వసించిన వ్యక్తి ఆమె. జీవిత పర్యంతమూ శాంతి, సేవా భావాలను ప్రబోధిస్తూ ఉన్నారు. సేవ, క్రాంతి, సమభావం ధ్యేయాలుగా వచన, పద్య రచనలనేకం చేయడమే కాకుండా; ఆయా భావాల విస్తృతికి పర్యటన రంగాన్నీ ఆలంబనగా చేసుకున్నారు.

'పసుధైక కుటుంబం వాంఛనీయమే అందరికీ
అసలైన మానవత్వమంటే అభిమానమే ప్రతీ ఒక్కరికీ
అయితే ఈ అసలులో దాగి ఉన్న సిసలైన అర్థం
పూర్తిగా తెలిసేది ఎందరికి? చేరేది ఏ దరికి?

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

నాటి రాష్ట్రపతి ఎ.పి.జె అబ్దుల్ కలాం చేతులమీదుగా పద్మ విభూషణ అవార్డు అందుకుంటూ..

ఇటువంటి భావ సంచలనాలతో నిర్మలాజీ ఒక ప్రత్యేక ముద్ర వేయగలిగారు. లక్ష్య సాధనలో అలుపూ సొలుపూ ఎరుగని ధీర. జీవితమంతటినీ సేవకు అంకితం చేసిన తాను వివాహం చేసుకోలేదు. ప్రజలే తన కుటుంబం అనుకున్నారు. కార్యక్షేత్రమే గృహంగా భావించి రోజులో ఇరవై నాలుగు గంటలనీ సేవాప్రక్రియకే కేటాయించారు కాబట్టే, ప్రజాదరణను అనంతంగా సంపాదించుకోగలిగారు. కేంద్రంలోని పెద్దల సభకు రెండుసార్లు నామినేట్ అయ్యారు.

అఖిల భారత సర్వసేవా సంఘం ఆనాడు భావ, జ్ఞాన, దానధారల పేరిట పుస్తక ప్రచురణలు చేపట్టింది. సర్వోదయ సాహిత్య ప్రచార సమితి అంటూ వరస రచనలను దేశమంతటా వెలువరించింది. ఆధ్యాత్మిక కర్మయోగం అనేది వాటిల్లో కీలక అంశం. ధర్మచక్ర ప్రవర్తనంగా దాన్ని అభివర్ణించింది సమితి.

గీతా ప్రవచనం, మన ఐక్యత వంటివి వినోబా గ్రంథాల్లో కొన్ని. వాటి ఆచరణీయ తను తేటతెల్లం చేయడమే నిర్మలా దేశ్‌పాండే అందించిన గురుదక్షిణ. స్వాతంత్ర్య అనంతర భారతంలో సైతం నిఖార్సయిన సమాజవాదిగా నిలిచి, తన జీవితయాత్ర ముగిసేవరకూ అదే నిబద్ధతను కనబరచారు ఆ వనితారత్నం.

ప్రధానంగా యువతరానికి ఆమె ఉద్బోధించింది క్రియపరత్వాన్ని, రాజీ అన్నదే తెలియని ఆచరణ పథాన్ని. ఎనిమిది పదుల వయసులో ఢిల్లీలో అంతిమ శ్వాస విడిచేవరకూ ఆ మహనీయ అంటిపెట్టుకుంది సమాచరణ మార్గాన్ని మాత్రమే. విభూషణురాలిగా పేరును, తీరును సార్థకం చేసుకున్నారు.

'నాలోని ప్రభాకరునిలా ప్రకాశించు
నాలో లోపలి ధ్రువతారలా మార్గం చూపించు
నా మదిలో మేఘంలా మెల్లగా వర్షించు
శీతల స్పర్శలా, సాదర పరామర్శలా అవతరించు'

సరిగ్గా ఇదే, ఈ భావాంతరంగమే నిర్మలా దేశ్‌పాండే అందించిన ప్రబోధ సారాంశం. ఆ కారణంగానే ఇప్పటికీ ఆ మహిళామణి ఎందరెందరి హృదయ మందరాల్లనో సుప్రతిష్ఠితులయ్యారు; సర్వోదయ మాధుర్యాన్ని ఈనాటికీ పంచి పెడుతున్నారు మనందరికీ. ★

డిసెంబర్ 23 వైకుంఠ ఏకాదశి

ఉత్తరద్వార ముక్తి ప్రదా

సూర్యుడు ఉత్తరాయనంలోకి ప్రవేశించే ముందు వచ్చే ఏకాదశినే ముక్కోటి ఏకాదశి అంటారు. పురాణగాథను బట్టి దక్షిణాయనంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి)నాడు యోగనిద్రకు ఉపక్రమించిన శ్రీమహా విష్ణువు, కార్తిక శుద్ధ ఏకాదశి (ఉత్థాన ఏకాదశి) నాడు మేల్కొని మార్గశిర శుద్ధ ఏకాదశి (ముక్కోటి/ వైకుంఠ) నాడు సర్వాలంకార భూషితుడై శ్రీదేవి, భూదేవి సమేతంగా గరుడ వాహనరూఢుడై ఉత్తర ద్వార దర్శనాన్ని అనుగ్రహిస్తాడు. ఈ దర్శనం ద్వారా 'మోక్షం' సిద్ధిస్తుందనే విశ్వాసంతో 'ఈఏకాదశిని 'మోక్షోత్సవ' దివసమనీ వ్యవహరిస్తారు. మహర్షులు, దేవతా, పితృగణాలు ఆనాడు వైకుంఠనాథుడి దర్శనం కోసం వేచి ఉంటారని ప్రతీతి.

'మా సానాం మార్గ శీర్షోహం' అన్నాడు జగద్గురువు శ్రీకృష్ణ భగవానుడు. మార్గశీర్షం అంటే మార్గాలలో ఉత్తమం, శ్రేష్ఠమైనదని అర్థం. ఈ మాసంలోనే వచ్చే శుద్ధ ఏకాదశికీ అంతే ప్రాధాన్యం, ప్రత్యేకతలు ఉన్నాయి. నెలకు రెండు చొప్పున ఏడాదికి 24 ఏకాదశులు, అధికమాసంలో మరో రెండు వస్తాయి. ప్రతి ఏకాదశిని పవిత్రమైనదిగా భావిస్తారు. వీటన్నిటిలో వైకుంఠ ఏకాదశి భిన్నమైనది. అన్ని ఏకాదశులను చంద్రమానం ప్రకారం గణిస్తే ఈ ఒక్కదానిని మాత్రం సౌరమానంతో గణిస్తారు.

పురాణగాథను బట్టి దక్షిణాయనంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి) నాడు యోగనిద్రకు ఉపక్రమించిన శ్రీమహావిష్ణువు, కార్తిక శుద్ధ ఏకాదశి (ఉత్థాన ఏకాదశి) నాడు మేల్కొని మార్గశిర శుద్ధ ఏకాదశి (ముక్కోటి/వైకుంఠ) నాడు సర్వాలంకార భూషితుడై శ్రీదేవి, భూదేవి సమేతంగా గరుడా వాహనరూఢుడై ఉత్తరద్వార దర్శనమిస్తాడు. ఈ దర్శనం ద్వారా 'మోక్షం' సిద్ధిస్తుంది కనుక ఈ ఏకాదశిని 'మోక్షోత్సవ' దివసమనీ వ్యవహరిస్తారు. 'ముక్కోటి' అంటే మూడు కోట్లని సాధారణ అర్థంగా చెబుతారు. కానీ,వేదాంతసారం ప్రకారం, మనిషి జాగ్రత్, స్వప్న,సుషుప్తి అనే మూడు అవస్థలు కలిగి ఉంటాడని, వాటి అంచును 'కోటి' అని వ్యవహరిస్తారని, ఆ మూడంచులను దాటించి జీవన్ముక్తిని ప్రసాదిస్తుంది కనుక ఇది 'ముక్కోటి' ఏకాదశిగా వ్యవహారంలోకి వచ్చిందని పెద్దలు చెప్పారు.

డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

ఏకాదశ రుద్రులు, ద్వాదశాదిత్యులు, అష్టవసువులు, ఇద్దరు అశ్వనీదేవతలు... మొత్తం 33 మంది సృష్టి నిర్వాహకులు కాగా, దానికి యజమాని, పర్యవేక్షణాధిపతి శ్రీమహావిష్ణువు అని వేదం చెబుతోంది. ఆయనకు వారంతా తమ విన్నపాలను నివేదించి, కైంకర్యాలు సమర్పించేందుకు ముక్కోటి నాడు తరలి వస్తారని, వారు చేరే దారికి వైకుంఠ ద్వారమని పేరని చెబుతారు. ఈ ద్వారం నుంచి విష్ణువును సేవించుకున్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విశ్వాసం.

'లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః
యేషామిందీవర శ్యామో హృదయస్థో జనార్దనః'

మంగళకరుడైన విష్ణు భగవానుడు హృదయాలలో కొలువుదీరిన వారికి లాభం, జయం సిద్ధిస్తాయని పెద్ద మాట. హైందవ సంప్రదాయంలో ఏకాదశిని పరమ పవిత్రమైన రోజుగా పరిగణిస్తారు.

దక్షిణాయనంలో దేహత్యాగం చేసిన జీవులు ఇదే రోజున స్వర్గారోహణ చేస్తారనే విశ్వాసం కారణంగా ఈ తిథి 'స్వర్గ ద్వారం'గా ప్రసిద్ధమైంది. భద్రాతి రాజు సుకేతు దంపతులు ముక్కోటి ఏకాదశి వ్రతం ఆచరించి పుత్రసంతతిని పొందినందున దీనికి 'పుత్రద ఏకాదశి' అనే పేరు వచ్చిందట. ఈ తిథికి 'హరివాసం, వైకుంఠ దినం' అనీ పేరు. 'కుంఠం' అంటే లోపించడం అని అర్థం. అది లేని స్థితి వైకుంఠం. ఏకాదశి అంటే పదకొండు. అవి అయిదేసి కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు, మనసు. ఈ ఏకాదంశాల ఏకత్వమే పరిపూర్ణస్థితి. అలాంటి పూర్ణత్వానికి వైకుంఠమని పేరు. ఈ తిథి నాడు చేసే పూజాదికాల వల్ల కుటుంబ శ్రేయస్సు కలగడంతో పాటు పితృదేవతలకు పుణ్యఫలం దక్కుతుందని విశ్వాసం. పూర్వం విఖాసనుడు అనే రాజు పర్వత మహర్షి హితవు ప్రకారం, ఏకాదశి వ్రతాన్ని ఆచరించి, పితృదేవతలకు నరకలోకం నుంచి స్వర్గలోక ప్రాప్తి కలిగించాడట.

ఒక మన్వంతరంలో 'వికుంఠ' అనే పుణ్యస్త్రీకి శ్రీమహావిష్ణువు పుత్రుడిగా జన్మించినందున ఆయనకు 'వైకుంఠుడు' అనే పేరు స్థిరపడిందని అమరకోశం పేర్కొంటోంది. 'వికుంఠులు' అంటే పరమాత్మతో ఎలాంటి ఎబాటులేకుండా శాశ్వతానుబంధం కలిగినవారని అర్థంగా చెబుతారు.

కృతయుగంలో చంద్రావతి నగర ఏలిక మురాసురుడి దాష్టీకాలను భరించలేని దేవతలు శ్రీహరికి మొరపెట్టుకున్నారు. ఆ అసురుడి అంతానికి దేవదేవుడు సంకల్పించగా, ఆ సంకల్పం నుంచి ఉద్భవించిన శక్తి స్వరూపం మురాసురుడిని కంటి చూపుతోనే మట్టు పెట్టింది. అందుకు సంతసించిన హరి ఆమెకు 'ఏకాదశి' అని నామకరణం చేసి, వరం అనుగ్రహించాడు. 'ఏకాదశి నాడు ఉపవాసం ఉంటూ నియమబద్ధంగా వ్రతం పాటించి అర్చనాదులు నిర్వహించే వారి పాపలు తొలగిపోయేలా వరం ప్రసాదించు' అని కోరుకుందట. నాటి నుంచి ఏకాదశి వ్రత విధానం ఆచరణలోకి వచ్చిందని ఆధ్యాత్మిక వేత్తలు

ం దర్శనం
యకం

చెబుతారు. ఇక్కడ 'ఉపవాసం' అంటే నిరాహారంగా ఉండడం అని అర్థ విపరిణామం చెందింది కానీ, 'ఆహారాన్ని త్యజించి భగవంతుడికి చేరువుగా ఉండడం, హరి సంకీర్తనలో లీనం కావడమే ఉపవాస శబ్దభావం. అన్నపానీయాలను అదుపులో ఉంచడం వల్ల ఇది సాధ్యపడుతుందని చెబుతారు. ఇతర సమయాలలో ఎలా ఉన్నా ఈ ఒక్కరోజైనా ఉపవాసం పాటించాలన్నది పెద్దల భావన. ఉపవాసం వెనుకు ఆరోగ్య రహస్యమూ ఉందని వైద్య నిపుణులు చెబుతారు.

మురాసుర సంహారం కోసం విష్ణువు వైకుంఠం నుంచి తరలి వచ్చిన తిథి కనుక 'వైకుంఠ ఏకాదశి' అనే మరో పురాణ కథనం. తన అరచేయి తాకిన వెంటనే భస్మమై పోవాలని బ్రహ్మ నుంచి వరం పొందిన మురాసురుడు వైకుంఠనాథుడిపై యుద్ధం ప్రకటించాడు. 'నీతో యుద్ధం ఆహ్వానింపదగినదే. అయితే యుద్ధ భయంతో నీ గుండె వేగంగా కొట్టుకుంటుందేమి?'అన్న శ్రీహరి ప్రశ్నకు, 'అదేమి లేదంటూ'నే చేతిని గుండెపై వేసుకున్న మురాసురుడు (భస్మాసరు వృత్తాంతం లాంటిదే) అంతమయ్యాడు.

శ్రీరంగం క్షేత్ర పురాణం ప్రకారం, మనువు కుమారుడు ఇక్ష్వాకు మహారాజు బ్రహ్మ గురించి తపస్సు చేసి శ్రీరంగనాథుడి ప్రతిమను పొందగా, దానిని శ్రీరాముడి విభీషణుడికి కానుకగా అందించాడు. శ్రీరామ పట్టాభిషేకానంతరం లంకకు తిరుగు ప్రయాణమప్పుడు శ్రీరామ వియోగ దుఃఖంలో ఉన్న ఆయనకు రాముడు తనకు గుర్తుగా రంగనాథ విగ్రహాన్ని అనుగ్రహించాడు. ఆ మూర్తితో బయలుదేరిన విభీషణుడు ఉభయ కావేరుల మధ్యకు చేరే సరికి సంధ్యావందనం సమయమైంది. ఆయన విగ్రహాన్ని కింద ఉంచి నదికి వెళ్లి సంధ్యావందనం ఆచరించి వచ్చేసరికి ఆ విగ్రహం ప్రతిష్ఠితమైంది. లంకలో వేంచేయవలసిన మూర్తి ఇక్కడే ఆగిపోవడంపై ఆవేదన చెందిన ఆయనను ఆ ప్రాంత పాలకుడు ధర్మచోళుడు ఓదార్చి, విగ్రహం ఉన్న చోటనే ఆలయాన్ని నిర్మించాడు.

స్వస్థత చెందిన విభీషణుడు, తన లంకారాజ్యం ఉన్న దక్షిణ దిక్కుకు తిరగాలని చేసిన విన్నపాన్ని స్వామి మన్నించాడని ప్రతీతి. దక్షిణాభిముఖుడైన స్వామిని ఉత్తర ద్వారం నుంచి సేవిస్తే సద్యోముక్తి లభిస్తుందని వైష్ణవ ఆగమాలు చెబుతున్నాయి. అందుకు శ్రీరంగంలోని రంగనాథ దర్శనాన్ని ఉదాహరణగా చెబుతారు.

ఆ క్షేత్రంలో ఈ రోజు (ఏకాదశి) నుంచి 21 రోజులు పగలు(పగల్ పాథ్), రాత్రి (ఇరుల్ పాథ్) అని రెండుగా విభ జించి విష్ణునామ సంస్మరణాత్మక దర్శనభాగ్యం కలిగిస్తారు. 'ఉత్తర ద్వార మాసీనం/ ఖగస్థం రఘునాయకమ్/యః పశ్యతి స భద్రాద్రౌ యాతివై పరమాం గతిమ్' (భద్రాద్రిలో గరుడా రూఢుడైన శ్రీసీతారామచంద్రస్వామిని ఏకాదశినాడు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న వారికి సకల భోగాలు, విష్ణు సాయుజ్యం లభిస్తుంది' అని స్థల పురాణం.

విశ్వమానవ వికాశ గ్రంథం భగవద్గీత ఆవిష్కృత మైనది ఈ తిథినాడే కావడం మరో విశిష్టత. దేవాసురులు జరిపిన క్షీరసాగర మథనంలో హాలాహలం, అమృతం పుట్టింది ముక్కోటి నాడేనని ఐతిహ్యం. కురుకుల పితామహుడు భీష్ముడు తండ్రి శంతనుడు ప్రసాదించిన 'స్వచ్ఛంద మరణం' వరంతో ఉత్తరాయణం ప్రవేశించిన తరువాతనే దేహత్యాగం చేశాడు. దక్షిణాయనంలో మొదలైన కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుడి బాణాహతుడైన ఆయన అంపశయ్యపై పరుండి ఉత్తరాయణ పుణ్యకాలం కోసం నిరీక్షించాడు. ఈ మధ్యకాలం ధర్మరాజాదులకు విష్ణు సహస్రనామం ఉపదేశించారు.

తిరుమలలో

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి ఏకాదశికి ముందువచ్చే మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తర ద్వారదర్శనం తరువాత మరునాడు తిరుమల స్వామి పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహిస్తారు. తిరుమలలో ఏటా నాలుగు సందర్భాలలో పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు స్నానం చేయిస్తారు. వాటిలో వైకుంఠ ఏకాదశి సందర్భం ఒకటి. ఆనాడు సకల పుణ్య తీర్థాలు సూక్ష్మ రూపంలో స్వామి పుష్కరిణిలో ప్రవేశిస్తాయని, సకల దేవతలు అక్కడ ఆవహిస్తారని పెద్దల మాట. అందుకే చక్రస్నానానికి అంతటి విశిష్టత.

నిత్యం ఉత్తరద్వార దర్శనం కలిగిస్తున్న క్షేత్రం ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ద్వారకా తిరుమల. ద్వారక మహర్షి అనే ఉత్తరాభి ముఖంగా చేసిన తపస్సు కారణంగా స్వామి దక్షిణాభి ముఖంగా వెలిశాడని స్థల పురాణం. వైకుంఠ ప్రాప్తికి హేతువైన ఉత్తర ద్వార దర్శనం భాగ్యం ముక్కోటి ఏకాదశి నాడె లభ్యమవుతుండగా అక్కడ అనునిత్యం కలుగుతోంది.

శ్రీమహావిష్ణువు అలంకార, సామగానలోల ప్రియుడు. వైకుంఠ ఏకాదశి నాడు ఆలయంలో కానీ, ఇంటి వద్ద కానీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలతో అలంకరిస్తారు. పూజకు ప్రధానంగా తామరపూవులు, తులసి వినియోగిస్తారు. పాయసం లాంటి మధుర పదార్థాలు నైవేద్యంగా సమర్పిస్తారు. అష్టాక్షరీతో పాటు స్తోత్రాలు మననం చేస్తారు. ఇలా అర్చన, జపం,ధ్యాన సాధానాల ద్వారా వైకుంఠపతి అనుగ్రహం కలుగుతుందని చెబుతారు.

'మంగళం భగవాన్ విష్ణుః మంగళం గరుడధ్వజా
మంగళం కమలాకాంతమ్ త్రైలోక్యం మంగళమ్ కురు'

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి ఏకాదశికి ముందువచ్చే మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తర ద్వారదర్శనం తరువాత మరునాడు తిరుమల స్వామి పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహిస్తారు. తిరుమలలో ఏటా నాలుగు సందర్భాలలో పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు స్నానం చేయిస్తారు. వాటిలో వైకుంఠ ఏకాదశి సందర్భం ఒకటి.

డిసెంబర్ 23 గీతాజయంతి

నేను అర్థం చేసుకున్న

ఈమధ్య రోజూ ఉదయం స్నానం, పూజ పూర్తయిన తరువాత 'గోరఖ్ పూర్' వారి భగవద్గీతలో ఒక అధ్యాయం చదువుతుంటే పండితులు చెప్పినట్టు ప్రతిసారీ కొత్త కొత్త అర్థాలు స్ఫురించసాగాయి. నాకు అవగాహన అయిన విధానం కాగితం మీద పెట్టాలనిపించింది.

విశ్వం అంతా ఒక మహా చైతన్యంతో ఆవరించి ఉన్నది. దానినే మన సౌలభ్యం కోసం పరమేశ్వరుడు, దేవుడు, భగవంతుడు, ఈశ్వరుడు ఇత్యాది పేర్లతో చెప్పుకుంటున్నాము. చైతన్యమనేది ఏ కొద్దిగా ఎక్కడ ఉన్నా అది స్థిరంగా ఉండదు. ఉదాహరణకు చిన్నపిల్లల్లోని చైతన్యం వాళ్లను ఒకచోట నిలవనీయకుండా ఎప్పుడూ ఏదో చలనం (అల్లరి) చేయిస్తుంటుంది. అందులో విశ్వ చైతన్యం మహాచైతన్యం కదా! పిల్లల బుర్రలలోని అల్లరి ఆలోచనలతో కొంతసేపు బొమ్మలాట ఆనందించిన తరవాత వాటిని చిందరవందర చేసి తీసేసినట్టు, ఈ కాలపు Block తో ఆడుకుని తీసేసినట్టుగానే ఆ మహాచైతన్యం కూడ తన సంకల్పమనే ఆలోచనతో తనలోని మాయను తోడు చేసుకుని ఈ చరాచర జగత్తును సృష్టించటము, పెంచటము, లయము చేయటము చేస్తోంది.

మహాచైతన్యం స్థిరంగానే ఉండి, దాని అంశలతో సకల జీవరాశులలో ప్రకృతిలో జీవ చైతన్యం కలిగిస్తూ ఉంటుంది. మనిషి కాని, ఏ జీవి కాని మరణించిన తరవాత పంచభూతాలలో కలిసి పోవటం, జీవచైతన్యం మహాచైతన్యంలో లీనమవటం సహజంగా ప్రకృతి సిద్ధంగా జరిగే ప్రక్రియ. ఎందుకంటే మళ్లీ ఈ సృష్టిలోని చైతన్య అంశలన్నీ మళ్ళీ ఆ మహాచైతన్యంలో కలిస్తేనే కదా, తనలో కలుస్తున్న చైతన్య అంశలతో అది ఎప్పుడూ పూర్ణంగానే ఉండి మళ్లీ మళ్లీ సృష్టిలో ప్రవేశిస్తూ ఉంటుంది. ఇది ఒక మహావలయం. దీనికి మొదలు తుది లేదు. అందుకే ఇది సనాతనం.

ప్రకృతిలోని సాత్వికి రజ స్తమో గుణాలనే మూడు ముఖ్యమైన గుణాలలోనే ఈ సృష్టి అంతా నిండి ఉంది. ఈ మూడు గుణాల ప్రభావమే సృష్టిలోని ప్రతి జీవరాశిపైన ఉంటుంది. గుణాల నిష్పత్తిని బట్టి

భగవద్గీత

"భగవద్గీత హిందూమత సార సంగ్రహము. గీతలో సర్వయోగ సమన్వయం ఉన్నది" అని ప్రాంత విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు శ్రీ జటావల్లభుల పురుషోత్తము అన్నారు. 'మన ప్రాచీన మహర్షుల బోధలన్నీ భగవద్గీతలో సంగ్రహంగా, సూటిగా ఉన్నాయని వివరించారు. భారతీయ తత్వరహస్యం, భారతీయ జీవన రహస్యం అంతటినీ ఒకచోట చేర్చింది గీత. అంతేకాదు మానవ జీవన తత్వములన్నిటినీ చెప్పింది గీత. అన్ని మతాలవారూ అధ్యయనం చేయదగిన గ్రంథం గీత. సాధనలనన్నింటినీ క్రోడీకరించి, వాటికి పరస్పర సంబంధాన్ని ఏర్పరచింది గీత. గీతలో భగవానుడు దైవీ సంపత్తినీ, అసురీ సంపత్తినీ వివరించి ఉన్నాడు. ఆ దైవీసంపత్తి తనలో ఎంతవరకు పెరుగుతున్నదో ఆత్మపరీక్ష చేసుకోవడానికై ప్రతి వ్యక్తి గీతను అధ్యయనం చేయాలి. గీత అభయమునకు ప్రాముఖ్యాన్ని ఇస్తోంది. వ్యక్తి భగవానునికి తప్ప మరెవ్వరికి భయపడకూడదు.

హిందూ మతసారం

ఎవరు ఏమనుకుంటారో అనే భయ సంకోచములు లేకుండా ధర్మమును ఆచరించాలనీ గీత బోధిస్తోంది' అని విజయవాడలో గీతాధ్యయన తరగతుల ప్రారంభోత్సవంలో వివరించారు.

(27-09-1971 జాగృతి నుండి)



స్వభావాలు, ప్రవర్తనలు మారుతుంటాయి. ప్రతి జీవి ఈ మూడు గుణాలతో ప్రభావితమౌతుంది గాని మహా చైతన్యానికి గాని దాని అంశ అయిన జీవ చైతన్యానికి కాని ఈ మూడు గుణాల ప్రభావం ఉండదు. పై మూడు గుణాల ప్రభావంతోనే విషయ ఇంద్రియ సంయోగముతో శీతోష్ణ సుఖదుఃఖాలు అనుభవంలోకి వస్తాయి. జీవి, దేహముతో సంయోగముతో ఉన్నప్పుడే ఇంద్రియ ప్రభావంతో శీతోష్ణ సుఖదుఃఖాలు అనుభవం లోకి వస్తాయి. కాని ఒకసారి జీవి దేహాన్ని వదిలేస్తే జీవికి దేహానికీ కూడ ఏ బాధా ఉండదు. జీవితోపాటు ఇంద్రియాల శక్తి, మనస్సు అన్నీ నిష్క్రమించటంతో శీతోష్ణ సుఖ దుఃఖాలు భౌతిక కాయానికి ఉండవు. అంటే శీతోష్ణ సుఖదు:ఖాలన్నీ మనస్సుకు, ఇంద్రియాలకు సంబంధించినవే. జీవి మహాచైతన్య అంశమే కనుక దానిపై వీటి ప్రభావం ఉండదు. జీవుడిలో భగవదంశ ఉంటుంది గాని జీవుడు భగవంతుడు కాడు. ఉదాహరణకు రొట్టె చేయటానికి గోధుమ పిండిలో ఉప్పు వేస్తే పిండిలో ఉప్పు ఉంటుంది. కాని గోధుమ పిండి ఉప్పు కాదు. ఇక్కడ మొత్తం ఉప్పు దబ్బా మహాచైతన్యమైతే గోధుమ పిండి పంచభూతాలతో ఏర్పడిన దేహము. అందులో వేసిన ఉప్పు మహా చైతన్యం నుంచి వచ్చిన జీవుడు.

శ్రీకృష్ణుడు అర్జునునికి ఏ జీవి కూడ తన సహజ స్వభావాన్ని విస్మరించలేదని, అర్జునుడు యుద్ధం చేయనని భీష్మించుకుని కూచున్నా సహజంగా ఆయనలో ఉన్న క్షత్రియ స్వభావం ఆయనకు తెలియకుండానే యుద్ధం చేయిస్తుందని అంటారు. ఉదాహరణకు మనం పెద్దవాళ్లమయ్యాక కూడ ఎంత శక్తి లేకపోయినా, పిల్లలు వారిస్తున్నా సహజంగా మనకు అలవాటైనా పనులు చేస్తుంటాము కదా!

ముఖ్యంగా వేదాలు చదివి అర్థం చేసుకోలేక పోయినా వాటి సారాంశం అయిన ఉపనిషత్తులు, పురాణాలలోనూ, వాటన్నింటిని సంక్షిప్తంగా క్రోడీకరించి, సులభంగా అర్థమయ్యే విధంగా ఉన్న భగవద్గీతలోనూ క్రమశిక్షణతో కూడిన సురక్షిత, సునంవన్న సమాజ నిర్మాణమే ధ్యేయంగా కనిపిస్తుంది. అందరమూ అనుకునే మోక్షము, స్వర్గము ఉన్నవో లేవో ఎవరూ చూసి వచ్చి చెప్పలేదు. పునర్జన్మ సిద్ధాంతము కూడ అలాంటిదే. కాని ముందు జన్మలో మనం చేసిన మంచి చెడుల (పుణ్యపాపాలు) ప్రభావమే ఈ జన్మలో అనుభవిస్తామని, ఈ జన్మలోని ప్రవర్తనే తరవాత జన్మలో అనుభవానికొస్తుందని శాస్త్రాలలో నొక్కి వక్కాణించటంతో కొంత వరకైనా మానవులు తమ స్వార్థము, దుర్మార్గము మొదలైన దుర్గుణాల నుంచి వైదొలగుతారని, దాంతో సురక్షిత సమాజ నిర్మాణం జరుగుతుందని మన పూర్వులు ఆశించి ఉంటారు. సన్మార్గంలో పయనించవలసిన మానవ స్వభావాన్నే 'ధర్మం'గా చెప్పారు మన పూర్వులు. సాధారణ మానవులందరికీ ధర్మం గురించిన అవగాహన లేకపోవచ్చునని అందరికీ అర్థమయ్యేలా 'పాపభీతి' అనేది తెలిపి, పునర్జన్మ సిద్ధాంతంలో ముడిపెట్టి క్రమశిక్షణతో కూడిన సురక్షిత సమాజ నిర్మాణ ప్రణాళిక రచించారు. మన పూర్వుల దృష్టిలో నిత్యచైతన్య వంతమైన సమాజమే భగవంతుడు. నిజంగా కూడ ఆ మహాచైతన్యం నిండి ఆవరించినదే సమాజం కదా! భగవద్గీతలో చెప్పినట్టు మానవులంతా ధర్మం తప్పకుండా పాపభీతితోను, ఎదుటి వారికి ఏ విధమైన అపకారము తలపెట్టకుండా తమకు లభించిన (భగవంతుడు ప్రసాదించిన) దానితో తృప్తిగా జీవిస్తూ ఈశావాశ్యోపనిషత్తులో చెప్పినట్టు విశ్వమంతా ఆ మహాచైతన్యంతో నిండి ఉందని, దాని అంశే మనలోనూ, అన్నిటిలోనూ ఉందని, మనకు ఏది మంచిదో అదే భగవంతుడు ప్రసాదిస్తాడని తలచి అందరూ తృప్తిగా జీవిస్తే లోకంలో అంతకన్నా స్వర్గం, మోక్షమేముంటుంది?

ప్రస్తుతం సమాజంలో వర్తమానమేగాని పునర్జన్మ సిద్ధాంతం గాని, ధర్మము, పాపభీతి కాని లేకుండా పోయాయి. భగవద్గీతలో ఎవరి ఆత్మను వారే ఉద్ధరించుకోవాలని చెప్పినట్టు మనలను మనమే సంస్కరించుకుని సురక్షిత సమాజంతో ఇదే మోక్షంగా జీవించవలసి ఉన్నది. ఫలితాన్ని ఆశించని నిష్కామ కర్మే మనశ్శాంతికి మూలం.

ఇంకా భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునునితో, భీష్మద్రోణులు మొదలైన యోధులు అందరూ ఇది వరకే చనిపోయారని చెప్తుంటే మొదట్లో అర్థం కాలేదు కాని చనిపోయారంటే వాళ్ల మరణ శాసనం తాను అదివరకే రాసి ఉంచానని అర్థము. ఎవరైనా ఎప్పుడైనా ఎక్కడ ఎలా మరణించాలో జన్మించినప్పుడే ముందుగా నిర్ణయమై ఉంటుంది కదా! ★

ప్రపంచంలోని విభిన్న సంస్కృతులు-సంప్రదాయాలుగల ప్రజల మధ్య సంబంధాలు ఏర్పరచుకోవడానికి అత్యంత ప్రభావశీల మార్గం ఆహారం, వంటకాలు. ఈ కోణంలో చూస్తే భారతదేశానికి ఘనమైన పాకశాస్త్ర వారసత్వం, వంటకాల సంప్రదాయం ఉన్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వాణిజ్య సౌలభ్య విధానాలు, ఆర్థిక ప్రోత్సాహకాలు భారతీయ ఆహార ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. కాబట్టే మన దేశం ఏటా 1300 కోట్ల అమెరికా డాలర్ల విలువైన ఆహార ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ఈ నేపథ్యంలో 'ప్రపంచ ఆహార భారత ఉత్సవం' ఘనమైన భారత ఆహార సంస్కృతిని లోకానికి పరిచయం చేసే ప్రభావశీల మాధ్యమంగా మారింది. ఈ మేరకు నవంబర్ 3 నుంచి మూడు రోజులపాటు నిర్వహించిన రెండో 'ప్రపంచ ఆహార భారత్' ఉత్సవాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.

"భారతదేశంలో ఇవాళ పంటకోత అనంతర మౌలిక సదుపాయాల కల్పన దిశగా 'వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి' పథకం కింద 50 వేల కోట్లకు పైగా పెట్టుబడితో వేలాది పనులు సాగుతున్నాయి. మరోవైపు దేశంలో నేడు అమలు చేస్తున్న పెట్టుబడిదారు హిత విధానాలతో ఆహార రంగం మరింత ఉన్నత శిఖరాలకు చేరుతోంది. ఆహార సంబంధిత ప్రతి రంగంలోనూ భారత్ అసాధారణ వృద్ధిని నమోదు చేసింది. కాబట్టి ప్రతి కంపెనీకి, అంకుర సంస్థకు ఇప్పుడు ఇదొక సువర్ణావకాశం." న్యూఢిల్లీలోని భారత మండపంలో 'ప్రపంచ ఆహార భారత్-2023' ప్రారంభోత్సవంలో ప్రధాని ఈ విధంగా చెప్పడం వెనుక బలమైన కారణాలున్నాయి. భారతదేశంలోని 140 కోట్ల మానవ వనరుల మద్దతు వ్యవస్థ ఉంది.. దేశం వ్యవసాయపరంగా అతిపెద్ద వైవిధ్యభరిత వస్తు ఉత్పత్తి దారుగా ఉంది.. భారత వ్యూహాత్మక భౌగోళిక స్థానంతోపాటు భారీ శ్రామికశక్తి, సానుకూల వ్యాపార పర్యావరణం వంటివి ప్రపంచ ఆహార వ్యవస్థకు మన దేశాన్ని భవిష్యత్ కూడలిగా మారుస్తున్నాయి. భారతదేశంలో "యథా అన్నం.. తథా మనం" అనే నానుడి ఉంది. అంటే - మన ఆహారాన్ని బట్టి మన మనసు ప్రభావితం అవుతుందని అర్థం. శారీరక-మానసిక ఆరోగ్యం విషయంలో ఆహారం కూడా కీలకపాత్ర పోషిస్తుంది. నేటి భారత సువ్యవస్థిత ఆహార సంస్కృతి వేల ఏళ్ల పరిణామాత్మక పయనం ఫలితమే.

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర నల్ల వెల్లుల్లి, కచ్‌లోని డ్రాగన్ ఫలం/కమలాఫలం, మధ్యప్రదేశ్ రాష్ట్ర సోయా మిల్క్ పౌడర్, లద్దాఖ్ ప్రాంత కర్‌కిట్చూ యాపిల్, పంజాబ్ రాష్ట్ర కావెండిష్ అరటి, జమ్మూ ప్రాంత గుచ్చి పుట్టగొడుగు వంటి అనేక ఉత్పత్తులు తొలిసారి దేశం నుంచి ఎగుమతి అవుతున్నాయి.

ఆహార తయారీ రంగం పురోగమనానికి మూడు మూలస్తంభాలు

ఆహార రంగంలో భారత పురోగమనానికి చిన్న రైతులు, చిన్నతరహా పరిశ్రమలు, మహిళలు మూడు మూల స్తంభాలని ప్రధాని నరేంద్ర మోదీ వివరించారు. చిన్న రైతుల భాగస్వామ్యంతోపాటు వారి ఆదాయం పెంపునకు 10 వేల రైతు ఉత్పత్తిదారు సంస్థలు (ఎఫ్ పిఒ) అవసరం కాగా, ఇప్పటిదాకా 7 వేలు ఏర్పాటయ్యాయి. అలాగే ఆహార తయారీ రంగంలో చిన్నతరహా పరిశ్రమల భాగస్వామ్యం పెంపు దిశగా దాదాపు 2 లక్షల సూక్ష్మ- చిన్నతరహా పరిశ్రమలు పని చేస్తున్నాయి. మరోవైపు భారతదేశం మహిళా చోదక ప్రగతి పథాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తోంది. భారత ఆర్థిక వ్యవస్థలో నిరంతరం పెరుగుతున్న మహిళా భాగస్వామ్యం ఆహార తయారీ పరిశ్రమకు ఎంతో మేలు చేకూరుస్తోంది.

ఈ కార్యక్రమ ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోగల లక్షకు పైగా స్వయం సహాయ సంఘాల (ఎస్ హెచ్) ను బలోపేతం చేసే దిశగా వాటిలోని సభ్యులకు 3380 కోట్లతో ప్రాథమిక మూలధన సహాయ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. ప్యాకేజింగ్, తయారీ, నాణ్యతను మెరుగుపరచడం ద్వారా విపణిలో పోటీతత్వాన్ని పెంచుకోవడంలో 'ఎస్ హెచ్‌జి'లకు ఈ ప్రాథమిక మూలధనం తోడ్పడుతుంది. 'ప్రపంచ ఆహార భారతం-2023'లో భాగంగా ప్రధాని 'ఆహార వీధి' (ఫుడ్ స్ట్రీట్)ని కూడా ప్రారంభించారు.

ఈ వేడుకల ముగింపు ఉత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ- ఆరోగ్యానికి మేలు చేసేవే కాకుండా, ప్రకృతితోపాటు నేలకు హాని చేయని ఆహార పదార్థాలను మనం తీసుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్త ప్రముఖ ఆహార తయారీ కంపెనీల ముఖ్య కార్యనిర్వహణాధికారులు సహా 80కి పైగా దేశాల ప్రతినిధులను 'ప్రపంచ ఆహార



భారత ఆహార వైవిధ్యం పెట్టుబడిదారుకు లాభాల పంట

"మన దేశ సాంస్కృతిక వైవిధ్యం ఎంత విశిష్టమో, ఆహార వైవిధ్యం కూడా అంతే విశిష్టం. భారత ఆహార వైవిధ్యం ప్రపంచంలోని ప్రతి పెట్టుబడిదారుకూ లాభాల పంట పండిస్తుందని చెప్పడంలో సందేహం అక్కర్లేదు. నేడు యావత్ ప్రపంచం భారతదేశంపై ఆసక్తి ప్రదర్శిస్తున్న నేపథ్యంలో ఇంతకన్నా మంచి తరుణం మరొకటి లభించదు. ప్రపంచ ఆహార పరిశ్రమ భారత ఆహార సంప్రదాయాల నుంచి ఎంతో గ్రహించాల్సి ఉంది."

– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

భారతం– 2023' ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి నెదర్లాండ్స్ భాగస్వామ్య దేశం కాగా, జపాన్ ప్రధాన దేశంగా పాల్గొంది. భారతదేశాన్ని 'ప్రపంచ ఆహార కూడలి'గా చూపడంతోపాటు 2023ను అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సరంగా నిర్వహించుకోవడం ఈ వేడుకల లక్ష్యం. 'ప్రపంచ ఆహార భారతం–2023' భారతీయ ఆహార ఆర్థిక వ్యవస్థకు ముఖద్వారం. భారత, విదేశీ పెట్టుబడిదారుల భాగస్వామ్యానికి ఇది సౌలభ్యం కల్పిస్తుంది. కాబట్టే ఆహార తయారీని నవోదయ రంగంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు.

ఇది ప్రపంచ సుస్థిర–ఆహార భద్రత భవిష్యత్తుకు పునాది వేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. సుస్థిర జీవనంలో ఆహార వృథాను అరికట్టడం కూడా ఒక పెద్ద సవాలేనని, ఆ మేరకు మన ఉత్పత్తులు వృథా కారాదని ఆయన పేర్కొన్నారు. భారత జి–20 అధ్యక్షత నేపథ్యంలో సుస్థిర వ్యవసాయం, ఆహార–పోషకాహార భద్రతలను గురించి కూడా న్యూఢిల్లీ దేశాధినేతల తీర్మానం స్పష్టం చేసింది.

కాగా, ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే భారత్ తొలిసారిగా వ్యవసాయ ఎగుమతి విధానాన్ని రూపొందించింది. దీంతోపాటు దేశవ్యాప్తంగా రవాణా, మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌ను ఏర్పరిచింది. ఈ చర్యల వల్లనే ఇవాళ దేశంలోని 100కుపైగా జిల్లాస్థాయి ఎగుమతి కేంద్రాలు సిద్ధమయ్యాయి. వీటి ద్వారా జిల్లాలు నేరుగా ప్రపంచ విపణితో అనుసంధానం కాగలవు.

ఆహార తయారీ కూడలిగా భారత్

- 50,000 మిలియన్ డాలర్లకు పైగా వ్యవసాయ ఎగుమతులతో భారతదేశం ప్రపంచంలో 7వ అతిపెద్ద ఎగుమతిదారుగా నిలిచింది.
- భారత ఆహార పరిశ్రమ 2014–15 నుంచి 600 కోట్ల డాలర్లకు పైగా విలువైన విదేశీ పెట్టుబడు లను ఆకర్షించింది.
- ఆహార ఉత్పత్తుల ఎగుమతి 2014–15లో 496 కోట్ల డాలర్లు కాగా, 2022లో 107 కోట్ల డాలర్లకు పెరిగింది.
- 2015లో 13.7 శాతం కాగా, 2022–23లో 25.6 శాతానికి పెరిగింది.
- భారతదేశ ప్రాసెసింగ్ సామర్థ్యం 12 లక్షల టన్నుల నుంచి ప్రస్తుతం 200 లక్షల టన్నుల స్థాయి కన్నా పెరిగి,9 ఏళ్ల వ్యవధిలో 15 రెట్లుగా నమోదైంది.
- కొత్త ఆహార తయారీ యూనిట్ల లాభాలపై 100 శాతం ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చారు.
- నమోదిత తయారీ రంగంలోని మొత్తం శ్రామిక శక్తిలో 12.2 శాతం ఆహార తయారీ రంగంలో ఉపాధి పొందుతున్నారు.
- గడచిన ఐదేళ్లలో ఆహార ఉత్పత్తి రంగం సగటు వృద్ధి 9 శాతంగా నమోదైంది.
- దేశంలో 23 మెగా ఫుడ్ పార్కులు, 12 ఆగ్రో ప్రాసెసింగ్ సముదాయాలు పనిచేస్తున్నాయి.
- 271 సమీకృత శీతల గిడ్డంగి సదుపాయాల శ్రేణి, 140 నాణ్యత నిర్ధారణ ప్రయోగశాలలున్నాయి.

– 'న్యూ ఇండియా సమాచార్' నుంచి



టర్కీతో స్నేహానికి మాల్దీవ్స్

నూతన దేశాధ్యక్షుడిగా మహమ్మద్ ముయిజ్జు ఎన్నిక కావడంతో భారత్ – మాల్దీవుల సంబంధాలు నూతన మలుపు తిరిగాయి. తనకు ముందు ఉన్న అధ్యక్షుడు ఇబ్రహీం సోలీహ్ అనుసరించిన 'మొదట భారత్' అన్న విధానాన్ని తిప్పికొడతానంటూ అధికారంలోకి దూసుకు వచ్చిన ముయిజ్జు, అధికారం చేపట్టగానే, మాల్దీవ్స్ నుంచి భారత దళాలను ఉపసంహరించుకోవలసిందిగా భారత ప్రభుత్వానికి అధికారికంగా విజ్ఞప్తి చేశారు.

మాజీ అధ్యక్షుడు యమీన్ ఎన్నికల బరిలోకి దిగడానికి వీలులేదంటూ సుప్రీం కోర్టు నిషేధించడంతో పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ (పిఎన్‌సి), గత అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్‌కు చెందిన పీపుల్స్ పార్టీ ఆఫ్ మాల్దీవ్స్ (పిపిఎం) కలిసి ప్రోగ్రెసివ్ కాంగ్రెస్ అన్న పేరుతో పోటీ చేశాయి.

చైనా అనుకూల నాయకుడు, 2018లో అధికారాన్ని కోల్పోయిన యమీన్ 'ఇండియా ఔట్' (భారత్ నిష్క్రమించు) అన్న ప్రచారం ప్రారంభించారు. ఉతురుతిల పల్లు నావికా కేంద్రం వద్ద ఒక కొత్త రేవును నిర్మించి, నిర్వహించడంపై సోలిహ్ నేతృత్వంలో భారత్, మాల్దీవులు ఒక ఒప్పందంపై సంతకం చేయడంతో ఈ ప్రచారం ఊపందుకుంది. భారత్ 50 మిలియన్ డాలర్ల రుణాన్ని ఇచ్చింది. ఈ రేవు మాల్దీవుల జాతీయ రక్షణ దళాల (ఎండిఎన్ఎఫ్) సామర్థ్యాలను పెంచడంతో పాటు, విస్తృతమైన దాని ప్రత్యేక ఆర్థిక మండలాల పర్యవేక్షణను మెరుగుపరుస్తుంది. గత కొద్ది సంవత్సరాలలో భారత్ 1000కి పైగా ఎండిఎన్ఎఫ్ దళాలకు శిక్షణను ఇవ్వడమే కాక, 70శాతం శిక్షణ అవసరాలను నెరవేరుస్తోంది.

సోలిహ్ ప్రభుత్వం నిర్మిస్తున్న నావికా కేంద్రం అంతిమంగా భారత్ సైనిక స్థావరం అవుతుందంటూ ఎన్నికల ప్రచారంలో భాగంగా, యమీన్, ముయిజు మావే ప్రచారం చేశారు. వాస్తవానికి అక్కడ ఉన్న 77మంది భారతీయ సిబ్బందిలో 50మందికి ధ్రువ హెలికాప్టర్లను నిర్వహించే బాధ్యతను భారత్ అప్పగించగా, మిగిలినవారంతా డోర్నియర్ విమాన నిర్వహణలో మునిగి ఉన్నారు. అక్కడ మోహరించిన భారతీయ సొత్తు అంతా కూడా వైద్యపరమైన అత్యవసరాలు, తరలింపులు, రక్షణ ఆపరేషన్లు, మాదకద్రవ్య అక్రమ రవాణాదారుల జాడలను పట్టడం, ఎండిఎన్ఎఫ్‌కు సహాయంగా సముద్రతీర నిఘా కోసం ఉన్నాయి.

మాల్దీవుల జెండాతో ఎండిఎన్ఎఫ్ నిర్వహించే భారతీయ వనరులను 2019 నుంచి ఇప్పటి వరకూ 976 మిషన్లలో ఉపయోగించారు. నిజానికి, ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి రిజిజుతో మాట్లాడుతూ, వైద్యపరమైన తరలింపుల విషయంలో భారత ఆస్తుల తోడ్పాటును అధ్యక్షుడు ముయిజ్జు అంగీకరించారు. తమ సార్వభౌమాధికారానికి ముప్పు అన్న సాకు చూపి భారత దళాలను బహిష్కరిస్తామన్న హామీ కారణంగా ముయిజ్జూ భారతీయ ఆస్తుల తొలగింపుకు, సోలిహె పాలనలో చేసుకున్న దాదాపు 100 ఒప్పందాలను సమీక్షించేందుకు ఉత్తర్వులు జారీ చేశారు.

మూడొంతుల ప్రపంచ వాణిజ్యానికి మార్గంగా ఉన్న తూర్పు పడమర షిప్పింగ్ లేన్లు పక్కగా స్థితమైన మాల్దీవులు భౌగోళికరాజకీయంగా కీలకమైంది. గత దశాబ్దంలో భారత్ నుంచి చైనా పక్షంలో చేరడం ద్వారా మాల్దీవులు ప్రాంతీయ పోటీలో ఒక కీలకాంశంగా మారింది. అయితే, ముయిజ్జు భారత వ్యతిరేక వైఖరి మరొక రకమైన వదంతులకు దారి తీసింది. భారత్ దళాల స్థానంలో చైనా దళాలను తీసుకువస్తారన్న భావన రావడంతో, "భౌగోళిక రాజకీయ శత్రుత్వంలో చిక్కుకునేంత పెద్దది మాల్దీవులు కాదు" అంటూ ఒక ఇంటర్వ్యూలో ముయిజ్జు స్పష్టీకరించారు.

సాధారణంగా ఎన్నికైన తర్వాత మాల్దీవుల అధ్యక్షుడు పొరుగుదేశాలలో పర్యటిస్తాడు, అందులో తొలుత భారత్ పర్యటన ఉంటుంది. ఆ సంప్రదాయానికి ముయిజ్జు స్వస్తి పలికి టర్కీలో అధికారికంగా పర్యటించారు. ఈ పరిణామానికి విస్మరించలేని రెండు ప్రధాన కోణాలు ఉన్నాయి – మొదటిది, బహిర్గతంగా కనిపించే భౌగోళిక రాజకీయ కోణం, రెండవది, తక్కువగా అంచనా వేసే మత పరమైన సంబంధం. విదేశాంగ విధానాన్ని భారత్, చైనాల గుప్పిట నుంచి తప్పించి ముయిజ్జు నూతన మార్గంలో ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. నాయకత్వ మార్పుతో మాల్దీవుల విదేశాంగ విధానంలో వస్తున్న భారీ మార్పులు ఇతర దేశాలు ఆలోచనలో పడేలా చేస్తున్నాయి.

క్షీణిస్తున్న విదేశీ మారక నిల్వలను మరింత దిగజారకుండా కాపాడుకోవడం, ఏడాదిలో మిగిలిన 45 రోజుల బడ్జెట్ వ్యయం కోసం 200 మిలియన్ డాలర్లను సేకరించడం అన్నది తక్షణ సవాలుగా మారడంతో ముయిజ్జు పలు దేశాలతో చర్చలను ప్రారంభించారు. భారత్ డిసెంబర్ నెల కోసం ఇస్తున్న 71 మిలియన్ డాలర్ల రుణానికి అనుబంధంగా, విదేశాంగ మంత్రి నేతృత్వంలోని బడ్జెట్ కమిటీ మధ్యప్రాచ్య దేశాలు సహా తమ విదేశీ భాగస్వాములతో చర్చలను ప్రారంభించింది. అధికారికంగా పదవీ స్వీకారం చేయకుండానే ముయిజ్జు వివిధ దేశాలలో పర్యటించి, మాలే ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు కోసం యుఎఇ నుంచి 80 మిలియన్ డాలర్లను సేకరించగలిగారు. పర్యాటకం, విద్య, వైమానిక అనుసంధానం, పరస్పర పెట్టుబడులలో సంభావ్య సహకారం, చర్చలపై టర్కీ ఆసక్తిని ప్రదర్శించడం, అధ్యక్షుడు ఎర్డోగాన్ వ్యక్తిగతంగా ఆహ్వానించడంతో ముయిజ్జు తన తొలి అధికారిక పర్యటనగా టర్కీకి వెళ్లారు.

టర్కీ, మాల్దీవులు మధ్య దౌత్యపరమైన

మాల్దీవుల అధ్యక్షునిగా ముయిజ్జు ప్రమాణ స్వీకారం తర్వాత ముచ్చటిస్తున్న కేంద్ర మంత్రి రిజిజు

ఉబలాటం

డా. రామహరిత

సంబంధాలు 1979లో ఏర్పడ్డాయి. అయితే, 2004 సునామీ అనంతరం నాటి ప్రధాని ఎర్డోగాన్ పర్యటనతో ఊపందుకున్నాయి. ఫలితంగా, మంత్రివర్గ ద్వైపాక్షిక పర్యటనలు, ఒఐసి (ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కంట్రీస్) సమన్వయం అన్నవి ఈ సంబంధాలను సుస్థిరం చేశాయి.

ఉమ్మడి ఆర్థిక కమిటీని ఏర్పాటు చేసేందుకు 2021లో మాల్దీవులు, టర్కీ ఒక అంగీకారానికి వచ్చి, వీసా రహిత ప్రయాణానికి గల అవకాశాలను అన్వేషించాయి. ఈ చర్చలు మత సహకారం, మాలే, మాల్దీవుల ప్రధాన విమాశ్రయం వెలనాను కాజ్‌వే బ్రిడ్జి ద్వారా అనుసంధానం చేసే హుల్‌హుమలే ద్వీపం పై ఇస్లామిక్ కేంద్రాన్ని నిర్మించడంపై దృష్టి కేంద్రీకరించాయి.

అభివృద్ధిలో భాగస్వామ్యం మాత్రమే కాకుండా, ముయిజ్జు టర్కీలో పర్యటించడానికి ప్రధాన కారణం మతపరమైన లంకె అనే చెప్పాలి. ఇస్లామిక్ ఖిలాఫత్‌ను ఏర్పాటు చేయాలన్న నయా ఒట్టమాన్ స్వప్నాన్ని సమర్థించి వాదిస్తూ, ఇస్లాంకు ఆదర్శ నమూనా టర్కీ అని పేర్కొన్నారు. మతమనే ముడితో అనుసంధానమై, నూటికి నూరు శాతం ముస్లింలు ఉన్న అతి చిన్న రాజ్యమైన మాల్దీవులు టర్కీతో తన సంబంధాలను కాపాడుకోవాలని భావిస్తోంది. పాలన, పరిపాలనకు ఇస్లాం చట్టం అన్నది ఆధారంగా ఉండటాన్ని 1932లో రూపొందించిన మాల్దీవుల రాజ్యాంగం తప్పనిసరి చేస్తుండగా, రాజకీయ సంస్కరణలు, నూతన సవరణలతో కూడిన 2008 రాజ్యాంగం, ఆర్టికల్ 8 (డి) కింద, 'ఒక ముస్లిమేతరుడు మాల్దీవులు పౌరుడు కాలేడు' అంటూ ప్రకటించారు. కేవలం నున్నీ ముస్లింలకే భూయాజమాన్యం, పౌరసత్వం ఇస్తారు.

మాల్దీవుల అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం ఉన్న, ఈజిప్టులోని అల్- అఝర్ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన అబ్దుల్ గయూమ్, రాజీలేని ఇస్లామ్‌ను ప్రతి పాదించి, 2004 సునామీ తర్వాత సౌదీ ఆర్థిక సహాయంతో పాటు వహాబీ సిద్ధాంతం దేశంలోకి ప్రవేశించేందుకు అనుమతించారు. విప్లవాత్మక వహాబీ సిద్ధాంతం వేగంగా ద్వీపసమూహంలో వేళ్లూనుకుంది. గయూమ్ అనంతరం నషీద్ అధికారంలోకి వచ్చారు. బహుళపార్టీ వ్యవస్థను ప్రవేశపెట్టిన తర్వాత, ప్రజాస్వామ్య రీతిలో ఎన్నికను గెలిచిన నషీద్, ముస్లిం బ్రదర్‌హుడ్‌ను పోలిన అధలాత్ పార్టీ సహా అనేక పార్టీలతో కలిసి విస్తృతమైన కూటమిని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పర్యాటకం, ఆరోగ్యం, విద్య వంటి విషయాలలో ఇజ్రా యెల్‌తో సహకార ఒప్పందాలపై సంతకాలు చేసినందుకు నషీద్‌కు వ్యతిరేకంగా అధలాత్ పార్టీ ప్రజా నిరసనలను రెచ్చగొట్టడం, ఆయన రాజీనామాకి దారి తీసింది. ఒక యాక్టివిస్ట్ ఇమేజి ఉన్న నషీద్‌ను పాశ్చాత్య అనుకూలుడు, సెక్యులర్ అని భావించేవారు. తన యోగ్యతలను రుజువు చేసుకునేందుకు తర్వాతి అధ్యక్షుడు వహీద్ జిఎంఆర్ గ్రూపుతో చేసుకున్న అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాజెక్టును రద్దుచేసి, పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌కు ఆతిథ్యమిచ్చారు.

ఇస్లాం పరిరక్షకునిగా తనను తాను ప్రదర్శించుకున్న గయూమ్ సోదరుడు అబ్దుల్లా యమీన్ 2013లో ఇస్లామిస్టుల మద్దతుతో అధికారంలోకి వచ్చారు. 2015లో సౌఫాన్ గ్రూపు నివేదిక ఆధారంగా మత సంప్రదాయవాదం ఎంత బలమైన ప్రభావాన్ని కలిగి ఉందో అంచనా వేయవచ్చు. నివేదిక ప్రకారం సిరి యాలో పోరాటానికి వెడుతున్న వారి అంతర్జాతీయ తలసరి చిట్టాలో మాల్దీవులు మొదటి స్థానంలో ఉంది. 2017 నుంచి ద్వీపంలో తీవ్రవాదదాడులు పెరిగాయి. 2018లో అధికారంలోకి వచ్చిన ఇబ్రహీం సోలిహ్ ఈ ఇస్లామిక్ తీవ్రవాదులను ఎదుర్కొని, పిటిఎ (తీవ్రవాద నిరోధక చట్టం 1990) కింద 17 సంస్థలను గుర్తించారు.

ఐఎస్ఐఎస్ నడిపే వాయిస్ ఆఫ్ హింద్ పత్రిక మాల్దీవువాసులను జిహాద్‌లో చేరి, మాల్దీవులు (భారత్) లో కూడా తీవ్రవాద చర్యలకు పాల్పడమని బహిరంగంగా పిలుపిచ్చింది.

అధలాత్ పార్టీ నుంచి తన రాజకీయ కెరీర్‌ను ప్రారంభించిన ముయిజ్జు. యమీన్‌తో చేతులు కలిపి భారత్ నుంచి మాల్దీవులను దూరం చేసి తన ఇస్లామిక్ అనుకూల వైఖరిని మెరుగుపెట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు. యమీన్‌ను అనర్హుడిగా ప్రకటించిన అనంతరం ఎన్నికలలో అధ్యక్ష అభ్యర్థిగా అనుకోకుండా ముయిజ్జు ప్రవేశించారు. ఆయన అధికారాన్ని చేపట్టిన కొద్ది రోజులకే కూటమిలో చీలికలు ప్రారంభమయ్యాయి. నూతన పార్టీని ఏర్పాటు చేసేందుకు యమీన్ రాజీనామా చేయడంతో ప్రోగ్రెసివ్ పార్టీ ఆఫ్ మాల్దీవ్స్ బహిరంగంగా బయటకు వచ్చింది. ఫిబ్రవరి 2024లో కీలక పార్లమెంటరీ ఎన్నికల తర్వాత కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడికి మద్దతు అవసరం. ఆయన టర్కీ పర్యటన భారత్‌పై ఆధారపడడాన్ని తగ్గించడమే కాక మధ్య ప్రాచ్య దేశాలతో సన్నిహిత సంబంధాలు, ఇస్లామిస్టులను ఆకర్షించడమనే జంట లక్ష్యాలను సాధించడం కోసం చేపట్టిందే.

దౌత్యపరమైన సంబంధాలను విస్తృతం చేయాలన్న లక్ష్యం, హిందూమహాసముద్ర ప్రాంతంలో ప్రభావాన్ని పొందాలన్న ఎర్డోగాన్ లక్ష్యానికి అనుకూలంగా ఉంది. పాకిస్తాన్, అజెర్బైజాన్‌లతో త్రైపాక్షిక కూటమిని స్థిరీకరించుకున్న టర్కీ ప్రస్తుతం భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్, మాల్దీవులతో అటువంటి ఒప్పందం చేసుకోవడానికి ఉత్సాహపడుతోంది. ఈ నేపథ్యంలో మాల్దీవులను, టర్కీని సన్నిహితం చేయడంలో పాకిస్తాన్ మౌనంగా పోషించిన పాత్రను పరీక్షించాలి. ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంలో కలిసి టర్కీతో వ్యాపార, ఆర్థిక సహకార ఒప్పందంపై ముయిజ్జు సంతకాలు చేశారు. తూర్పు జెరూసాలెం రాజధానిగా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన పాలస్తీన సృష్టి ద్వారా శాశ్వత శాంతిని సాధించవచ్చని వారు తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు.

లక్షద్వీప్‌లోని మినికాయ్ నుంచి 60 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న మాల్దీవులు తన వ్యూహాత్మక దృష్టికోణాన్ని మార్చుకోవడం వల్ల భారత్‌కు పర్యవసానాలు ఉంటాయి. స్థిరమైన, భద్రత కలిగిన మాల్దీవులు అన్నది ప్రాంతీయ భద్రతకు కీలకం. పొంచి ఉన్న ఇస్లామిస్టు టర్కీ ఉనికి, ఇస్లామిక్ చట్రంలోకి మాల్దీవులు జారుకోవడం అన్నవి నూతన సవాళ్లను లేవనెత్తుతాయి. భారత రక్షణ సహకార సమీక్షను నిలిపి, తీవ్రవాద వ్యతిరేకత, సైబర్ భద్రత, మాల్దీవుల పౌర రక్షణ దళాల శిక్షణను టర్కీ ఇచ్చేందుకు సహకారాన్ని మరింత పెంచుకునే మార్గాలను ముయిజ్జు అన్వేషిస్తున్నారు.

భారత్ 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానంలో మాల్దీవులు ఒక ముఖ్యమైన భాగస్వామి. భౌగోళిక సామీప్యం వల్ల, భారత్ తప్ప మరొక దేశమేదీ 'తొలి ప్రతిస్పందనాత్మక' పాత్రను పోషించలేదు. ఐఒఆర్‌లో టర్కీ ప్రవేశించడంతో, ఈ పరిణామాలను సన్నిహితంగా పర్యవేక్షిస్తూ, దేశీయ భాగస్వాములతో చర్చలను నిర్వహించి, ఏకరూప ఆలోచనలు గల గల్ఫ్ భాగస్వాములతో కలిసి పని చేయాలి. ★

ప్రణబ్ కుమార్తె జ్ఞాపకాలు: కాంగ్రెస్, గాంధీ కుటుంబ



ఇటీవల జరిగిన శాసనసభల ఎన్నికలలో శృంగభంగమైన కాంగ్రెస్‌కు ఆ బాధ నుంచి తేరుకోక ముందే కొత్త తలనొప్పి పట్టుకుంది. ఎన్నికల ఫలితాలు వచ్చీ రాగానే జరిగిన ఐఎన్‌డిఐ కూటమి సమావేశంలోని అనిశ్చితి కూడా పార్టీకి ఆందోళన కలిగించేదిగా అనిపించింది. ఎన్నికలలో ఘోరపరాజయాలు, కూటమి వ్యవహారశైలి కాంగ్రెస్‌ను అతలాకుతలం చేస్తున్న తరుణంలో కొత్త సమస్య తలకు చుట్టుకుని, గాంధీ-నెహ్రూల కుటుంబం పరువు తీసింది.

కాంగ్రెస్ పార్టీ, గాంధీ-నెహ్రూ కుటుంబం, భావి ప్రధానిగా కాంగ్రెస్ భావించే ఆ కుటుంబ వారసుడు రాహుల్ గాంధీ వ్యవహారశైలి, పార్టీ పట్ల నిర్లిప్త వైఖరి, అతడి సామర్థ్యంపైనే కాక, కాంగ్రెస్ సంస్కృతి, రాజీవ్‌గాంధీ, సోనియా తదితరులపై మాజీ రాష్ట్రపతి దివంగత ప్రణబ్ ముఖర్జీ అభిప్రాయాలు ఆయన కుమార్తె శర్మిష్ఠ రచించిన 'ఇన్ ప్రణబ్, మై ఫాదర్-ఎ డాటర్ రిమెంబర్స్' అన్న పుస్తకం ద్వారా వెలుగులోకి వచ్చాయి. కాంగ్రెస్ వాదిగా, నేతగా ఉన్న కాలం నాటి అనేకానేక ఘటనలపై ఆయన తన డైరీలో వ్యాఖ్యానించారు.

రాహుల్‌ను, కాంగ్రెస్‌కు చుక్కానిగా తీర్చిదిద్దాలన్న సోనియా తల్లిప్రేమ, గారాబం ఎక్కువైన రాహుల్ వ్యవహారశైలి ఇప్పటికీ పార్టీలోని సీనియర్ నాయకులనేకుల బీపీ పెంచుతూనే ఉంది. సోనియా వైఖరి సామూహిక ఆలోచన, నిర్ణయాలు చేయడానికి వ్యతిరేకంగా ఉందంటూ కాంగ్రెస్‌కు చెందిన 23 మంది సీనియర్ నాయకులు పార్టీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని 2020లో రాసిన లేఖ ఎటువంటి పరిణామాలకు దారి తీసిందో అందరికీ తెలిసినదే. ఈ క్రమంలో ప్రణబ్ అభిప్రాయాలు ప్రాముఖ్యతను సంతరించు కుంటాయని వేరే చెప్పనవసరం లేదు.

ఒక కాంగ్రెస్‌వాదిగా ఎవరితోనూ పంచుకోని తన ఆవేదనను, అభిప్రాయాలను ప్రణబ్ ఎంత శ్రద్ధగా నమోదు చేశారో, దానిని అంతటి తటస్థ వైఖరితో ఆయన కుమార్తె శర్మిష్ఠ యథాతథంగా ప్రచురించేందుకు శ్రమపడి, యూపీఏ కాలంలో చీకట్లో ఉండిపోయిన అనేక విషయాలను వెలుగులోకి తెచ్చారు. 1960ల నుంచే ఎంతో శ్రద్ధగా డైరీ రాయడాన్ని ముఖర్జీ అలవాటు చేసుకున్నారు. ప్రణబ్ డైరీలలో నమోదు చేసిన అంశాలు, కాలక్రమంలో తను భిన్న అంశాలపై జరిపిన సంభాషణల ఆధారంగానూ ఈ పుస్తకాన్ని రచించినట్టు ఆమె పలు ఛానెళ్లకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో తెలిపారు.

మరణించడానికి నెల ముందు, అంటే జులై 28, 2020లో ప్రణబ్, "కేవలం గాంధీ-నెహ్రూ కుటుంబం రాజకీయ వినోదం కోసం కాంగ్రెస్‌ను ఓ మైదానంగా మార్చడంతోనే పార్టీ తన ప్రజాస్వామిక స్వభావాన్ని కోల్పోయింది. అదే దేశంలోని ప్రభుత్వ పాలనా పద్ధతిని ప్రభావితం చేసింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులే 37 ఏళ్లపాటు కాంగ్రెస్ అధ్యక్ష పదవిని నియంత్రించడం అత్యంత నీచమైన ఆధిపత్యం. ఆ కుటుంబం నేడు సంస్థకు జవసత్వాలను ఇవ్వకుండా దాని బలాన్ని తినేస్తోంది. 2001-2003 వరకు సోనియాజీ పాక్షికంగా వేసిన పునాదిని (బేస్) 2004 నుంచి సోనియాగాంధీ, రాహుల్ కోల్పోయారు. ఇందుకు కారణం, ఇతర ప్రాంతీయ పార్టీలతో కాంగ్రెస్ నేతృత్వంలో కేంద్రంలో ఏదో ఒకరకంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం పట్ల మాత్రమే వారు ఎక్కువగా ఆసక్తి చూపడం" అని తన డైరీలో రాసుకున్నారు.

ఈ మాజీ రాష్ట్రపతికి అత్యంత ఆగ్రహం తెప్పించినది - 2013లో దోషారోపిత రాజకీయ నాయకులను కాపాడాలనే యత్నంతో జారీ చేసిన ఆర్డినెన్స్‌ను బహిరంగంగా చించివేయడం. అతడి రాజకీయ అపరిణతిపై ముఖర్జీ తీవ్ర విమర్శలు చేశారు. ఆ సందర్భంగా ఆయన తన డైరీలో, "అజయ్ మాకెన్ పెట్టిన విలేకరుల సమావేశంలోకి దూసుకువచ్చి, కేబినెట్ నిర్ణయాన్ని అర్థం లేనిదానిగా (రాహుల్) అభివర్ణించాడు. ఇది ఎంత మాత్రం తగని పని. రాహుల్ గాంధీకి గాంధీ-నెహ్రూ వంశపు అహంకారం, పొగరు వచ్చినా, రాజకీయ చతురత రాలేదు" అని ఘాటుగానే విమర్శించారు. ఈ వ్యాఖ్యలు వాస్తవానికి అద్దం పట్టినా, రాహుల్ రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేవే.

వాస్తవానికి ఆ ఆర్డినెన్స్‌ను శిక్ష పడిన ఆర్జేడీ అధిపతి లాలూ యాదవ్ వంటి వారిని అనర్హత వేటు నుంచి తప్పించేందుకు నాటి యూపీఏ ప్రభుత్వం రూపొందించిందేనన్న వాదనా ఉంది. ఆ ఆర్డినెన్స్‌పై ఎటువంటి చర్యలు తీసుకోవద్దంటూ కపిల్ సిబాల్, అహ్మద్ పటేల్ నుంచి తన కార్యాలయానికి ఎలా కాల్స్ వచ్చాయో ముఖర్జీ నమోదు చేశారు. అయితే, కూటమి భాగస్వాములను రాహుల్ చర్యలు ఎలా ప్రభావితం చేస్తాయో అని ముఖర్జీ ఆలోచనలో పడ్డారు.

ఈ వార్తను తండ్రికి మొదట తెలిపింది తనేనంటూ, "చాలాకాలం తర్వాత నా తండ్రి తీవ్ర ఆగ్రహానికి గురికావడం చూశాను! ఆయన ముఖం కందిపోయి, ''తను (రాహుల్) ఎవరను కుంటున్నాడు? కేబినెట్ సభ్యుడు కాదు. అలాంటప్పుడు ఒక కేబినెట్ నిర్ణయాన్ని బహిరంగంగా అలా ఎలా చించేయగలడు? ప్రధాన మంత్రి విదేశాలలో ఉన్నారు. తన చర్యలు ప్రధానమంత్రిపైనా, ప్రభుత్వంపైనా ఎటువంటి ప్రభావం చూపుతాయో, దానికి ఎలాంటి పర్యవసానాలుంటాయో అతడికి ఏమైనా అర్థమవుతోందా? ప్రధానమంత్రిని ఇలా అవమానించే హక్కు అతనికి ఎక్కడిది?" అంటూ ఆవేశపడ్డారు. రాహుల్ వెర్రికూతలు, చేష్టలే కాంగ్రెస్‌కు తిలోదకాలు ఇచ్చేశాయని ముఖర్జీ భావించారని శర్మిష్ఠ పేర్కొన్నారు.

తన ప్రభుత్వం పట్ల బహిరంగ తిరస్కారాన్ని పార్టీ ఉపాధ్యక్షుడు ప్రదర్శించాడు. అటువంటప్పుడు నీకు ప్రజలు మళ్లీ ఎందుకు ఓటు వేయాలంటూ, నాడు ఢిల్లీ కాంగ్రెస్ యూనిట్‌లో చురుకుగా పని చేస్తున్న శర్మిష్ఠను ప్రశ్నించారు. ఆ ఆర్డినెన్స్‌ను జారీ చేయవద్దంటూ పార్టీలో సభ్యులకు నచ్చచెప్పేందుకు రాహుల్ తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, ఎవరూ అతడి మాటను వినలేదని తాను తండ్రికి చెప్పడానికి ప్రయత్నించడాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. "నేను ఈ విషయాన్ని నా తండ్రికి చెప్పినప్పుడు, తన ఇన్నేళ్ల

రాజకీయాలు, పార్టీలో ప్రభావవంతమైన స్థానం ఉన్నప్పటికీ, ఎటువంటి నాటకీయతకూ పాల్పడ కుండా రాహుల్ తన సహచరులకు నచ్చచెప్పలేక పోయాడంటే, బహుశ రాజకీయాలు అతడికి తగినవి కావేమో అటూ ఆయన తీవ్రంగా స్పందించారు" అని అన్నారు

రాహుల్ గాంధీకి రాజకీయంగా పరిణితి లేదని, అందుకే బహుశ అతడు ఊహాత్మక యుద్ధంలో (బాటిల్ ఆఫ్ పర్సెప్షన్)లో ఓడిపోతున్నాడని ప్రణబ్ అన్నారు. ఈ ఘటన తర్వాత ఆయనకు రాహుల్‌పై ఉన్న విశ్వాసం సన్నగిల్లింది. ప్రణబ్ ముఖర్జీ అంచనా ప్రకారం గాంధీలు– సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలు ఒకరినొకరు తప్ప ఇంకెవరినీ పూర్తిగా విశ్వసించరు.

391 పేజీలు ఉన్న ఈ సుదీర్ఘ గ్రంథం పూర్తిగా రాహుల్ గాంధీపై విమర్శలే గుప్పించడానికే పరిమిత మైందనుకుంటే పొరపాటే. అనేక సందర్భాలలో, రాహుల్, 'చాలా మర్యాదస్తుడు,' 'ప్రశ్నల పుట్ట' అని ముఖర్జీ ప్రశంసించారు. ఇవన్నీ రాహుల్‌కు అధ్యయనం పట్ల ఉన్న ఆసక్తికి సంకేతాలని ఆయన భావించారు. కానీ, 'రాజకీయంగా రాహుల్ ఇంకా పరిణితి చెందవలసిన అవసరం ఉంద'ని కూడా ముఖర్జీ గమనించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రణభ్ భారత రాష్ట్రపతి అయిన తర్వాత కూడా

వాస్తవికతలు

రాహుల్ ఆయనను రాష్ట్రపతి భవన్‌లో కలుసు కుంటూనే ఉండేవారు. కేబినెట్‌లో చేరి, పాలనలో స్వీయ అనుభవాన్ని గడించవలసిందిగా ముఖర్జీ అనేక పర్యాయాలు రాహుల్‌కు సలహాలు ఇస్తూ ఉండేవారు. ఇటువంటి సందర్భంలోనే ఒకసారి, మార్చి 25, 2013న," అతడికి (రాహుల్) విస్తృత విషయాంశాల మీద ఆసక్తి ఉంది కానీ ఒక అంశం నుంచి మరొక దానిపైకి వేగంగా దృష్టి మరలుస్తాడు. అతడు ఎంత విన్నాడో, ఎంత అర్థం చేసుకున్నాడో నాకు తెలియదు" అంటూ పేర్కొన్నారు.

జులై 15, 2013లో రాహుల్ ఆయనతో కలిసి భోజనం చేశాడు. కాంగ్రెస్‌ను వ్యవస్థాగతంగా సంస్కరించేందుకు తన ప్రణాళికలను గురించి వివరణాత్మకంగా రాహుల్ చెప్పారని ముఖర్జీ తన డైరీలో రాసుకున్నారు. ఆ ప్రణాళికలు ఏమిటన్నది రాయనప్పటికీ, సవాళ్లను ఎదుర్కొనేందుకు రాహుల్ ఆత్మవిశ్వాసంతో ఉన్నట్టు కనిపించాడని మెచ్చు కున్నారు. రెండు నెలల తర్వాత రాహుల్ ఏం చేయ బోతున్నాడో (ప్రభుత్వ ఆర్డినెన్స్‌ను చించివేయడం) ముఖర్జీకి తెలిసి ఉంటే ఆ పని చేయవద్దంటూ బలంగా సలహా ఇచ్చి ఉండేవారు.

వీటన్నింటినీ మించి 2014 లోక్‌సభ ఎన్నికలలో పార్టీ పరాజయం పాలైన తర్వాత రాహుల్ తరచు పార్లమెంటుకు గైర్హాజరు కావడం పట్ల తన తండ్రి బాధపడ్డారని శర్మిష్ఠ అన్నారు.

ప్రధానమంత్రి పదవి ఇస్తారనుకోలేదు

తనను ప్రధాన మంత్రిని చేస్తారనే ఆశలు తనకు ఎప్పుడూ లేవంటూ సోనియా ఒక జర్నలిస్టుకు చెప్పిన విషయాన్ని శర్మిష్ఠ గుర్తు చేశారు. "2004లో ప్రధానమంత్రిని కావాలన్న కోరికను సోనియాగాంధీ త్యజించిన తర్వాత, ఎవరు ప్రధానమంత్రి అవుతారనే విషయంపై మీడియాలో ఊహాగానాలు సాగాయి. నా తండ్రి పేరు, మన్మోహన్ సింగ్ పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. నేను ఆయనను ఎంతో ఉత్సాహంతో అయితే నువ్వేనా ప్రధానమంత్రివి అని అడిగాను. కానీ ఆయన లేదు, మన్మోహన్‌సింగ్ అవుతారని సమాధానం చెప్పారు' అని శర్మిష్ఠ వెల్లడించారు.

2009 సార్వత్రిక ఎన్నికలు జరిగే కొద్ది కాలం ముందు తను సంకీర్ణ ప్రభుత్వానికి అనుకూలం కాదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమా వేశంలో రాహుల్ గాంధీ అన్న విషయాన్ని ప్రణబ్ ముఖర్జీ డైరీలో ఎక్కించారు. రాహుల్ తన ఆలోచనలను క్రమబద్ధంగా, సందర్భోచితంగా ఉంచు కోవాలని తన తండ్రి చెప్పారని, తాను ఆయనను కలుస్తానని రాహుల్ గాంధీ చెప్పారని ఆమె పేర్కొన్నారు. 2004–2014వరకు సాగిన యూపీఏ పాలనాకాలంలో ఇరువురు నాయకుల మధ్య పెద్దగా సంభాషణలు సాగలేదని ఆమె అన్నారు.

రాహుల్ ప్రధాని ఆకాంక్షలపై అనుమానాలు

ప్రణబ్ మొగల్ గార్డెన్స్‌లో మార్నింగ్ వాక్ చేసేవారు. మార్నింగ్ వాక్ వేళ, పూజవేళ తనను ఎవరూ కదిలించినా ఆయనకు ఇష్టం ఉండేది కాదు. కానీ, ఒక రోజు ఉదయం మొగల్ గార్డెన్స్‌లో రాహుల్ గాంధీ వచ్చి కలుసుకున్నారు. వాస్తవానికి, రాహుల్ ఆ సాయంత్రం వచ్చి కలుసుకోవలసి ఉందని తనకు తెలిసిందంటూ శర్మిష్ఠ తెలిపారు. నేను ఈ విషయాన్ని తండ్రికి చెప్పినప్పుడు, ఆయన ఎంత మాత్రం ఆశ్చర్యపోలేదు. రాహుల్ గాంధీ కార్యాలయం ఎమ్ఎమ్, పీఎమ్‌కి మధ్య తేడా తెలుసుకోలేనప్పుడు, అతడు ప్రధానమంత్రి ఎలా కాగలడు? అంటూ ఆయన వ్యాఖ్యానించిన విషయాన్ని ఆమె పుస్తకంలో పొందుపరిచారు.

సావర్కర్‌పై సోనియాతో ఏకీభవించని ముఖర్జీ

సావర్కర్ చిత్రాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో పెట్టేందుకు అంగీకరించి నందుకు సోనియా గాంధీ ఫిబ్రవరి 25, 2003 నాటి కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో తనపై ఆగ్రహం వ్యక్తం చేయడం గురించి ముఖర్జీ డైరీలో రాసుకు న్నారు. సావర్కర్ బ్రిటిష్ వారికి క్షమాభిక్ష పిటిషన్లు, తను విధేయుడనంటూ బాండ్లను సమర్పించినవాడనే భావన కాంగ్రెస్‌లో ఉంది. అయితే, "అది అతడి త్యాగాన్నీ, దేశభక్తినీ తగ్గించద"ని సోనియాకు సమాధానం చెప్పినట్టు ముఖర్జీ రాసుకున్నారు. "తర్వాతి సంవత్సరాలలో ఆయన అభిప్రాయాలు ఏమైనప్పటికీ, అతడిని దేశభక్తుడిగా పరిగణించి నందున తాను (పార్లమెంటరీ కమిటీ) సమావేశంలో సావర్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు అంగీకరించానని ఆమెకు స్థిరంగా చెప్పాను" అని కూడా రాశారు.

"వ్యక్తులు మరుగుజ్జులయిపోయారు. సెల్యులార్ జైల్లో సావర్కర్ సోదరులు అనుభవించిన బాధలను ఎవరైనా ఎలా మరచిపోగలరు?" అంటూ దానికి కొనసాగింపుగా రానుకున్నారు ప్రణబ్. ఆ కార్యక్రమాన్ని బహిష్కరించాలని పార్టీ నిర్ణయించింది కనుక తాను హాజరుకానని సోనియాకు హామీ ఇస్తూనే, అది చాలా తప్పుడు నిర్ణయమని విధేయుడైన కాంగ్రెస్‌వాదిగా ముఖర్జీ ఆమెకు చెప్పినట్టుగా తన డైరీలో నమోదు చేశారు. ★

డిసెంబర్ 23 జాతీయ రైతు దినోత్సవం

ఆకాశంలో సగం.. ఆకుపచ్చ చేనులోను

భారత్ వంటి దేశ ఆర్థిక వ్యవస్థలో, అభివృద్ధిలో వ్యవసాయరంగం కీలక పాత్ర పోషిస్తుంది. నిజానికి ప్రధాన జీవనాధారం. 2011 ప్రపంచ బ్యాంక్ లెక్కల ప్రకార దేశ స్థూల దేశీయ ఉత్పత్తిలో 18 శాతం వ్యవసాయరంగం నుండి వస్తుంది. తాజా గణాంకాల ప్రకారం మన గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 84 శాతం మంది మహిళలు వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. అందులో 33 శాతం రైతులు. 47శాతం రైతు కూలీలు.

2009 నాటి ఒక అధ్యయనం ప్రకారం 94 శాతం మహిళా కూలీలు ప్రధాన పంటలు వరి, మొక్కజొన్న, పప్పుధాన్యాల సాగులో పనిచేస్తున్నారు. 3.72. శాతం మంది పండ్లు, గింజలు, పానీయాలు, మసాలా దినుసుల పంటల ఉత్పత్తిలో పనిచేస్తున్నారు. దుక్కి దున్నడం, విత్తనాలు నాటడం, కలుపు తీయడం, కోత కోయడం, కుప్పలు ఎత్తడం మొదలైన సేద్యం పనుల్లో మహిళలదే ఎక్కువ భాగస్వామ్యం. దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలు వ్యవసాయ రంగంలో మూడో వంతు భాగస్వామ్యం కలిగి ఉన్నప్పటికి మహిళలను రైతులుగా అంగీకరించడం లేదు. 2010-12 వ్యవసాయ జనాభా లెక్కల ప్రకారం దేశంలో మొత్తం సాగులో ఉన్న భూమిలో మహిళా రైతులు సాగు చేస్తున్న భూమి 13 శాతం. తెలంగాణలో 34% భూములను మహిళలు సాగుచేస్తున్నారు. వ్యవసాయ కూలీలలో 57శాతం మహిళలు. దేశంలో 74% గ్రామీణ మహిళా శ్రామికులు వ్యవసాయ రంగంలో పని చేస్తున్నారు. మహిళా రైతులు పురుషులతో సమానంగా పని చేసినప్పటికీ వారిని రైతులుగా పరిగణించడం లేదు. చట్టపరంగా సమాన ఆస్తి హక్కు ఉన్నా, ఆచరణకు నోచుకోకపోవడం వల్ల మహిళా రైతులు ఆ హక్కులను అనుభవించలేకపోతున్నారు. విధాన పరమైన చర్చల్లో గాని కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనలో మహిళా రైతులు భాగస్వామ్యం కావడంలేదు.

పెట్టుబడి -మహిళా రైతులు

వ్యసాయానికి పెట్టుబడి ప్రధాన సమస్య. మహిళా రైతులకు సంస్థాగత రుణాలు కూడా లభించడంలేదు. ఇచ్చేందుకు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు ముందుకు రావడంలేదు. రుణ మాఫీ పేరుతో ప్రభుత్వ అనాచరణ వధకాల ప్రకటనల వల్ల రుణాలు సకాలంలో అందక వడ్డీ వ్యాపారుల వద్ద ఎక్కువ వడ్డీకి అప్పులు తీసుకుని చెల్లించలేని స్థితిలో చాలా మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మార్కెట్లో సౌకర్యాలు లేక గిట్టుబాటు ధర లభించక తక్కువ ధరలకే తమ ఉత్పత్తులను అమ్ముకుంటున్నారు. మహిళా రైతులకు మార్కెట్ యార్డుల్లో విశ్రాంతి గదులు, టాయిలెట్ల సౌకర్యం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు.

మహిళా రైతుల ఆత్మహత్యలు

శ్రమ దోపిడీ ఒకవైపు మరోవైపు మహిళా రైతుల ఆత్మహత్యలు తెలంగాణలో పలు జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. గత మూడేళ్లలో దేశ వ్యాప్తంగా జరిగిన మహిళా రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ రెండో స్థానంలో ఉండడం శోచనీయం. ఆత్మహత్యలకు పాల్పడినవారిలో సన్న, చిన్న కారు రైతులే ఎక్కువ. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకుందామని మార్కెట్‌కు వెళితే అనేక సాకులు చెప్పి ధాన్యాన్ని కొనకపోవడం కనిపిస్తుంది. ఆహారధాన్యాల భద్రత, రక్షణ, నిలువ చేసుకునే

సౌకర్యాలు లేక వర్షాలకు తడిసి ముక్క పట్టడం వల్ల తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి ఎదురవుతున్నది. పంటను అమ్ముకుందామని మార్కెట్‌కు వెళ్లిన వెలిగొండ మహిళా రైతు పి. రాజవ్వ, కరీంనగర్ జిల్లా సైదాపూర్‌లో గట్టవ్వ అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారు.

చట్టాలపై అవగాహన కల్పించాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూ పంపిణీ పథకాలలో మహిళలకు ప్రాధాన్యమిస్తూ ప్రవేశపెట్టిన చట్టాల పట్ల మహిళా రైతులకు అవగాహన కలిగించాలి. భూమి మహిళ పేరు మీదకి తేవడంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ సహకరించడం లేదు. ఒకరి పేరు మీద ఉన్న భూ యాజమాన్య హక్కులను మరొకరి పేరు మీద నమోదు చేస్తున్నారు. ఇందువల్ల భూమి ఉన్నప్పటికీ, పట్టా లేక ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ప్రయోజనాలు పొందలేక పోతున్నారు. మహిళా రైతులకు పట్టాలు ఇవ్వడం లేదు. భూమి చూపెట్టకపోవడం వీరికి ఇచ్చిన భూమి హక్కులు సాగుకు అనుకూలంగా ఉండక పోవడం వల్ల చాలా మంది మహిళా రైతులు వ్యవసాయం మానుకుంటున్నారు. మహిళా రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు భూమికి సంబంధించిన రికార్డుల కాలమ్‌లో పురుషులతో పాటు వారి భార్య పేరు తప్పనిసరి చేర్చాలి. మహిళల పేరు మీద ఉన్న భూములు విస్తీర్ణం కమతాల సంఖ్య గుర్తించిన ప్రత్యేక సమాచారం పట్ల మహిళా రైతులకు అవగాహన లేదు. భూమికి సంబంధించిన రెవిన్యూచట్టాల పట్ల అవగాహన కలిగించాలి. షెడ్యూల్ కులాలు, తెగల మహిళా రైతులకు చట్టపరమైన అంశాల మీద పథకాలపై ప్రభుత్వం అవగాహన కల్పించాలి.

హక్కుల రక్షణ

ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకై హరితహారం కోసం పారిశ్రామిక ప్రాజెక్టుల కోసం ఆదివాసీ మహిళలు సాగుచేస్తున్న భూముల్ని గుంజుకొని హక్కులను హరించరాదు. ఆదివాసీ ప్రాంతాలలో 'అటవీ హక్కులచట్టం'లో భాగంగా భూమి మీద వ్యక్తిగత ఉమ్మడి హక్కులను గుర్తిస్తూ మహిళల జీవనాధార హక్కులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రాజెక్టుల నిర్మాణంలో పెద్ద పరిశ్రమల స్థాపనలో భూమిని కోల్పోయిన ఆదివాసీ మహిళా రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వారికి జీవనోపాధి కలిపించాలి.

మహిళా రైతులు సహకార సంఘాలుగా ఏర్పడాలి. సహకార మార్కెటింగ్ ఏర్పరిచి సుస్థిర వ్యవసాయం వైపు వారిని ప్రోతాహించాలి. మహిళలు విత్తన ఉత్పత్తిలో ఎదిగేట్లు ప్రభుత్వం ప్రోత్సహించాలి. మహిళా రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వారికి అధునాతన వ్యవసాయ పనిముట్లను అందించి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి వారి శ్రామిక సామర్థ్యాన్ని పెంచే కార్యాచరణకు పూనుకోవాలి.

మహిళా రైతులు- సంక్షేమ చర్యలు

1. ప్రభుత్వం మహిళా రైతులను రైతులుగా పరిగణించాలి. వ్యవసాయ రుణాలు మంజూరు చేయడానికి స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన మహిళా రైతు బ్యాంకును ఏర్పాటు చెయ్యాలి.

2. వ్యవసాయ విధానాల రూపకల్పనలో మహిళా రైతులకు భాగస్వామ్యం కలిగించాలి.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం, కరీంనగర్

ఉద్యాన వనాల పెంపకంలో మహిళా రైతులకు, రైతు కూలీలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రభుత్వం మహిళా రైతులకు కూలీలకు ఉచిత వైద్య, ఉచిత ఆరోగ్య బీమా సహాయం అందించాలి.

3. న్యాయ సాధికార సంస్థ మహిళా రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించి భూమి హక్కులు, రెవెన్యూ హక్కులుపై అవగాహన చైతన్యం కలిగించి మానవ హక్కుల రక్షణ అనువైన వాతావరణం ఏర్పరచాలి.

4. సమానపనికి సమాన వేతనం ఇచ్చే విధానాన్ని, కనీస వేతనాలు పొందే అవకాశం మహిళా రైతులకు, రైతు కూలీలకు కల్పించాలి.

5. స్త్రీపురుషులకు సమాన ఓటు హక్కు కల్పించినట్లే మహిళా రైతులకు రైతు కూలీలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.

6. మహిళా రైతుల పేరు మీద భూపంపిణీ మొక్కుబడిగా జరిగింది. ఆ హక్కులను స్పష్టంగా నమోదు చెయ్యాలి. గ్రామ స్థాయి నుండి అన్ని స్థాయుల్లో భూమికి సంబంధించిన రికార్డ్ ఫహాని 1బి రిజిస్టర్ వ్యవసాయదారుని కాలమ్‌లో పురుషులతో పాటు వారి భార్యల పేర్లు తప్పనిసరిగా నమోదు చేయాలి. భూమి పై టైటిల్ ఇవ్వాలి.

7. మార్కెట్ యార్డులో మహిళా రైతులకు విశ్రాంతి గదులు మరుగుదొడ్ల సౌకర్యం కలిగించాలి.

8. మహిళా రైతులు తమకు తామే మహిళా స్వశక్తి పొదుపు సంఘాలుగా ఏర్పడి ఆర్థిక స్వావలంబన ఆర్థిక సాధికారిత సాధనకు కృషి చేయాలి.

9. పామాయిల్, కొబ్బరి, మామిడి పండ్ల తోటలు, పౌల్ట్రీల ఏర్పాటులో మహిళా రైతులకు 50 శాతం రిజర్వేషన్ సౌకర్యం కలిగించాలి.

10. మహిళా రైతులకు వ్యవసాయ విద్య, శిక్షణ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే సంస్థలను ఏర్పాటు చెయ్యాలి.

మహిళా రైతులకు, భూమిలేని అన్ని వర్గాల కార్మికులకు, ఒంటరి మహిళలకు అనువైన వ్యవసాయ విధానాలు, అవసరమైన పెట్టుబడులు నిర్దిష్ట కాలంలో ప్రభుత్వం అందించే సమగ్ర వ్యవసాయ విధానాన్ని ప్రకటించాలి. వ్యవసాయంలో ఆత్మ గౌరవంతో హుందాగా కొనసాగటానికి అవసరమైన అవస్థాపన సౌకర్యాలు/ సమకూర్చడంలో ప్రభుత్వం వివిధ శాఖల మధ్య సమన్వయంతో వ్యవసాయ అధికారులు మహిళా రైతుల సంక్షేమ కోసం చర్యలు చేపట్టాలి. వ్యవసాయ సాంకేతికతను అందిపుచ్చుకొని ఆహారోత్పత్తిలో స్వయం స్వమృద్ధి సాధించడంలో మహిళా రైతులు క్రియాశీలక పాత్ర పోషించాలి. అప్పుడే మహిళా రైతుల ఆర్థిక అభివృద్ధి నంక్షేమం సాధ్యమై, వ్యవసాయరంగం పురోగమిస్తుంది. ★

కథ

అయమేవ విధ్వంస్తే...

చాగంటి ప్రసాద్

ద్వారకాధీశ్‌కి సాయంకాల హారతి ఇచ్చే సమయం. ఠంగ్ ఠంగ్ మంటూ ఘంటారావం ద్వారకా పట్టణమంతా వినబడుతోంది. పక్కనే ఉన్న గోమతి నదిలో కొందరు యాత్రికులు స్నానాలు చేస్తున్నారు. సముద్రపు గాలికి గోపురం మీద ఎగురుతున్న కాషాయ రంగు జెండాలు కనపడ్డాయి. అచ్యుత్‌ని తీసుకుని గుడి ముందుకు వచ్చాను. గుడికి రావడం ఇష్టం లేదని వాడి మొహం చెప్తోంది. విధిలేక నాతో వచ్చాడు. స్వామి అంతరాలయం ముందు క్యూలో ఉన్న భక్తులు జై హెూ నంద్ లాల్‌కి"., అంటూ భక్తి పారవశ్యంతో గొంతెత్తి ప్రార్థిస్తున్నారు. నాట్య భంగిమలో ఉన్న నల్లనయ్యని హారతి వెలుగులో దర్శించగానే ఏదో తెలియని అనుభూతి కలిగింది.

అచ్యుత్ కేసి చూశాను. వాడి మనస్సు ఇక్కడ లేనట్టుంది. ఏదో పొగొట్టుకున్న వాడిలా విచారంగా తల వంచుకుని నడుస్తున్నాడు. బయటకి వచ్చి చుట్టూ ఉన్న ఉపాలయాలు చూసి, గుడి ప్రాంగణంలో నేల మీద కూర్చున్నాం. చల్లని గాలి మమ్మల్ని పలకరిస్తోంది.

"ఈ ప్రదేశం ఎంతో ప్రశాంతంగా ఉంది కదూ? అన్నాను ..

"ఊ" .. అంటూ నా కళ్ళల్లోకి చూసి తల వంచేసుకున్నాడు.

"రేపు మరో చోటికి వెడదామా ?"...అడిగాను.

"ఎక్కడికి?" అని అడగలేదు.. బాగా మూడీగా ఉన్నాడు.

"కృష్ణుణ్ణి దర్శించుకున్నాక నీకేమనిపించింది?".. మళ్లీ కదిపాను.

"నాకు.. నాకు ...నాకు చెప్పడం రాదు ". మౌనం వహించాడు.

అనుభూతిని వర్ణించే వయస్సు కాదు కదా వాడిది.. ఈ ప్రశ్న అడగడం.. నాదే తప్పు.. అనుకున్నాను.

"కృష్ణుడు ఎక్కడ పుట్టాడో తెలుసా?"..

"తెలుసు!..జైల్లో పుట్టాడు అంకుల్" అన్నాడు.

వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది



"అవును! చెరసాలలో!.. లోపల సంకెళ్ల బంధనాలతో తల్లిదండ్రులు, బయట భయంకర రాక్షసుల పహారా. చిన్న అలికిడి వినబడినా లోపలికి వచ్చి ప్రాణం తీసేస్తారు. అటువంటి అత్యంత ప్రమాదకరమైన స్థితిలో పుట్టాడు, ఎంత కష్టమో కదా" ? అన్నాను.

"అవును పావం!" అన్నాడు జాలిగా మొహం పెట్టి.

గుడి ప్రాంగణంలో చాలా మంది ధ్యానం చేసుకుంటున్నారు. వాడు దిక్కులు చూస్తూ, వేళ్లతో నేల మీద గీతలు గీస్తూ ఆలోచిస్తున్నాడు. కొంతసేపు అక్కడ గడిపేక....

"నడు!.. టిఫిన్ చేద్దాం".. అంటూ గుడి బయటకు బయల్దేరదీశాను .

నెయ్యి వేసి కాల్చిన వేడి వేడి పుల్కాలు, ఆలుగడ్డల కూర వేసి ఇచ్చాడు హోటల్ వాడు. త్వరగా రూమ్‌కి వెళ్లిపోయి పడుకోవచ్చని కాబోలు!, అచ్యుత్ వాటిని హడావిడిగా నోటిలో కుక్కుకుని తింటున్నాడు, వచ్చిన దగ్గర నుండి నిర్లిప్తంగా ఉంటున్నాడు. ఏ పని చెప్పినా యాంత్రికంగా చేసుకు పోతున్నాడు తప్ప, ఏదీ మాట్లాడడు, బయటకి చెప్పడు. మనసు పెట్టి చేస్తున్నట్టుగా అనిపిం చడం లేదు. రూమ్‌కి చేరాము. బట్టలు మార్చుకుని పక్క మీదకు చేరాను. ఏదో ఒక పుస్తకం చదువుకుంటూ పడుకోవడం నాకలవాటు.. నిద్రకి ఉపక్రమిం చిన అచ్యుత్, గుండెల మీద చేతులు వేసుకుని, కళ్లు తెరుచుకుని పైకప్పు కేసి చూస్తూ ఆలోచిస్తున్నాడు..

కొంతసేపయ్యాక...

"ఇక్కడ ఎన్ని రోజులు ఉండాలి అంకుల్? మా ఊరు ఎప్పుడు పంపుతారు నన్ను?".. నా వైపుకి తిరిగి నెమ్మదిగా అడిగాడు.

"ఏం? ఇక్కడ నీకు నచ్చలేదా?"

"మ్.. మ్ .. అది కాదు". అని ఆగిపోయాడు.

"రేపటి నుంచి కొన్ని ప్రదేశాలకి తీసుకు వెడతా! తర్వాత ఆలోచిద్దాం.. గుడ్ నైట్".. అంటూ లైట్ ఆర్పేసాను.

మర్నాడు రూమ్ నుండి బయటకి వచ్చి ఆలూ పోహా, సమోసా తిని, నా మోటర్ సైకిల్ మీద బెట్ ద్వారక బయలుదేరాం. అచ్యుత్ నిశ్శబ్దంగా దారిలో కనిపించే ఉప్పు మడులు చూస్తున్నాడు.

కొంతసేపటికి "ఓఖా" అనే ఊరి దగ్గర సముద్రపు ఒడ్డుకు చేరాం. బెట్ ద్వారక ఒక చిన్న ద్వీపం. సముద్రపు పాయ దాటడానికి ఒక పెద్ద మోటార్ బోట్ ఎక్కాం. సముద్రం తరంగాలకు అది ఊయలలా ఊగుతోంది. దానిలోకి ఎక్కిన కొంతమంది పిల్లలు పల్లీలు, చిన్నచిన్న బిస్కెట్లు అమ్ముతున్నారు.. వాటిని కొని, సముద్ర తరంగాల మీద ఎగురుతున్న సీగల్స్ అనే సముద్రపు పక్షుల వైపుకు యాత్రికులు విసురుతూంటే, అవి వేగంగా వచ్చి వాటిని ముక్కులతో పట్టుకుంటున్నాయి.

అచ్యుత్ సంభ్రమాశ్చర్యాలతో వాటిని చూస్తున్నాడు. వాడికి ఒక బిస్కట్ పాకెట్ కొనిచ్చాను. బిస్కెట్స్ పైకి విసురుతున్నాడు, అవి "క్రీక్ క్రీక్" మంటూ కూస్తూ బోట్ పైదాకా వచ్చి ముక్కుతో పట్టుకుంటుంటే, వాడి మొహంలో ఆనందం తొంగి చూసింది..

"ఆహారం కోసం అవి శబ్దానికి భయపడకుండా, ధైర్యంగా ఎగురుతూ కావలిసిన తిండిని దక్కించు కుంటున్నాయి. వాటి ధైర్యం ముందు నిలబడలేక "భయం తోక ముడిచింది" అన్నాను.

ఆ మాటకి అచ్యుత్ గట్టిగా నవ్వాడు. వాడి నవ్వు మనోహరంగా ఉంది.

సముద్రపు పాయ దాటి.. బెట్ ద్వారకలో కృష్ణుడు నివసించాడు అని చెప్పబడుతున్న మందిరానికి వచ్చాం. దర్శనం చేసుకుని, బయటకి వచ్చి తిరిగి బోట్ ఆగిన ప్రదేశానికి బయలుదేరాం.

"అంకుల్ ! ఇక్కడొక కృష్ణుడు, నిన్న చూసిన గుడిలో మరో కృష్ణుడు. ఏమిటి తేడా?" అడిగాడు

సందేహంగా.

ఒక చేయి వాడి భుజం మీద వేసి, మరో చేత్తో సముద్రం కేసి చూపిస్తూ .. "ఈ సముద్రం అడుగున ద్వారకా నగరపు అవశేషాలు దొరికాయి. దానిని బట్టి ద్వారకా నగరం శ్రీకృష్ణుడు ఇక్కడే నిర్మించాడని తెలిసింది. ఆయన నివసించే మధుర మీద ఎన్నో దాడులు జరిగినప్పుడు, అక్కడ ఉండడం సురక్షితం కాదని, తన ప్రజల రక్షణ, పరిపాలన కోసం ఇక్కడ కొత్త రాజధాని నిర్మించాడు. కాల క్రమేణ ద్వారక సముద్రంలో మునిగిపోయింది. తర్వాత ఆయన భక్తులు స్వామి విగ్రహం ప్రతిష్టించారు.

నిన్న చూసిన గుడి మూడు వేల ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మిం చినట్టు చారిత్రక ఆధారా లున్నాయి. ఎందరో ఆయన మీద దండయాత్రలు చేసినా, ఎన్నో అడ్డంకులు వచ్చినా చలించకుండా మళ్లీ ఇక్కడ నగరం నిర్మించి పరిపాలన సాగిం చాడుట. కృష్ణునికి ఉన్న పట్టుదల, కార్యదీక్ష గొప్పవి కదా అచ్యుత్ !".

"అమేజింగ్.. అంకుల్".. అన్నాడు మెరుస్తున్న కళ్లతో.

బోట్‌లోకి ఎక్కిన తర్వాత, నానుండి ఎన్నో విషయాలు అడిగి తెలుసు కున్నాడు, నేను నెమ్మదిగా వాడి చదువు, కాలేజీ విషయాలు అడిగాను. ఉత్సాహంగా చెప్తున్నాడు. వాడిని మర్నాడు "గోకుల్ ధామ్‌కు తీపుకువెళ్లాను. అది శ్రీకృష్ణుని నిర్యాణ ప్రదేశం. శ్రీకృష్ణుని కాలి బొటనవేలికి బాణపు మొన గుచ్చుకున్నట్టు ప్రతిష్ఠించిన విగ్రహం, దాని ఎదురుగా క్షమించమని ప్రార్థిస్తున్న కిరాతుని విగ్రహం కనబడ్డాయి. అచ్యుత్ ఆసక్తిగా అక్కడ శిలాఫలకం మీద రాసినది చదువుతున్నాడు.

గుడి బయట సాల వృక్షాల క్రింద కూర్చున్నాం.

"అంకుల్ ! కృష్ణుడు దేవుడు కదా ? ఆయన చనిపోవడం ఏమిటి? దేవుడికి చావుంటుందా?".. సందేహం వ్యక్త పరిచాడు.

"మంచి ప్రశ్న వేశావు! ఎవరికైనా మరణం తప్పదు. సృష్టిలో శాశ్వతమన్నది ఏదీ లేదు.. మనిషి సాధారణంగా చనిపోతే మరణించాడు అంటాం. ఎన్నో గొప్ప పనులు చేసినవాడు చనిపోతే అవతారం చాలించాడు అంటాం అలాంటి వాణ్ణే ఈ ప్రపంచం గుర్తు పెట్టుకుంటుంది. దేవుడు అని గుడి కడుతుంది. పూజలు చేస్తుంది. పుట్టడం, చావడం ఎవరికైనా తప్పవు. గొప్పగా జీవించి చూపించాలి.

కృష్ణుని జీవితమే గొప్ప సందేశం. కన్నతల్లి ఒడిలో చుక్క పాలు కూడా తాగకుండానే, పసిగుడ్డుగా ఉన్నప్పుడే కష్టాల కడలి దాటుకుని, పెంపుడు తల్లి దగ్గర చేరి రేపల్లెలో పెరిగాడు. గొప్ప,పేద అనే తేడా లేకుండా గోవులు కాసే వారితో స్నేహం చేశాడు. రాక్షసమందల దాడినుండి చిన్నతనంలోనే యుక్తిగా తప్పించుకున్నాడు. వీరుడిగా ఎదిగాడు..ఎన్నో అవమానాలు భరించాడు. మొక్కవోని ధైర్యంతో నిలబడ్డాడు. ప్రత్యక్ష యుద్ధం చేయకుండా ధర్మం వైపు నిలబడి పరోక్ష యుద్ధం చేశాడు.

కృష్ణుని జీవితమే గొప్ప సందేశం. కన్నతల్లి ఒడిలో చుక్క పాలు కూడా తాగకుండానే, పసిగుడ్డుగా ఉన్నప్పుడే కష్టాల కడలి దాటుకుని, పెంపుడు తల్లి దగ్గర చేరి రేపల్లెలో పెరిగాడు. గొప్ప,పేద అనే తేడా లేకుండా గోవులు కాసే వారితో స్నేహం చేశాడు. రాక్షసమందల దాడినుండి చిన్నతనంలోనే యుక్తిగా తప్పించుకున్నాడు. వీరుడిగా ఎదిగాడు.. ఎన్నో అవమానాలు భరించాడు. మొక్కవోని ధైర్యంతో నిలబడ్డాడు. ప్రత్యక్ష యుద్ధం చేయకుండా ధర్మం వైపు నిలబడి పరోక్ష యుద్ధం చేశాడు. ఫలితం ఆశించకుండా పని చేయమని చెప్పాడు. ఈ ప్రపంచా నికి.. భగవద్గీత అందించాడు".. వివరించాను.

"భగవద్గీతలో ఏముంటుందంకుల్ ?"

"ధైర్యం!... జీవితంలో ధైర్యం ఉంటే చాలు! ఏది లేకపోయినా పరవాలేదు.. ఎంత డిఫికల్ట్ సిట్యుయేషన్‌లో ఉన్నా ధైర్యంగా ఉంటే బయట పడవచ్చు. అనుకున్నది సాధించవచ్చు. పిరికితనంతో వెనక్కి అడుగు వేసిన అర్జునుడికి ధైర్యం చెప్పి, శత్రువుల మీద యుద్ధం చేయడానికి ప్రేరేపించాడు కృష్ణుడు. అందుకనే ఆయన విశ్వగురువయ్యాడు. ఓటమిని ఎన్నటికీ ఒప్పుకోకూడదు. గెలుపు కోసం కసిగా మళ్లీ పోరాడాలి. అప్పుడు విజయం వాడి ముందు సాగిల పడుతుంది"... అంటూ వాడి మొహంలోకి చూశాను.. అర్థం అయినట్టు తల ఊపి నవ్వాడు. సాయంకాలానికి ఇల్లు చేరాం.. డిన్నర్ చేసిన తర్వాత, అచ్యుత్ చేతిలో వాడి ఫిజిక్స్ పుస్తకం కనబడింది. తీక్షణంగా చదువుతున్నాడు.. లైటు ఆర్పకుండా.. నిద్రలోకి జారుకున్నాను.

కొంతకాలానికి అచ్యుత్‌లో చాలా మార్పు చూశాను. వాడిలో స్తబ్ధత నెమ్మదిగా తొలిగి పోతోందనిపించింది. చదువు మీద శ్రద్ధ పెరిగింది. తెల్లవారుజామున నా కన్నా ముందే లేచి యోగా చేస్తున్నాడు. వాడి పనులు వాడే చేసుకుంటున్నాడు. ఒకరోజు ఇద్దరం కలిసి వంట చేశాం. మరోరోజు వాడు స్వంతంగా వంట చేయడానికి ప్రయత్నిం చాడు. బాగా రాలేదని నిరుత్సాహ పడకుండా మళ్లీ ప్రయత్నం చేశాడు. తర్వాత రోజు బాగా చేశాడు. బంగారానికి పన్నె రావాలంటే ఇంకాస్త పుటం పెట్టాలి అనుకున్నాను.

ఆరోజు కృష్ణాష్టమి. ద్వారక వీధుల్లో చాలా చోట్ల ఉట్టి కొడతారు.. ఇద్దరం బయటికి వెళ్లాము. బాగా రద్దీగా ఉన్న నాలుగు రోడ్ల కూడలి దగ్గర నిలబడి చూస్తున్నాం.

"అసలు ఉట్టి ఎందుకు కొడతారు?" అడిగాడు అచ్యుత్.

"ఈ రోజు ప్రాధాన్యత ఏమిటో తెలుసా ?"

"శ్రీకృష్ణాష్టమి. కృష్ణుని జన్మదినం".. అన్నాడు.

"అవును కదా!. అందుకే, ఆయన బాలకృష్ణుడిగా ఉన్నప్పుడు, ఉట్టి మీద పెట్టిన కుండల్లో పాలు, వెన్న దొంగిలించే చిలిపి పనులు స్మరించుకోడానికి ఇలా చేస్తూ ఉంటారు.. కాని దీనిలో ఒక అంతరార్థం



ఉంది"..

"ఏమిటంకుల్ ?" అడిగాడు ఆసక్తిగా

''ఉట్టిని అందుకోవడానికి ప్రయత్నం చేసినప్పుడల్లా దానికి కట్టిన త్రాడు బాగా పైకి లాగుతారు, మళ్లీ క్రిందకు చేతికి అందేలా దింపి ఆశ పెడతారు. ఎంత ఎత్తుకు లాగినా, ఉట్టిని అందుకోవడానికి మరింత ఎగిరి ఓర్పుగా ప్రయత్నం చేసి చివరకు ఉట్టిని అందుకుంటాం. జీవితంలో పైకి ఎదగడానికి ఆశ ఉండాలి. అదే మనిషిని బ్రతికించే శ్వాస.. ఎంత కష్టమైన లక్ష్యమైనా సాధించాలంటే, ఆశ, శ్రమ, ఓర్పు... మూడూ ఉండాలి... అది దీని అంతరార్థం"... విడమర్చాను.

"ఓహ్ ! చాలా బావుంది అర్థం"... అన్నాడు.

ఊరంతా కోలాహలంగా ఉంది. జనంతో కిక్కిరిసి ఉన్నాయి రోడ్లు. ఇంతలో నా వెనకాల పాకెట్ లోంచి ఎవరో పర్స్ తీస్తున్నట్టు అనుమానం వచ్చి వెనక్కి తిరిగే లోపులో, పర్స్ దొంగిలించిన వాడు అప్పటికే పరుగు పెట్టాడు.. నేను "చోర్ చోర్" అని అరుస్తున్నాను. ఇంతలో అచ్యుత్ వాడి వెనకాలే వేగంగా .. విల్లు నుంచి వదిలిన బాణంలా పరుగెత్తి దొంగ కాళ్లకి అడ్డం పడ్డాడు. వాడు బోర్లా పడ్డాడు... ఇద్దరూ పెనుగులాడుతున్నారు.. జనం గుమిగూడే లోపులోనే వాడు అచ్యుత్‌ని ఒక్క తోపు తోసి క్షణంలో మాయమయ్యాడు.. నేను అచ్యుత్ దగ్గరకు వెళ్లి ..

"వాడి దగ్గర ఏ ఆయుధమైన ఉండుంటే ప్రమాదం కదా.? ఎందుకు అంత రిస్క్ చేశావు?" అంటూ వాణ్ణి పైకి లేపాను. చేతిలో గట్టిగా పట్టుకున్న నా పర్స్ కనిపించింది... నివ్వెరపోయాను.

"వాణ్ని ఎలాగైనా పట్టుకోవాలనిపించింది అంకుల్. ఏదో తెలియని ధైర్యం, ఆవేశం వచ్చాయి నాకు" అంటూ చేతికి అంటుకున్న మట్టిని దులుపు కుంటూ చెప్తూంటే... వాడి మాటల్లో ఆత్మవిశ్వాసం కనబడింది.

అచ్యుత్ వాడింటికి తిరిగి వెళ్లిపోతుంటే, చాలా బెంగగా అనిపించింది.. టిఫిన్ ప్యాకెట్, పళ్లు,వాటర్ బాటిల్ వాడి సీటు మీద పెట్టాను. జేబులో కొంత డబ్బు పెట్టాను.

"వెళ్లగానే నాన్న చేత ఫోన్ చేయించు. బాగా చదువుకోమని నీకు చెప్పనవ సరం లేదు. ఎందు కంటే, కాలం, జీవితం ఎంతో విలువైనవని నువ్వు తెలుసుకున్నావని నా నమ్మకం. ఎల్లప్పుడూ నీ మీద నీకు ప్రేమ, విశ్వాసం ఉండాలి. మన చేతుల్లో ఉన్నదే మనం చేయగలము! అనే సంకుచిత ఆలోచన కన్నా, ఈ ప్రపంచమంతా నాదే అనే విశాల దృక్పథం నిన్ను ఉన్నతమైన స్థానంలో నిలబెడుతుంది "అంటూ భుజం తట్టి ఆల్ ది బెస్ట్ చెప్పాను.

"థాంక్స్ అంకుల్!" నా కాళ్లకి నమస్కరించాడు.

"అరే ఎందుకు?".. అంటూ వాణ్ణి లేపి గుండెలకు హత్తుకున్నాను. ట్రైన్ కదులుతుంటే వాడి

చూశావురా గోవిందు! ఇంటర్ ఫెయిల్ అయ్యాడని, మా అచ్యుత్ గాడు ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. అదృష్టవశాత్తు శైలజ చూసి వాణ్ణి ఆపగలిగింది. అది జరిగినప్పటి నుంచి వాడు చాలా డల్‌గా ఉంటున్నాడు. ఎవ్వరితోను మాట్లాడడం లేదు. తిండి కూడా సరిగ్గా తినడం లేదు, నిద్రపోవడం లేదు. ఉండుండి మళ్లీ ఏ అఘాయిత్యం చేసు కుంటాడోనని భయంగా ఉంది.

మొహంలో చిన్న విచార వీచిక కనబడింది.. వెంటనే సర్దుకుని, నవ్వుతూ చేయి ఊపాడు. నా కంటికి కన్నీటి తెర అడ్డు పడింది.

తాళం తీసి రూమ్‌లోకి అడుగుపెట్టగానే అచ్యుత్ లేని ఇల్లు బోసిగా అనిపిం చింది. వాడి ఆలోచనలు కొన్ని రోజుల వెనక్కి పయనించాయి..

ఆఫీసులో బిజీగా ఉండగా, నా క్లోజ్ ఫ్రెండ్ శేఖర్ ఫోన్ చేసి..

"చూశావురా గోవిందు! ఇంటర్ ఫెయిల్ అయ్యాడని, మా అచ్యుత్ గాడు ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. అదృష్టవశాత్తు శైలజ చూసి వాణ్ణి ఆపగలిగింది. అది జరిగినప్పటి నుంచి వాడు చాలా డల్‌గా ఉంటున్నాడు. ఎవ్వరితోను మాట్లాడడం లేదు. తిండి కూడా సరిగ్గా తినడం లేదు, నిద్రపోవడం లేదు. ఉండుండి మళ్లీ ఏ అఘాయిత్యం చేసు కుంటాడోనని భయంగా ఉంది. ఒక్క గాని ఒక్క కొడుకు, వాడి మీదే ప్రాణాలు పెట్టుకుని బ్రతుకు తున్నాం"... ఏడుస్తూ చెప్పాడు..

"ముందు నువ్వు ఏడువు ఆపు!.. అధైర్య పడకు. నా మాట కాస్త సావధానంగా విను!. ప్రస్తుతం నేను డిప్యూటేషన్ మీద ద్వారకలో ఉన్నాను. ఫ్యామిలీ ఢిల్లీలో ఉన్నారు. నేను ఇక్కడ కొంత కాలం ఉంటాను. మీరు ముగ్గురూ ఇక్కడకు రండి. కొన్ని రోజులు ఇంటికి దూరంగా ఉంటే మంచిది.. మీకు రిలాక్స్‌గా ఉంటుంది".. అన్నాను.

"ఇప్పుడా? ద్వారకా ?".. సందేహం వ్యక్తం చేశాడు.. "నేను చెప్పినట్టు వినండి ఇద్దరూ".. శైలజకి కూడా నచ్చచెప్పాను.

వాళ్లు వచ్చి కొన్ని రోజులు నాతో గడిపారు. తర్వాత..

"అచ్యుత్‌ని నాకు వదిలేయండి.. వాణ్ని తిరిగి పంపించే వరకు ఫోన్ చేయకండి" అని వాళ్లకు నచ్చచెప్పి పంపించేశాను.. నేను కొంతకాలం సెలవు తీసుకున్నాను. ఆత్మహత్యా ప్రయత్నం ఎందుకు చేశావని వాణ్ణి అడగలేదు. వాడికి జీవితం విలువ, కష్టం విలువ తెలియజేయలనుకున్నాను. దగ్గర నుండి గమనించడం వల్ల వాడు అంతర్ముఖుడు, సున్నిత మనస్కుడని తెలుసుకున్నాను. నెమ్మది, నెమ్మదిగా నా దారిలోకి తెచ్చుకున్నాను. ఏ పనైనా మొదలు పెట్టాలన్నా, కొనసాగించాలన్న, చేయలేనేమోననే పిరికితనం వాడికున్న ముఖ్యమైన మానసిక రుగ్మత అని గ్రహించాను. క్రమేపీ తనను తాను మార్చు కున్నాడు. బలహీనతలని జయించాడు. ఇప్పుడు అచ్యుత్ సానబెట్టిన వజ్రం.

శేఖర్ నుంచి ఫోన్.. "అచ్యుత్ ఇంటికి వచ్చేశాడురా! పంపించే ముందు ఫోన్ ఎందుకు చేయలేదు?".. కంగారు పడుతూ అడిగాడు.

"అవసరం లేదు"అంటూ ఫోన్ పెట్టేసాను.

కొత్త అచ్యుత్ వాడు. వాడి గురించి తన కంగారులో అర్థం లేదని తెలుసుకోవడానికి శేఖర్‌కి కొన్నాళ్లు పడుతుంది. ఇంకా ఎదగాలి వీడు.. అనుకుని నవ్వుకున్నాను.

వచ్చేవారం కథ..
గతితప్పిన అక్షరం
- దాట్ల దేవదానం రాజు

చరిత్ర పుస్తకాలు తక్కువ


డా॥ శశిభూషణ్

'భారతదేశానికి ఆకాశమంత చరిత్ర ఉంది. కానీ దానిని నమోదు చేసిన పుస్తకాలు మాత్రం చాలా తక్కువ' అన్నారు కేరళ పురావస్తు పరిశోధకుడు ఆచార్య శశిభూషణ్. దీనికి ఇంకొక వాక్యం కూడా చేర్చుకోవాలి. చరిత్ర పుస్తకాలు తక్కువ అయితే, వాటిని చదివేవాళ్లు మరీ పరిమితం. లేకపోతే ఉత్తరాది వేరు, దక్షిణ భారతదేశం వేరు అంటూ రాజకీయం తప్ప మరే అంశమూ లేని కొన్ని సూత్రీకరణలు వచ్చి ఉండేవి కావు. ఉత్తరాది రాష్ట్రాలని పార్లమెంట్‌లో గోమూత్రం రాష్ట్రాలని ఎద్దేవా చేసేటంత కుసంస్కారం కనిపించి ఉండేది కాదు. దేశమంతా ఒకే సంస్కృతి ఉంది. భారత దేశమంతా ఒకే సాంస్కృతిక వారసత్వం ఉంది. రాజకీయ ఏకత్వం లేదు. తెచ్చుకున్న రాజకీయ ఏకత్వానికి వివేకం, విజ్ఞత అద్దాలన్న ప్రయత్నం ఇప్పటికీ సాధ్యం కావడం లేదు. డిసెంబర్ 10, 11 తేదీలలో హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ సౌత్ ఇండియన్ స్టడీస్ కార్యశాలలో ప్రసంగించిన శశిభూషణ్ ఎన్నో గొప్ప విషయాలను ఆధారాలతో ఆవిష్కరించారు. అవన్నీ భారతదేశ ఐక్యతకీ, సాంస్కృతిక ఔన్నత్యానికి సంబంధించినవే. 'సంప్రదాయపు లోతులు' అన్న అంశం మీద ఆయన ప్రసంగించారు.

ఆచార్య శశిభూషణ్ మొదట మలయాళ సాహిత్య విద్యార్థి. తరువాత పురావస్తు శాస్త్రంలో పరిశోధన చేశారు. అయోధ్య గురించి ఆయన విశేషమైన పరిశోధన చేశారు. కేరళ చరిత్ర ఆధారంగా ఆయన చెప్పిన అంశాలలో శతాబ్దాలుగా ఉత్తర, దక్షిణ భారతదేశవాసుల మధ్య ఉన్న సంబంధ బాంధవ్యాలు, ఆధ్యాత్మిక ఏకాత్మత చర్చకు వచ్చాయి.

సంస్కృతిక భౌగోళిక అంశాలతో ముడిపడి ఉంటుంది. కేరళ చరిత్రను ఒక్క వాక్యంలో నిర్వచించాలంటే– వాణిజ్య అవసరాల కోసం పారతంత్ర్యాన్ని ఆహ్వానించిన ప్రాంతం. వ్యాపారం పేరుతో వచ్చిన అరబ్బులు ఇస్లాంను, పోర్చుగీసు వారు క్రైస్తవాన్ని, చైనీయులు బౌద్ధాన్ని ప్రవేశపెట్టారు. పోర్చుగల్ వారు అప్పుడే గుళ్లు కూల్చారు. అయినా నాటి కేరళ పాలకులు నిరోధించలేదు. నిజానికి హిందువులు ఏకం కాకుండా ఉంచే వ్యూహాలు ఇప్పటికీ అక్కడ అమలవుతున్నాయి. శబరిమలై చరిత్రకు సంబంధించి ఒక నకిలీ శాసనాన్ని కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం కోర్టుకు ఇచ్చింది. దాని గురించి ఒక వర్గం చరిత్రకారులు బయటపెట్టారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. కేరళ ప్రాంతంలో రామాయణం 9వ శతాబ్దం నుంచి జనంలో ఉన్నది. ఇందుకు కారణం 'ఆశ్చర్య చూడామణి' నాటకం. ఇదే కాదు, ఉత్తర భారతదేశంతో దక్షిణాదికి సంబంధమే లేదన్నట్టు వాదించే వారికి సమాధానంగా అనేక రుజువులు కనిపిస్తాయి. శంకరాచార్యులు కాలడి నుంచి కామాఖ్య (అస్సాం) దేవాలయం వరకు యాత్ర చేశారు. అంటే కశ్మీర్, ఈశాన్య భారతం వరకు కూడా ఆయన పాదముద్రలు కనిపిస్తాయి. స్వాతి తిరునాళ్, మార్తాండవర్మ ఆసేతు శీతాచల పర్యంతం అన్న పదం రాశారు. వీరందరికీ అనుసంధాన భాష ఏమిటి? సంస్కృతమే. నిజానికి మలయాళం (తమిళం వలె) సంస్కృతాన్ని ఏనాడూ పరభాషగా చూడలేదు. నలభయ్ శాతం ఆ భాష నుంచి వచ్చిన పదాలే ఉన్నాయి. జోషి మఠం స్థాపించిన శంకర్‌నాథ్ జోషియర్ కేరళ వారే. కింది కులాలలో వస్తున్న విభేదాలను రూపుమాపడానికి ఒక ఆధ్యాత్మిక వేత్తను వెతకవలసిందని డాక్టర్ పర్పుకు సలహా ఇచ్చిన వారు వివేకానందుడు. ఆ అన్వేషణలో లభించినవారే నారాయణ గురు. రాజా రవివర్మ కూడా తరువాత ఉత్తర భారతదేశంతో ఎంతో సాన్నిహిత్యం కలిగి ఉన్నారు. అక్కడి దేవీదేవతల బొమ్మలు కూడా గీశారు. కానీ ఈ సంబంధాన్ని ద్వేషంగా మార్చే పని స్వతంత్ర భారతదేశంలో జరిగింది. ఆ(ఓ)నమ్ పండుగ ఇందుకు ఉదాహరణ. ఆ పండుగను అక్కడ మహాబలి పునరాగమనం పేరుతోను, వామన జయంతి పేరుతోను, ఒక సామాజిక ఉత్సవంగా ముస్లింలు, ఇతర మతాలవారు కూడా నిర్వహిస్తారు. ఈ పండుగలో వాస్తవానికి మాంసాహారం నిషిద్ధం. కానీ కొన్ని ప్రాంతాలలో మాత్రం తింటారు. అదే అలవాటు మొత్తం కేరళ అంతటా పాటింప చేయాలన్న ప్రయత్నం జరుగుతున్నది. ఇది నిస్సందేహంగా హిందువుల మధ్య విభేదాలు తేవడానికే. పట్టణంలో జరుగుతున్న పురావస్తు తవ్వకాలకు కమ్యూనిస్టు ప్రభుత్వం డబ్బులు కుమ్మరించడం కూడా ఇందులో భాగమే.

ఏమిటీ పట్టణం పురావస్తు తవ్వకాలు? ఎందుకు? కేరళలోనే మలబార్ తీరంలో ఉన్న ముజిరిస్(ముసిరి) దగ్గర ఈ తవ్వకాలు జరుగుతున్నాయి. ఇది ఒకప్పటి ఇండో–రోమన్ నౌకాశ్రయ ప్రాంతం. ఈ ప్రాంతాన్ని మొదట ఇనుప యుగానికి చెందిన ప్రజలు ఆక్రమించుకోగా, తరువాత రోమనలు ఆక్రమించారని పురావస్తు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ విధంగా ఈ ప్రాంతం పురాతన భారతీయ పాలకుల అధీనంలో కాకుండా రోమన్‌ల చేతిలోనే ఉన్నదని, వారి సంస్కృతి మాత్రమే వర్ధిల్లిందని చెప్పడం తవ్వకాల వెనుక ఉన్న వ్యూహం. ఆ విధంగా ఒక విభజనను తీసుకురావడమే కమ్యూనిస్టు ప్రభుత్వం ఉద్దేశం. ఇక్కడ చేర వంశీకుల నాణేలతో పాటు రోమన్‌లకు చెందిన బెర్రా సిగిల్లిటా వంటి రకం కుండపెంకులు ఎక్కువ దొరికాయి.

కేరళ మాత్రమే కాదు, తమిళనాడు కూడా ఉత్తరాదిని వేరుగా చూడలేదనే చెప్పవచ్చు. రాజరాజ చోళుడు బృహదీశ్వర ఆలయం కోసం గంగాజలం రప్పించారు. శ్రీలంకలో ప్రతి నదిని దాని అసలు పేరుతో పాటు గంగ అన్న పేరు కూడా తప్పనిసరిగా ఉంటుంది.

అయినా ఈ విషయాలను చర్చకు రానివ్వకుండా ఒక వర్గం చరిత్రకారులు, వామపక్ష ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయి. చరిత్రను వక్రీకరిస్తూ, భారతీయ సంస్కృతికి వక్రభాష్యాలు చెబుతూ హిందువుల మధ్య ఏకత్వం రాకుండా చేస్తున్న ఇలాంటి ప్రయత్నాలను ఆపవలసి ఉంటుంది. అందుకు మార్గం ఆ అంశాలను పరిపూర్ణంగా అధ్యయనం చేయాలి. ఇప్పుడు రాజ్యమేలుతున్న వక్రభాష్యాలకు సమాధానం చెప్పాలంటే చరిత్ర పరిశోధన ఎంతో బలంగా జరగాలి.

సెంటర్ ఫర్ సౌత్ ఇండియన్ స్టడీస్ ఏర్పాటు వెనుక ధ్యేయం ఇదే. కార్యశాలలు, గోష్ఠు, పరిశోధన ద్వారా దక్షిణ భారతదేశ చరిత్రను సమగ్రంగా అందించాలి. అంతేకాదు, ఉత్తర దక్షిణ భారతాలంటూ ద్రవిడ రాజకీయవేత్తలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి కూడా ఈ అధ్యయన కేంద్రం తన వంతు ప్రయత్నం చేస్తున్నది. దక్షిణ భారతదేశానికీ, ఉత్తర భారతదేశానికీ రాజకీయ ఏకత్వం కొంతకాలం లేకున్నా, సాంస్కృతిక ఏకత్వం చిరకాలం వర్ధిల్లిన సంగతిని ఉత్తర భారతదేశ వాసులకు తెలియచెప్పడం కూడా ఈ సంస్థ లక్ష్యాలలో ఒకటి. ★

భారత క్రికెట్ నియంత్రణ మండలి తన రికార్డులను తానే అధిగమించుకొంటూ దూసుకుపోతోంది. ప్రపంచంలోనే అత్యంత భాగ్యవంతమైన క్రికెట్ బోర్డుగా చరిత్ర సృష్టించింది. క్రికెట్ అంటే ఒకప్పుడు ఇంగ్లండ్ పేరు మాత్రమే వినిపించేది. అయితే, క్రికెట్ పేరు తలచుకోగానే ఇప్పుడు వినిపించే ఏకైక పేరు భారత్. ప్రపంచ క్రికెట్‌కే జీవనాడిగా, కేంద్రబిందువుగా, వేల కోట్ల రూపాయలు సమకూర్చే ఆదాయ వనరుగా, అంతర్జాతీయ క్రికెట్ ఖజానాగా భారత క్రికెట్ నిలుస్తూ వస్తోంది.

అంతై..ఇంతై... అంతింతైన బీసీసీఐ!

ప్రపంచంలోనే అత్యంత భాగ్యవంతమైన క్రికెట్ బోర్డుగా ఉన్న భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ని డిసెంబర్ 1928, 4న నాటి మద్రాసు నగరంలో తమిళనాడు సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్టు ప్రకారం ఏర్పాటైంది. మరో ఐదేళ్లలో శత వసంతాల వేడుకలు జరుపుకోనున్న బీసీసీఐ తొలిరోజుల్లో నిధుల లేమితో కటకటలాడినా కాలానుగుణంగా తనను తాను మార్చుకొంటూ ఎదుగుతూ వచ్చింది.

ప్రభుత్వం నుంచి పైసా ఆశించకుండా తిరిగి ప్రభుత్వానికే వేలకోట్ల రూపాయలు పన్నుల రూపంలో ఆర్జించి పెడుతున్న ఏకైక క్రీడాసంస్థ బీసీసీఐ మాత్రమే. ప్రపంచీకరణ పుణ్యమా అంటూ అంతై ఇంతై అంతింతై అన్నట్లుగా ఎదిగిన, లబ్ధిపొందిన బీసీసీఐ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత భాగ్యవంతమైనదిగా గుర్తింపు పొందింది.

రూ.18వేల 700 కోట్ల నికర ఆస్తులతో...

2023 లెక్కల ప్రకారం బీసీసీఐ రూ. 18వేల 700 కోట్ల (2.25 బిలియన్ డాలర్లు) నికర ఆస్తులతో ప్రపంచంలోనే అత్యంత భాగ్యవంతమైనది, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు కంటే (రూ. 660 కోట్లు/ 79 బిలియన్ డాలర్లు) 28 రెట్లు భాగ్యవంతమైన క్రికెట్ బోర్డుగా అవతరించింది. క్రికెట్‌కు పుట్టినిల్లుగా పేరుపొందిన ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు 59 మిలియన్ డాలర్ల నికర ఆస్తులతో మూడవ స్థానంలో, 47 మిలియన్ డాలర్ల ఆస్తులతో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు 6వ స్థానంలో నిలిచింది. బీసీసీఐ ఆస్తుల విలువతో పోల్చిచూస్తే దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు ఆస్తులు కేవలం 2 శాతం మాత్రమే.

క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

భారత జనాభా 140 కోట్లలో క్రికెట్ ప్రసారాలను వీక్షించేవారే 90 శాతం వరకూ ఉండడంతో మీడియా ప్రసారాల హక్కుల రూపంలో వేల డాలర్లు, లక్షల కోట్ల రూపాయల ఆదాయం వచ్చి పడుతోంది.

ఐపీఎల్‌తో దశ తిరిగిన బీసీసీఐ...

బీసీసీఐ 2008లో ప్రారంభమైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రతి ఐదు సంవత్సరాలకు రెట్లకు రెట్లుగా, కోట్లకు కోట్లుగా ఆదాయం పెంచుకుంటూ వస్తోంది. ప్రతి ఏడాది రెండున్నర మాసాల పాటు సాగే ఐపీఎల్ ద్వారా బీసీసీఐకి వివిధ రూపాలలో మ్యాచ్‌కు సగటున రూ. 100 కోట్ల చొప్పున ఆదాయం సమకూరుతోంది. ఐపీఎల్ ప్రారంభమైన నాటి నుంచి బ్రాండ్ వాల్యూ 2023 నాటికి వంద రెట్లకు పైగా పెరిగింది. ప్రత్యక్ష ప్రసార హక్కులు, డిజిటల్ మీడియా హక్కులు, ప్రమోటర్లు, బ్రాండ్ వాల్యూ లాంటి అంశాలలో సీజన్ కో రికార్డు సృష్టిస్తూ ప్రపంచ మేటి ఫుట్‌బాల్ లీగ్‌లను తలదన్నే స్థితికి చేరుకొంటోంది. రానున్న కాలంలో అమెరికన్ ఫుట్ బాల్ లీగ్ (ఎన్ఎఫ్ఎల్), ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ (ఈపీఎల్)లను మన ఐపీఎల్ అధిగమించినా ఆశ్చర్యపోనక్కరలేదు.

క్రికెటర్లకు కోట్లే కోట్లు...

గత తరం ఆటగాళ్లతో పోల్చిచూస్తే నేటి తరంలోని ప్రతిభావంతులైన క్రికెటర్లు వివిధ రూపాలలో ఏడాదికి 20 నుంచి 100 కోట్ల రూపాయల వరకూ సంపాదిస్తున్నారు. దేశంలోని మొత్తం 28 మంది అత్యుత్తమ ఆటగాళ్లను ఎంపిక చేసి.. వారి ఆటతీరును బట్టి ఏడాదికి కోటి రూపాయల నుంచి 7 కోట్ల రూపాయల వరకూ కాంట్రాక్టు మనీ చెల్లిస్తోంది. అంతేకాదు.. ఆడిన ప్రతిటెస్టు మ్యాచ్‌కు 15 లక్షలు, వన్డేకి 7 లక్షలు, టీ-20కి 6 లక్షల రూపాయలు ఫీజుగా అంద చేస్తున్నారు. ఇక.. ఐపీఎల్ ద్వారా సీజన్‌కు కనీసం రూ. 20 లక్షల నుంచి 15 కోట్ల వరకూ సంపా దించడం సాధారణ విషయంగా మారిపోయింది.

భారత ప్రభుత్వానికి చేదోడువాదోడుగా...

భారత ఒలింపిక్ సంఘానికి అనుబంధంగా ఉన్న 30కి పైగా క్రీడాసంఘాలు ప్రభుత్వం నుంచి నిధులతో మనుగడసాగిస్తూ వస్తుంటే..భారత క్రికెట్ బోర్డు మాత్రం ప్రభుత్వం నుంచి పైసా ఆశించ కుండా... ఏటా వివిధ రకాల పన్నుల రూపంలో వందల కోట్ల రూపాయలు ఆర్జించి పెడుతోంది. ఐపీఎల్ నిర్వహణతో భారత ఆర్థిక వ్యవస్థలోకి వేలకోట్ల రూపాయలు వచ్చి చేరుతున్నాయి.

మరోవైపు.. బీసీసీఐ తన వార్షిక ఆదాయం నుంచి జాతీయ జట్లలోని పురుష, మహిళా క్రికెటర్లకు వార్షిక కాంట్రాక్టులతో కోట్ల రూపాయలు వేతనాలుగా చెల్లిస్తోంది. దేశవాళీ రంజీ క్రికెటర్లకు సైతం గణనీయమైన మొత్తాలలోనే ఆదాయాన్ని అందిస్తోంది.

ఏటా వెయ్యి మందికి పెన్షన్లు...

ప్రపంచ క్రీడాచరిత్రలోనే తన మాజీ క్రీడా కారులు, సిబ్బందికి నెలవారీ పెన్షన్లు అందిస్తున్న ఏకైక క్రీడాసంస్థగా, క్రికెట్ బోర్డుగా బీసీసీఐ ప్రపంచ రికార్డు నెలకొల్పింది. భారత క్రికెట్‌కు అసమాన సేవలు అందించిన మాజీ క్రికెటర్లు, అంపైర్లు, ఇతర సిబ్బందిని కంటికిరెప్పలా కాపాడుకొంటూ వస్తోంది. వందకు పైగా టెస్టులు ఆడిన గవాస్కర్, సచిన్, కపిల్, ద్రావిడ్, కుంబ్లే లాంటి పలువురు దిగ్గజ ఆటగాళ్లకు బీసీసీఐ నెలకు 70వేల రూపాయల వంతున పెన్షన్ అందచేస్తోంది. వివిధ రూపాలలో తనకు వస్తున్న వేలకోట్ల రూపాయల ఆదాయంలో మూడో వంతు భాగం క్రికెటర్ల సంక్షేమం కోసమే వ్యయం చేస్తోంది. తన వంతుగా సహ క్రీడాసంఘాలకు నిధులు అందిస్తోంది.

భారత క్రికెట్ ప్రస్తుతం ఈ స్థాయిలో ఉండటానికి, ఆదాయం ఆర్జించటానికి మాజీ క్రికెటర్లు, అంపైర్లు చేసిన అసాధారణ సేవలే కారణమని బీసీసీఐ చెబుతోంది. క్రికెట్‌కే తమ జీవితాలను అంకితం చేసిన వారి బాగోగులు చూసుకోవడం, రిటైర్మెంట్ జీవితం ప్రశాంతంగా సాగేలా చేయటం తమ విధి అని స్పష్టం చేసింది. సంపదను సృష్టించడం.. దానిలో మూడో వంతును అభివృద్ధి, సంక్షేమాలకు ఖర్చు చేయడంలో బీసీసీఐని మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకోవాలని కోరుకొందాం. ★

చెన్నై వరద బాధితుల సేవలో స్వయంసేవకులు

భారీ వర్షాలు, వరదల కారణంగా అతలాకుతలమైన చెన్నైలో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ సహాయ బృందాలతో పాటు ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులుకూడా సేవా కార్యక్రమాలలో నిమగ్న మైనారు. రెస్క్యూ మిషన్ తుఫాను తర్వాత సహాయక సామగ్రిని అందించడం ఎన్‌డిఆర్‌ఎఫ్‌తో పాటు సాయుధ బలగాలు సహాయక చర్యల్లో పాల్గొం టున్నాయి. వరదల్లో చిక్కుకున్న కుటుంబాలను ఆర్మీ పడవల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలిం చారు.

ఈ సందర్భంగా ఆర్. రవిచంద్రన్ అనే వ్యక్తి తన అనుభవాన్ని పంచుకున్నారు. "నేను మా పొరుగు వాసితో కలిసి మా జనరేటర్‌లో డీజిల్ కోసం సమీపంలోని పెట్రోల్ స్టేషన్‌కు వెళ్లాం. తిరిగి రావడం నిజంగా సవాలుగా, భయానకంగా మారింది. పరిస్థితిని చూసిన తర్వాత చుట్టుపక్కల నీటిలో చిక్కుకున్న పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో వారికి ఆహారం, నీరు, పాలు ఇవ్వడానికి సహాయ కార్యక్రమాలలో నాకు సహాయం చేయడానికి చెన్నైలోని ఎయిర్ వెటరన్ గ్రూప్‌ని, కుటుంబ సభ్యులు, స్నేహితులను సంప్రదించాను."

రవిచంద్రన్ ఆహార పంపిణీకి ప్రయత్నిస్తు న్నప్పుడు, స్వయంసేవకులు కనిపించారు. వారు మారూన్ ఉన్న ప్రాంతాలు, నిజంగా కష్టాల్లో ఉన్న వ్యక్తులను గుర్తించడానికి వారు అనేక సహాయక చర్యలు చేపట్టారు. రవిచంద్రన్ వారి ఇంటికి సమీప ప్రాంతాలలో ప్రారంభించాలని అనుకున్నారు. కానీ స్వయంసేవకులు అప్పటికే గత 3రోజుల నుండి నిరాశ్రయులకు ఆహారాన్ని పంపిణీ చేస్తున్నారు. స్వయంసేవకులు ఈ విపత్తును ముందే ఊహించి, యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభిం చారు. చెన్నైవాసులకు సహాయం చేయడానికి ఇతర

ఉత్తరాది రాష్ట్రాల నుండి మరింత మంది స్వయం సేవకులను రప్పిస్తున్నదని తరువాత రవిచంద్రన్ తదితరులకు తెలిసింది. రవిచంద్రన్ బృందం కూడా మూడు రోజుల్లో వివిధ ప్రదేశాలలో 2000 మందికి ఆహారం, 500 లీటర్ల నీటిని పంపిణీ చేసింది. ఇందుకు చెన్నై ఎయిర్ వెటరన్ గ్రూప్ కుటుంబం, స్నేహితుల నుండి మద్దతు లభించింది.

డిసెంబర్ 8నుండి ఆ బృందం బెడ్‌షీట్లు, దోమతెర, బ్లీచింగ్ పౌడర్, మస్కిటో కాయిల్స్ మందులను అందజేసింది. వరద, వర్షం మెల్లమెల్లగా తగ్గుముఖం పడుతోంది. అప్పుడు మాత్రమే అధికార పార్టీ బియ్యం, ఇతర సహాయ సామాగ్రి బస్తాలతో వీధుల్లోకి వచ్చింది. స్థానిక ఎమ్మెల్యే, మీడియా అక్కడికి రాకపోవడంతో మేము వివిధ ప్రదేశాలలో చేరుకుని ఆహారం పంపిణీ చేయడం వల్ల ప్రజలు చాలా గంటలు వేచి ఉన్నారు. క్లిష్ట సమయాల్లో పాలకవర్గం ఇంట్లోనే ఉండి పోయింది. ఆర్మీ, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు ఇతర వాలంటీర్ గ్రూపులు సహాయాన్ని అందించాయి.

సాయుధ బలగాలు,ఎన్‌డీఆర్‌ఎఫ్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అసలైన వీరులు. క్లిష్ట సమయాల్లో నీట మునిగిన వారిని రక్షించి, వారికి ఆహారం, నీరు ఇతర అవసరాలు తీర్చారు. టాక్సీ డ్రైవర్, 26 ఏళ్ల స్వయంసేవక్ ఒకరు ఎటువంటి పరిహారం ఆశించకుండా రోజూ 100 కి.మీలకు పైగా ప్రయాణించి ఆహార ప్యాకెట్లను అందజేస్తున్నాడు. ప్రతీ మానవ విపత్తులో ఆర్ఎస్ఎస్ నిజమైన జాతీయవాద, సేవా దృక్పథాన్ని ప్రదర్శిస్తున్నది. ★

మిచాంగ్ బాధితుల సేవలో సేవాభారతి

నెల్లూరు జిల్లా : ఆంధ్ర ప్రాంతాన్ని అతలాకుతలం చేసిన మిచాంగ్ తుపాను బాధితులను సేవాభారతి, నెల్లూరు జిల్లా విభాగం సరైన సమయంలో ఆదు కున్నది. డిసెంబర్ 4వ తేదీ రాత్రికే పలు బస్తీలు మునిగిపోయాయి. వాటిలో 5వ తేదీ ఉదయం నుంచే సేవాభారతి సేవా కార్యక్రమాలు మొదలుపెట్టింది. ముంపుకు గురైన ప్రాంతాలలోని 10 సేవాబస్తీలలో నివాసం ఉంటున్న సుమారు 3000 మందికి భోజనం, అల్పాహారం అందజేసింది. రోడ్లకు అడ్డంగా పడిపోయిన చెట్లను తొలగించింది. బాధితుల కోసం, దూరప్రాంతాల వారికి సమాచారం ఇవ్వడానికి హెల్ప్‌లైన్ కూడా ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమాలలో పెద్ద ఎత్తన స్వయంసేవకులు, సేవా భారతి కార్యకర్తలు పాల్గొన్నారు.

ధన్యజీవి మల్లారెడ్డిగారి మాణిక్‌రెడ్డి

ఇందూరు పూర్వ విభాగ్ కార్యవాహగా పాతికేళ్లు అవిశ్రాంతంగా శ్రమించిన మల్లారెడ్డిగారి మాణిక్‌రెడ్డి డిసెంబర్ 6న మరణించారు. సంగారెడ్డి జిల్లా కంది దగ్గర శివనాపురం ఆయన స్వగ్రామం. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన మాణిక్ రెడ్డి ఉపాధ్యాయులుగా పనిచేశారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. మాణిక్‌రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా (ఇప్పటి సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట జిల్లాలు) కార్యవాహగా, ఇందూరు విభాగ్ కార్యవాహగా (ఇప్పటి మెదక్, ఇందూరు విభాగ్‌లు) చాలాకాలం పనిచేశారు. నిరంతరం పర్యటిస్తూ జిల్లాలో, విభాగ్‌లో సంఘ కార్యాన్ని ఎంతగానో విస్తరింపజేశారు. ప్రత్యక్షంగా శాఖల పర్యటన చేస్తూ స్వయంసేవకులతో, వారి కుటుంబాలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవారు. కార్యకర్తలతో ఆత్మీయంగా ఉంటూ సంఘకార్య పనిలో మార్గదర్శనం చేసేవారు. వ్యక్తిగత, కుటుంబ జీవితంలో సమస్యలకు సలహాలు, సూచనలు ఇచ్చేవారు. కార్యకర్తలకు వారొక కుటుంబ పెద్దదిక్కుగా ఉండేవారు. ఇప్పుడు మెదక్, ఇందూరు విభాగ్‌లలో వారి మార్గదర్శనంలో ఎదిగిన కార్యకర్తలెందరో ఉన్నారు.

సుమారు 25 సంవత్సరాలపాటు (2005 సంవత్సరం వరకు) విభాగ్ కార్యవాహగా ఉన్నారు. ఒక్కొక్కసారి శనివారం సాయంత్రం సంగారెడ్డి నుండి బయలుదేరి రాత్రంత ప్రయాణించి ఆదిలాబాద్‌కి తెల్లవారు ఝామున చేరుకొని ప్రభాత్ శాఖలో ఉండేవారు. ఆ విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు, సుదూర ప్రాంతమైన ఆదిలాబాద్, ఇందూరు జిల్లాల్లో కూడా క్రమం తప్పకుండా పర్యటన

చేసేవారు. సోమవారం కార్యక్షేత్రం నుండి నేరుగా పాఠశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి చేరేవారు. నిరంతరం సంఘ కార్యంలో నిమగ్నమైయున్నప్పటికి ఉపాధ్యాయునిగా పాఠశాల విధిపట్ల ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండా నిబద్ధతతో ఉండేవారు. తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులకు కూడా వారంటే ఎంతో గౌరవముండేది. వారి సహచర్యంవల్ల ఎందరో ఉపాధ్యాయులు సంఘకార్యంలోకి వచ్చారు.

అతి సాధారణ జీవనం, ఉన్నతమైన ఆలోచనలు, విలువలు, వ్యక్తిత్వం కలిగిన మాణిక్‌రెడ్డి పనిలో ఎదురయ్యే సమస్యలకు చాలా సులభమైన పరిష్కారాలు తెలిపేవారు. సంఘ కార్యంపట్ల నిష్ఠ, నిబద్ధత, అనుకొన్నది సాధించాలనే పట్టుదల ఉండేది. "సంఘ కార్యం సమాజ కార్యం, పరమేశ్వరుని కార్యం. ఇది మన ఇంటి పనికాదు. దీనిలో ఒక్కొక్కసారి విఫలమైనా మనం డీలా పడిపోవద్దు, వెనుకంజ వేయవద్దు, చేస్తూ పోవాలి" అనేవారు. సంఘ పనిలో వారు ఎన్నో కష్టాలు, ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొన్నారు. అయినా వారు అధైర్యపడలేదు, వెనుకడుగు వేయలేదు.

మాణిక్‌రెడ్డిగారు సమాజంలోని అన్ని వర్గాల వారితో సత్సంబంధాలు కలిగి వారిని సంఘ కార్యానికి చేరువ చేసేవారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులతో వారికి సన్నిహిత సంబంధాలుండేవి. సంఘ కార్యానికి అవసరమైనప్పుడు వారు తమ సహాయ సహకారాలు అందించేవారు.

1997 రోడ్డు ప్రమాదంలో కాలు విరిగినపుడు విశ్రాంతి తీసుకోకుండా నిత్యం పర్యటన చేశారు. శాఖకు వెళ్లేవారు. కంటి ఆపరేషన్ విజయవంతం కాలేనందువల్ల కొంతవరకు కంటిచూపు తగ్గి ఇంటికే పరిమితమైనా తనను చూడటానికి వచ్చిన స్వయంసేవకులతో, కార్యకర్తలతో సంఘ కార్యం గురించి ముచ్చటించేవారు. ఆదర్శమైన సంఘ కార్యకర్త, ధన్యజీవి మాణిక్‌రెడ్డి.

★

వార్తా విశేషాలు

తుపాను బాధితుల సేవలో సేవాభారతి

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండేవారిపాలెం, ఖాజీపాలెం అయోధ్య కాలనీలో 70 మంది తుపాను బాధితులకు భోజనం అందించారు. అన్న సంతర్పణ చేస్తున్న బాపట్ల సేవాభారతి కార్యకర్తలు.

తిరుపతి : తీవ్ర తుఫాను కారణంగా యానాదులు కాలనీ వాసులు ఆహార కొరతతో యిబ్బంది పడుతున్న కారణంగా ఆహార సదుపాయాలు అందిస్తున్న స్వయంసేవకులు.

తెలుసుకుందాం

కాలభైరవ దేవాలయం

ఇసన్నపల్లి

కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం ఇసన్నపల్లి గ్రామంలో ఈ ఆలయం కొలువుదీరింది. కాశీ దేవాలయం తరువాత దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక కాలభైరవ ఆలయం ఇదేనని చెబుతారు. శునకాన్ని వాహనంగా చేసుకున్న 8 అడుగుల ఎత్తున్న దిగంబర కాలభైరవ స్వామి ఇక్కడ పూజలందుకుంటున్నారు. దాదాపు రెండు వేల సంవత్సరాల క్రితం ఈ గుడిని నిర్మించినట్లు స్థానికులు విశ్వాసం. ఈ గుడిలోని దిగంబర కాలభైరవుని విగ్రహం 13వ శతాబ్దం నాటిదని చరిత్రకారుల అభిప్రాయం.

కథ

పిచ్చుక ఆతృత

ఒక అడవిలో చెట్టు మీద ఒక పిచ్చుకల జంట కాపురం ఉంటోంది.

ఒకరోజు ఇద్దరు యాత్రికులు పొరుగూరిలో జరిగిన పెళ్లికి వెళ్లి తిరిగి వస్తూ ఆ చెట్టు కింద కూర్చుని విశ్రాంతి తీసుకుంటున్నారు.

వాళ్లు పెళ్లిలో తిన్న భోజనం గురించి మాట్లాడుకుంటున్నారు.

ప్రత్యేకించి పాయసం ఎంతో అమోఘంగా ఉందన్న మాట ఆ పిచ్చుకల చెవిలో పడింది.

అప్పుడు మగ పిచ్చుక 'నాకూ పాయసం తినాలని ఉంది, చేసి పెడతావా!'అని అడిగింది.

ఆడ పిచ్చుక బదులిస్తూ 'సరే బజారుకెళ్లి బియ్యం, పంచదార, పాలు తీసుకురా'అని చెప్పింది.

మగ పిచ్చుక అన్నీ తీసుకొచ్చింది. ఇక పాయసం చేయడం మొదలు పెట్టింది ఆడ పిచ్చుక.

గిన్నెలో నీళ్లు, బియ్యం పోసి ఉడకపెట్టింది.

బియ్యం ఉడకాలంటే సమయం పడుతుంది కదా? కానీ మగ పిచ్చుకకు తినాలనే ఆతృత ఎక్కువైంది.

"పాయసం తయారయిందా?" అని అడిగింది.

'ఇంకా బియ్యం ఉడకలేదు. ఇప్పుడే పంచదార కలిపాను ఇంకొంచెం ఉడకాలి' అని

పద్యము

నీళ్ల మీద నోడ నిగిడి తిన్నగ బ్రాకు
బైట మూరెడైన బాఱలేదు
నెలవు తప్పుచోట నేర్పరి కొరగాడు
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం : పడవ నీటియందు చక్కగా నడుచును. భూమి మీద మూరెడైననూ పోజాలదు. అట్టే స్థానబలము లేకున్నచో బుద్ధిమంతుడైననూ మంచిని గ్రహింపలేరు.

శ్లోకము

'మాతృ హస్తేన భోజనమ్...'
అక్షరం విప్రహస్తేన
మాతృ హస్తేన భోజనమ్
భార్యా హస్తేన తాంబూలం
రాజ హస్తేన కంకణమ్'

భావం : గురువు శుశ్రూష చేసి చదువు నేర్వాలి. అమ్మ పెట్టే కమ్మని భోజనం ఆరగించాలి. భార్య అందించే తాంబూలం సేవించాలి. ఏలిక (రాజు) నుంచి కంకణం బహుమతిగా పొందాలి.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

అర్జెంటీనా	రియాల్
ఆస్ట్రేలియా	పెసో
ఇటలీ	డాలర్
ఇరాక్	యూరో
ఖతార్	షిల్లింగ్
కెన్యా	దినార్

ఖండాంతర–ఘటన 'రాయబార–కార్యాలయం 'రాజధాని–నగరం 'రాజకీయ–ప్రముఖులు 'ఖగోళ–పదార్థాలు : జవాబులు

నిర్వహణ : నయనశ్రీ

భారత స్వాతంత్ర్య సమరయోధులు

సత్యవతీదేవి

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, రచయిత్రి. 1904లో ఢిల్లీలో జన్మించారు. చిన్నప్పటి నుంచే దేశభక్తి భావాలు ఎక్కువ. శాసనోల్లంఘన ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతోపాటు ఆ ఉద్యమ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ మహిళా విభాగానికి నాయకురాలిగా బాధ్యత వహించారు. కాంగ్రెస్ దేశ్ సేవికాదళ్, కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీల స్థాపించారు. ఉద్యమంలో భాగంగా అరెస్ట్ కూడా అయ్యారు. ఉప్పు సత్యాగ్రహంలోనూ పాల్గొన్నారు. 2010 అక్టోబరు 26న తుదిశ్వాస విడిచారు.

జనరల్ నాలెడ్జ్

1. తెలంగాణ నూతన ముఖ్యమంత్రి ఎవరు?
2. భారతదేశంలోని అతిపెద్ద థర్మల్ పవర్ ప్లాంట్ ఏ రాష్ట్రంలో ఉంది?
3. మనదేశంలో ఆదివారాన్ని సెలవురోజుగా ఎప్పుడు ప్రకటించారు?

జవాబులు: 1. రేవంత్ రెడ్డి 2. ఛత్తీస్‌గఢ్ 3. 10 జూన్, 1890.

మెదడుకు మేత

జామ చెట్టు కింద జానమ్మ..
ఎంత లాగినా రాదమ్మా..
ఏమిటది?

జవాబు : ఉయ్యాల

మంచిమాట

నువ్వు సూర్యుడిలా
ప్రకాశించాలంటే..
ముందు సూర్యుడిలా
మండడానికి సిద్ధపడాలి..

– ఏపీజే అబ్దుల్ కలాం

చెప్పింది ఆడపిచ్చుక.

కాసేపటికి పాయసం తయారైంది. అడవంతా ఘుమఘుమ వాసనలు వస్తున్నాయి.

'పాయసం తయారైందా?' అని మళ్లీ అడిగింది మగ పిచ్చుక.

దానికి ఆడపిచ్చుక 'అయ్యింది కానీ...' అని మాట పూర్తి చేసేలోపే మగ పిచ్చుక అందులో మూతి పెట్టి కాల్చుకుంది.

దాంతో దానికి కోపం వచ్చింది. పాయసం మొత్తాన్ని పడేసి, ఆడపిచ్చుకతో గొడవకు దిగింది.

'అయ్యింది.. కానీ చల్లారాలని చెప్పేలోగానే నువ్వు అందులో ఆతృతగా మూతి పెట్టావు కాల్చుకొని పడేశావు.' అని చెప్పింది.

మగ పిచ్చుక చాలా బాధ పడింది. తన ఆతృత వల్ల మంచి రుచికరమైన పాయాసాన్ని చేతులారా పాడేసుకున్నానని బాధపడింది. ★

వారఫలాలు

18 -24 డిసెంబర్, 2023

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

పనులు విజయవంతంగా సాగుతాయి. విద్యార్థులకు ఉన్నత శ్రేణి విజయాలు.వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగాలలో కొత్త హోదాలు పొందుతారు. రాజకీయవేత్తలకు మరింత ప్రోత్సాహం. రచయితలు, క్రీడాకారుల యత్నాలు సఫలం. 23,24 తేదీల్లో ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. మిత్రులతో కలహాలు. విష్ణుధ్యానం చేయండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

పరిస్థితులు అనుకూలించి ముందుకు సాగుతారు. నిరుద్యోగులు ఉద్యోగాన్వేషణలో విజయం సాధిస్తారు. భూవివాదాలు పరిష్కరించు కుంటారు. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. వ్యాపారాలు క్రమేపీ పుంజుకుంటాయి. వైద్యులు, సాంకేతికవర్గాలకు అనుకూల సమయం. 22,23 తేదీల్లో బంధువిరోధాలు. అనారోగ్యం. నవగ్రహ స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఉత్సాహంగా పనులు చేపట్టి పూర్తి చేస్తారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. గృహం, వాహనాలు కొనుగోలు చేస్తారు. పరిచయాలు పెరుగుతాయి.ఉద్యోగాలలో కొత్త ఆశలు చిగురిస్తాయి. పారిశ్రామికవర్గాలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. రచయితలు, వైద్యులకు విశేష గౌరవం. 18,19 తేదీల్లో ఆరోగ్యభంగం. బంధువిరోధాలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

మరింత ఉత్సాహంతో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. ఆర్థిక వ్యవహారాలలో చిక్కులు తొలగుతాయి. విద్యార్థులు కోరుకున్న అవకాశాలు పొందుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగాలలో అనుకూల వాతావరణం. కళాకారులకు నూత నోత్సాహం. క్రీడాకారులు, సాంకేతిక నిపుణులకు వివాదాలు తీరతాయి. 19,20 తేదీల్లో మానసిక అశాంతి. కుటుంబంలో ఒత్తిడులు. హయగ్రీవ స్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ముఖ్యమైన పనులు సజావుగా సాగి ఊరట చెందుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తికరంగా ఉంటాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. నిరుద్యోగుల యత్నాలు కొంత నిదానిస్తాయి. ఉద్యోగాలలో చికాకులు అధిగమిస్తారు. రాజకీయవేత్తలకు అరుదైన ఆహ్వానాలు అందుతాయి. వైద్యులు, వ్యవసాయదారులకు కొత్త ఆశలు. 21,22 తేదీలలో వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. ధనవ్యయం. శివాష్టకం పఠించండి.

కన్య: ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

కొత్త పనులకు శ్రీకారం చుడతారు. విద్యార్థులు కోరుకున్న అవకాశాలు దక్కించుకుంటారు. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారాలు పుంజుకుంటాయి. ఉద్యోగాలలో ఒత్తిడుల నుంచి బయటపడతారు. రాజకీయవర్గాలకు పదవీయోగం. క్రీడాకారులు, వైద్యులకు ఉత్సాహంపెరుగుతుంది. 22,23 తేదీలలో ఆరోగ్య, కుటుంబసమస్యలు. బంధు విరోధాలు. శ్రమాధిక్యం. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

తుల: చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

పనులు దిగ్విజయంగా పూర్తి కాగలవు. ఆర్థికంగా మరింత బలం చేకూరుతుంది. సంఘంలో పేరుప్రతిష్ఠలు పొందుతారు. విద్యార్థుల కృషి మంచి ఫలితాలుఇస్తుంది. ఇంటి నిర్మాణాలు లేదా కొనుగోలు యత్నాలు సఫలమవుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలపై దృష్టి సారిస్తారు. ఉద్యోగాలలో నూతనోత్సాహం. 18,19 తేదీల్లో చికాకులు. మానసిక అశాంతి. అనారోగ్యం. గణేశ్ స్తోత్రాలు పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

బాకీలు వసూలై ఆర్థిక పరిస్థితి మరింత మెరుగు పడుతుంది. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపారాలు మరింత లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగాలలో కొత్తహోదాలు పొందుతారు. కళారంగం వారికి కొత్త ఆశలు చిగురిస్తాయి. వైద్యులు, సాంకేతిక నిపుణులకు అనుకోని అవకాశాలు. 18,19తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. గాయత్రీ ధ్యానం చేయండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. పోటీ పరీక్షల్లో నిరుద్యోగులు విజయం సాధిస్తారు. ఇంటి నిర్మాణాలు చేపట్టేవీలుంది. నేర్పుగా కొన్ని వ్యవహారాలు చక్కదిద్దుతారు. వ్యాపారాలు మరింత లాభిస్తాయి. ఉద్యోగాలలో అనుకున్న హోదాలు పొందుతారు. కళారంగం వారికి మరిన్ని అవకాశాలు దక్కుతాయి. 20,21 తేదీల్లో వ్యయప్రయాసలు. అనారోగ్య సూచనలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

అనుకున్న పనుల్లో ప్రతిబంధకాలు ఏర్పడవచ్చు. మీ నిర్ణయాలు తరచూ మార్చుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆస్తుల వ్యవహారాలలో వివాదాలు నెలకొంటాయి. అనారోగ్య సూచనలు. వ్యాపారాలు కొంత నిరాశ పరుస్తాయి. వ్యవసాయరంగం వారికి కొన్ని సమస్యలు ఎదురు కావచ్చు. 21,22 తేదీల్లో శుభవార్తా శ్రవణం. ధన లబ్ధి. ఆహ్వానాలు అందుతాయి. దేవీస్తుతి మంచిది.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

వీరికి అన్ని విధాలుగా అనుకూల సమయం. ఆర్థిక పరిస్థితి మరింత మెరుగ్గా ఉంటుంది. ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. వివాహ, ఉద్యోగయత్నాలు సానుకూలం. వ్యాపారాలలో అనుకున్న లాభాలు తథ్యం. ఉద్యోగాలలో చిక్కుల నుంచి బయట పడతారు. రాజకీయవేత్తలకు మరింత ఊరట లభిస్తుంది. 23,24 తేదీల్లో ఆరోగ్య, కుటుంబ సమస్యలు. బంధువిరోధాలు. దేవీఖడ్గమాల పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆర్థిక విషయాలు గతంలో కంటే మెరుగు పడతాయి. విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుంది. గృహ, వాహనయోగాలు కలిగే అవకాశాలు. ప్రముఖులు పరిచయమవుతారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగాలలో బాధ్యతలు సమర్థ వంతంగా నిర్వహిస్తారు. కళాకారులు, రచయితలకు అవ కాశాలు మరింత పెరుగుతాయి. 19,20 తేదీల్లో ధన వ్యయం. అనారోగ్యం. కుటుంబంలో ఒత్తిడులు. రాఘవేంద్ర స్తోత్రాలు పఠించండి.

పదరసం-444

ఆధారాలు

అడ్డం

1) ఒకప్పుడు చిన్నపిల్లలందరిచేతా ఈ పుస్తకాన్ని చదివించేవారు(6)

6) నగ (4)

7) విష్ణుదేవుని కత్తి (3)

9) అపసవ్యంగా వచ్చిన ఆదాయం (3)

13) పంచమ వేదం (5)

14) అహూతులైనవారి కూడిక (4)

17) సుగంధం (4)

19) కలములలో నింపి వ్రాసే ద్రవం (2)

20) అడుక్కోవడం (3)

22) ఇవిలేని ఏ పత్రానికీ విలువ ఉండదు (4)

24) అష్టావధాన ప్రక్రియలో ఒక ఘట్టం (6)

నిలువు

1) నియంత్రణ, అజమాయిషీ (3)

2) పెళ్ళిలో వధూవరుల నొసటన కట్టే బిళ్ళ (3)

3) దృష్టద్యుమ్నుని అన్న, మొండివానిని కూడా ఇలా అంటారు (3)

4) పైకి నింపడం (2)

5) విరిగిన ఉప్పు (3)

6) ఇది తీయడమంటే కూపీలాగి వివరాలు తెలుసుకోవడం (2)

8) చిరునవ్వు (4)

10) దేవతలయెదుట జంతువులను నరకుట (2)

11) అభిప్రాయభేదాలు, పొరపొచ్చాలు (6)

12) దుమ్ముతో బలంగా వీచే గాలి (3)

15) ఒక ప్రముఖ (సంగీత) రాగం (6)

16) దీపావళికి కాల్చే మందుగుండు సామగ్రి (4)

18) పైకొచ్చిన ఒక భాష (4)

21) బాలకృష్ణునికి పాలిచ్చి చంపబోయిన రాక్షసి తలక్రిందులైంది (3)

23) స్మశానం (2)



పదరసం - 444

పేరు : .....

చిరునామా:.....

.....

పిన్‌కోడ్ : ..... మొబైల్ : .....

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

సమాధానాలను పైగడులలో పూరించి,కత్తిరించి కవర్‌పై పదరసం నెం.వేసి 2024 జనవరి 01 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

పదరసం - 440 సమాధానాలు



విజేతలు: వి.రాము, వి. రాఘవేంద్రరావు, భాగవతుల రామచంద్రమూర్తి, సిహెచ్ నాగేందర్‌రెడ్డి, జి.వి. మురళీమోహన్, శ్రీరాముల విజయకుమార్, శివశంకర్, రామలింగాచారి, ప్రియాంక, సత్యనారాయణ, నిర్మల బ్రాహ్మణవాడ, రాజయ్య, శ్రీనివాసరావు, రామచంద్ర, అల్లీరాణి, నర్సింగ్‌రావు, సుగుణ రాజారాం, రాజు, వెంకటసాయి, అప్పాశేషశాస్త్రి, రవిశంకర్, సీతారావమ్మ, స్వప్న, బాలశైలజ, నాగేశ్వరరావు, సత్యనారాయణ, ప్రశ్నాంత్, పులికంటి రాజేశ్వరరావు, వెంకటేశ్‌బాబు, జ్యోతి, ప్రదీపు కుమార్, సీతామహాలక్ష్మి, అంజనాదేవి, ఫణిమంజరి, వై.సోమేశ్వరరావు, నేమాన సుభాష్ చంద్రబోస్, వై.రాధాకిషన్, కల్లూరి వెంకట రమణమూర్తి,

ఈ వారం విజేత : కెవిఎస్ఎన్ గణేశ్‌కుమార్, విశాఖపట్టణం

అరుణ

ఈ ఏడాది నాని పక్కా మాస్ మూవీ 'దసరా'తో జనం ముందుకు వచ్చాడు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఫర్వాలేదు కానీ ఉత్తరాది ప్రేక్షకులను 'దసరా' ఏ మాత్రం ఆకట్టుకోలేకపోయింది. దాంతో మరింత కసితో, పకడ్బందీ ప్లాన్‌తో 'హాయ్ నాన్న' పేరుతో మరో పాన్ ఇండియా మూవీ చేశాడు. డిసెంబర్ 7న ఇది జనం ముందుకు వచ్చింది. ఫ్యామిలీ ఆడియెన్స్‌ను టార్గెట్ చేసిన 'హాయ్ నాన్న'...

సెంటిమెంట్‌తో కట్టిపడేసే

కథ విషయానికి వస్తే... విరాజ్ (నాని) ముంబైలో ఓ ఫ్యాషన్ ఫొటోగ్రాఫర్. అతని కూతురు మహి (బేబీ కియారా ఖన్నా). ఈ పాపకు తండ్రి అంటే ప్రాణం. దానికి కారణం ఆమెకు తల్లి లేకపోవడమే. అలానే విరాజ్‌కు పాప అంటే ప్రాణమే. ఆందుకు కారణం ఆమెకు ఉన్న రేర్ డిసీజ్! మూడేళ్లకు మించి బతకదని డాక్టర్లు చెప్పినా... దేవుడి మీద భారం వేసి విరాజ్ ఆమెను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తుంటాడు. తన తల్లి గురించి చెప్పాలని మహి అడిగినప్పుడల్లా విరాజ్ సమాధానం చెప్పకుండా దాటేస్తుంటాడు. స్త్రీ పాత్ర లేని నాటకంలా.. అతను మహిని నిద్ర పుచ్చడానికి చెప్పే ఏ కథలోనూ అమ్మ అనే మనిషి ఉండదు. కానీ తల్లి గురించి తెలుసుకోవాలని మహి తహతహలాడుతుంది. ఈ క్రమంలో క్లాస్ ఫస్ట్ వస్తే అమ్మ గురించి చెబుతానని విరాజ్ ఓసారి మాటిస్తాడు.

దాంతో పట్టుదలతో మహి క్లాస్ ఫస్ట్ వస్తుంది. కానీ ఆమె తల్లి గురించి చెప్పడానికి విరాజ్ నిరాకరించడంతో మర్నాడు ఉదయమే పెంపుడు కుక్క ఫ్లూటోని తీసుకుని ఇల్లు వదిలి వెళ్లిపోతుంది. అక్కడ ప్రమాదంలో చిక్కుకున్న మహిని యష్న (మృణాల్ ఠాకూర్) కాపాడుతుంది. విరాజ్‌కు ఫోన్ చేయడంతో అతను వస్తాడు. ఆవేశంలో మహిని కాస్తంత కోప్పడినా...ఆ తర్వాత నిదానించి...పాపకు ఇచ్చిన మాట ప్రకారం తన భార్య, మహి తల్లి వర్ష గురించి చెప్పడం ప్రారంభిస్తాడు. విరాజ్ పై ఉన్న అమితమైన ప్రేమతో అతని జీవితంలోకి ప్రవేశించిన వర్ష నిష్క్రమణ వెనుక కారణం ఏమిటీ? కూతురు మహిని వదిలి ఆమె ఎందుకు వెళ్లిపోయింది? విరాజ్‌కు చేరువై, మహికి తల్లిగా మారాలనుకున్న యష్న గతం ఏమిటీ? ఈ చిత్రం అసలు కథ.

ఈ సినిమా చూస్తుంటే... గతంలో మనం చూసిన బోలెడన్ని ఫ్యామిలీ డ్రామాలు గుర్తొస్తాయి. కొన్ని సన్నివేశాలైతే యథాతథంగా తీసుకున్నారేమిటీ? అనిపిస్తుంది. అయితే... నూతన దర్శకుడు శౌర్యువ్ తాను రాసుకున్న కథకు పొయిటిక్ టచ్ ఇచ్చి తెరమీద ప్రెజెంట్ చేయడంతో ఎక్కడా మనకు బోర్ కొట్టదు. ఒకానొక సమయంలో జరగబోయేది ఏమిటో తెలిసిపోతుంటుంది. అయినా కథనం కట్టి పడేస్తుంది. అలా అని అన్ని మలుపులనూ మనం ముందే ఊహించలేం. యష్న గతం, ఆమె జీవితంలో తారుమారైన వ్యక్తులు, విరాజ్ తండ్రి పాత్రలోని ట్విస్టులు ఆసక్తిని కలిగిస్తాయి. ఈ సినిమాకు ప్రధాన బలం నటీనటులు, సాంకేతిక నిపుణులు. విరాజ్ పాత్రకు నాని ప్రాణం పోశాడు. అందులో చక్కగా ఒదిగిపోయాడు.

తెలుగులో తొలి చిత్రం 'సీతారామం' తర్వాత మళ్లీ అంత ప్రాధాన్యమున్న పాత్రను మృణాల్ ఠాగూర్ ఇందులో పోషించింది. అలానే బేబీ కియారా ఖన్నా కూడా అత్యద్భుతంగా నటించింది. సీనియర్ నటుడు జయరాం, ప్రియదర్శి, నాజర్, అంగద్ బేడీ తమ పాత్రల వరిధి మేరకు నటించారు. నటీనటులలో కేవలం శ్రుతిహాసన్‌నే దర్శకుడు సరిగా ఉపయోగించుకోలేదు. ప్రేక్షకులను తప్పుదోవ పట్టించడానికి ఆమెను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారేమో అనే అనుమానం కూడా రాకమానదు. శ్రుతిహాసన్ లాంటి ఆర్టిస్ట్‌ను కేవలం మూడు నాలుగు నిమిషాల పాటలో గెస్ట్‌గా చూపించడం దారుణమే!

ఈ సినిమాకు ప్రధాన బలం సాంకేతిక నిపుణులు. సాను జాన్ వర్గీస్ లెన్స్ ఆర్టిస్టులందరినీ చాలా అందంగా చూపించాయి. అంతేకాదు... ప్రతి ఫ్రేమ్ ను ఓ పెయింటింగ్ మాదిరి సాను కాప్చర్ చేశాడు. దాంతో ఓ అందమైన గ్రీటింగ్ కార్డును చూసిన ఫీల్ థియేటర్ లోని ప్రేక్షకులకు కలిగింది. ఇక హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతమైతే అల్టిమేట్. పాటల బాణీలే కాదు... నేపథ్య సంగీతం కూడా చాలా చక్కగా కుదిరింది. ఆ మధ్య వచ్చిన 'ఖుషీ' ఆడియో పరంగా హేషమ్‌కు పేరు తెచ్చిపెట్టినా... కమర్షియల్ సక్సెస్‌ను అందించలేదు. ఆ తర్వాత వచ్చిన 'స్పార్క్' పరిస్థితి కూడా అంతే. అయితే 'హాయ్ నాన్న' వాటికి పూర్తి భిన్నమైన చిత్రం. సంభాషణలూ చాలా బాగున్నాయి. ముఖ్యంగా రాసిన ప్రతి మాట వెనుక ఎంతో లోతైన భావం ఉంది. పాటల సాహిత్యం అర్థవంతమైంది. కమర్షియల్‌గా 'హాయ్ నాన్న' ఏ స్థాయి విజయాన్ని అందుకుంటుందనేది పక్కన పెడితే... నటీనటులకు, సాంకేతిక నిపుణులకు మంచి గుర్తింపునైతే కలిగిస్తుంది.

తొలిసారి చిత్ర నిర్మాణంలోకి అడుగుపెట్టిన వైరా ఎంటర్ టైన్‌మెంట్స్ అధినేతలు మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి రాజీ పడకుండా ఈ సినిమాను నిర్మించారు. 'దసరా'తో ఫ్యామిలీ ఆడియెన్స్‌కు దూరం చేసుకున్న నాని... తిరిగి 'హాయ్ నాన్న'తో వారి మనసుల్ని దోచుకున్నాడు. భారీ అంచనాలు పెట్టుకోకుండా థియేటర్‌కు వెళితే... ఈ ఫీల్‌గుడ్ ఫ్యామిలీ సెంటిమెంట్ మూవీ తప్పనిసరిగా ఎంగేజ్ చేస్తుంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

యాదృచ్ఛికం

జాతి ఐక్యత, వేర్పాటువాద ఉద్యమాల పట్ల వ్యతిరేకతను ప్రదర్శించేందుకు 1991 డిసెంబర్ 11న కన్యాకుమారిలో స్వామి వివేకానంద తన జీవిత లక్ష్యాన్ని కనుగొన్నచోటు నుంచి ప్రారంభమైన ఈ యాత్రకు నాటి బీజేపీ అధ్యక్షుడు మురళీమనోహర్ జోషి నాయకత్వం వహించగా, నేటి ప్రధాని నరేంద్రమోదీ కీలక పాత్ర పోషించారు. జనవరి 25, 1992 నాటికి శ్రీనగర్ చేరుకున్న యాత్రను నాటి పీవీ నేతృత్వంలోని ప్రభుత్వం అడ్డుకోవడం, త్రివర్ణ పతాకాన్ని లాల్ చౌక్‌లో ఎగురవేయకూడదని ఆంక్షలు పెట్టడం, భారత సైన్యం చొరవతో మొత్తానికీ మురళీమనోహర్ జోషిని, ప్రధాని మోదీని సైనిక విమానంలో లాల్ చౌక్‌కు తీసుకొని వెళ్లడం, వారు జనవరి26న అక్కడ త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి దేశసమైక్యత అవసరాన్ని చాటడంతో ఈ యాత్ర ప్రాముఖ్యం సంతరించుకుంది.



From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 06

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.220/-



వెల : ₹.200/-



వెల : ₹.390/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.360/-

వెల : ₹.100/-



వెల : ₹.200/-



వెల : ₹.100/-



వెల : ₹.150/-



వెల : ₹.799/-



వెల : ₹.499/-

వెల :₹.495/-



వెల : ₹.799/-



వెల : ₹.549/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687